అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి.
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటింక్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :91 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ ఆదివారం- 23 - నవంబర్- 2025

## ట్రంప్ శాంతి ప్రణాళికకు పుతిన్ గ్రీన్ సిగ్నల్...



- ట్రంప్ శాంతి ప్రణాళికకు ఆమోదం తెలిపిన పుతిన్
- ఇదే తుది పరిష్కారానికి ఆధారం కావచ్చని వ్యాఖ్య
- ప్రతిపాదనను తిరస్కరిస్తే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరిక
- ఆత్మగౌరవం, అమెరికా మద్దతు మధ్య నలిగిపోతున్న ఉక్రెయిన్
- నిర్ణయం తీసుకోవడానికి ఉక్రెయిన్‌కు గురువారం వరకు గడువు

## ట్రంప్‌ను కలిసిన న్యూయార్క్ మేయర్ మమ్దానీ...

- ఎన్నికల సమయంలో పరస్పరం విమర్శించుకున్న ట్రంప్, మమ్దానీ
- ఇటీవల ఇరువురి స్నేహపూర్వక భేటీ
- భారత్‌లోనూ ఇలాంటి ప్రజాస్వామ్యం పని చేయాలని పేర్కొన్న శశిథరూర్



"ప్రజాస్వామ్యం అంటే ఇలాగే ఉండాలి. ఎన్నికల సమయంలో మీ సిద్ధాంతం, భావజాలం కోసం ఎంతవరకైనా పోరాడవచ్చు. కానీ ప్రజల తీర్పు వెలువడిన తర్వాత దేశ ప్రయోజనాల దృష్ట్యా అధికార, ప్రతిపక్షాలు పరస్పరం సహకరించుకోవాలి" అని కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ అన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో న్యూయార్క్ మేయర్ జొహ్రాన్ మమ్దానీ ఇటీవల సమావేశమయ్యారు. ఎన్నికల సమయంలో వీరిద్దరు ఒకరిపై ఒకరు తీవ్ర ఆరోపణలు చేసుకున్నారు. ఆ తర్వాత వీరు సామరస్యంగా కలవడం విశేషం. వీరి మధ్య జరిగిన స్నేహపూర్వక సమావేశంపై శశిథరూర్ స్పందించారు. మిగతా..2లో

## జీ20 వేదికగా ప్రధాని మోదీ 4 కీలక ప్రతిపాదనలు..

# ప్రపంచ అభివృద్ధికి కొత్త దారి!

## జీ20 సదస్సులో ప్రధాని మోదీ ప్రసంగం

- సాంప్రదాయ విజ్ఞానం కోసం 'గ్లోబల్ ట్రెడిషనల్ నాలెడ్జ్ రిపాజిటరీ' ఏర్పాటుకు సూచన
- ఆఫ్రికాలో 10 లక్షల మంది శిక్షకుల తయారీకి ప్రత్యేక కార్యక్రమం
- డ్రగ్స్-టెర్రర్ నెట్‌వర్క్‌పై ఉమ్మడి పోరుకు ప్రపంచ దేశాలకు పిలుపు
- ఆరోగ్య అత్యవసర సేవల కోసం గ్లోబల్ రెస్పాన్స్ టీమ్ ఏర్పాటుకు ప్రతిపాదన



ఢిల్లీ : దక్షిణాఫ్రికాలోని జోహాన్నెస్‌బర్గ్‌లో శనివారం ప్రారంభమైన

## ఇది మంచి పరిణామం



2లో..

- డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలను కాంగ్రెస్ ఇచ్చిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.
- నిరుపేదలకు రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యాన్ని అందించిన ఘనత తమ ప్రభుత్వానిదే అని స్పష్టం చేశారు.

ఖమ్మం, నవంబర్ 22: వైరాలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేయటం మంచి పరిణామమని

## అందెశ్రీపైనా కుట్ర చేశారు..

# సంతాపసభలో రేవంత్ హాట్ కామెంట్స్

తెలంగాణ ప్రజలు అమాయకంగా కనిపిస్తారు కానీ.. అమాయకులు కాదని చెప్పారు.
తెలంగాణకు రెండు కళ్ల లాంటి వారైన అందెశ్రీ గద్దర్ కుటుంబాలకు ప్రజాప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.



హైదరాబాద్: : హైదరాబాద్‌లోని రవీంద్రభారతీలో నిర్వహించిన అందెశ్రీ సంతాపసభలో సీఎం రేవంత్ రెడ్డిపాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ సమాజం చైతన్యవంతమైన సమాజం అని అన్నారు. తెలంగాణ ప్రజలు అమాయకంగా కనిపిస్తారు కానీ.. అమాయకులు కాదని చెప్పారు. ఈ గడ్డ మీద పుట్టిన ఎవరూ ఆధిపత్యాన్ని, అహంకారాన్ని సహించరు అని అన్నారు.

### రెండోసారి పట్టుబడితే వాహనం సీజ్ చేయండి.. అధికారులకు మంత్రి పొన్నం ఆదేశం

హైదరాబాద్: రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలు తగ్గించడానికి కొద్ది రోజులుగా రవాణా శాఖ అమలు చేస్తున్న సంస్కరణలను మరింత కఠినతరం చేసేలా రవాణా శాఖ ఉన్నతస్థాయి అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. రోడ్డు ప్రమాదాలను పూర్తిగా తగ్గించి మరణాల రేటును నివారించే విధంగా అధికారులు పనిచేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. ఇందుకోసం ఎన్ఫోర్స్మెంట్ వేగవంతం చేయడానికి ఇటీవల రవాణా శాఖలో 33 జిల్లా స్థాయి బృందాలు, మిగతా..2లో



## రూ.5 లక్షల కోట్ల విలువైన భూమిని రూ.4,500

# కోట్లకే విక్రయించాలని చూస్తున్నారు

- రూ.4 లక్షల 95 వేల కోట్ల కుంభకోణానికి తెరలేపారని ఆరోపణ
- విక్రయానికి పెట్టిన భూమి 4,740 ఎకరాలు కాదని, 9,298 ఎకరాలు అన్న హరీశ్ రావు
- పరిశ్రమలకు ఇచ్చిన భూములను బహుళ అవసరాలకు ఎలా వినియోగిస్తారని ప్రశ్న



హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.5 లక్షల కోట్ల విలువైన 9,298 ఎకరాల భూమిని రూ.4,500 కోట్లకు విక్రయించాలని చూస్తున్నారని, దీని ద్వారా రూ.4 లక్షల 95 వేల కోట్ల కుంభకోణానికి తెరలేపారని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆరోపించారు. విక్రయానికి పెట్టిన భూమి 4,740 ఎకరాలు మాత్రమేనని మంత్రి శ్రీధర్ బాబు చెబుతున్నారని, కానీ వాస్తవానికి ఆ భూమి 9,298 ఎకరాలుగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ విషయంపై బహిరంగ చర్చకు సిద్ధమని మంత్రికి సవాల్ విసిరారు. పారిశ్రామిక అవసరాల కోసం 50-60 ఏళ్ల కిందట కేటాయించిన భూములను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టే కుట్ర జరుగుతోందని ఆయన ఆరోపించారు.

# ఏపీకి వర్ష సూచన.. వారం రోజుల్లో

ఏపీలో మరోసారి వర్షాలు కురవనున్నాయి.

ఈనెల 28 నుంచి డిసెంబర్ 1 వరకు రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో తేలిక పాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వాహణ సంస్థ వెల్లడించింది.

అమరావతి, నవంబర్ 22: ఇటీవల మొంథా తుఫాను కారణంగా భారీ వర్షాలు రాష్ట్రాన్ని అతలాకుతలం చేశాయి. అనేక జిల్లాల్లో వర్ష బీభత్సం కొనసాగింది.



## తెలంగాణ డీజీపీ ఎదుట లొంగిపోయిన 37 మంది మావోయిస్టులు...

లొంగిపోయిన వారిలో ముగ్గురు రాష్ట్ర కమిటీ సభ్యులు
మిగిలిన 34 మంది ఛత్తీస్‌గఢ్‌కు చెందిన మావోయిస్టులు
లొంగిపోయిన మావోయిస్టులు ఆయుధాలు అప్పగించినట్లు తెలిపిన డీజీపీ

హైదరాబాద్: తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట 37 మంది మావోయిస్టులు లొంగిపోయారు.



## జనసేన కమిటీలపై పవన్ కల్యాణ్ ఫోకస్



- ★ ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ పార్టీ నిర్మాణంపై ఫుల్ ఫోకస్ పెట్టారు.
- ★ జనసేన కమిటీల నిర్మాణం, కూర్పుపై కసరత్తు చేస్తున్నారు.

అమరావతి, నవంబరు 22 : ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ పార్టీ నిర్మాణంపై ఫుల్ ఫోకస్ పెట్టారు. జనసేన కమిటీల నిర్మాణం, కూర్పుపై కసరత్తు చేస్తున్నారు. ఆయా నియోజకవర్గాల్లో పార్టీ బలోపేతం, కార్యక్రమాల నిర్వహణపై కార్యకర్తల అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇవ్వాలని

# తెలంగాణ ప్రజలు ఎంత అమాయకంగా కనిపిస్తారో అంతటి చైతన్యవంతులు

అందెశ్రీ సంతాప సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

కవులు, కళాకారులు తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారన్న ముఖ్యమంత్రి

తెలంగాణ ప్రజలు అహంకారాన్ని, అధిపత్యాన్ని సహించలేరని వ్యాఖ్య



తెలంగాణ ప్రజలు చూడటానికి ఎంత అమాయకంగా కనిపిస్తారో, అంతటి చైతన్యవంతులని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రవీంద్ర భారతిలో ఏర్పాటు చేసిన ప్రముఖ రచయిత అందెశ్రీ సంతాప సభలో ఆయన ప్రసంగిస్తూ, తెలంగాణ మలిదశ ఉద్యమంలో కవులు, కళాకారులు కీలక పాత్ర పోషించారని కొనియాడారు. వారిచ్చిన స్ఫూర్తితోనే తెలంగాణ కల సాకారమైందని ఆయన అన్నారు. అందెశ్రీ ఎన్నడూ బడికి వెళ్ళకపోయినా 'జయజయహే తెలంగాణ' వంటి అద్భుతమైన గేయాన్ని రచించారని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమం సమయంలో అందెశ్రీ పాట లేని సభ ఒక్కటి కూడా జరగలేదని ఆయన అన్నారు. గతంలో తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన వారిని విస్మరించే ప్రయత్నం జరిగిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. కవి రాసే పెన్నులపై మన్ను కప్పితే, అవి గన్నులై మొలకెత్తుతాయని, మీ గడీలను కూల్చివేస్తాయని ఆయన హెచ్చరించారు. తెలంగాణ గడ్డపై ప్రజలు అహంకారాన్ని, ఆధిపత్యాన్ని ఏ పరిస్థితుల్లోనూ సహించరని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఎన్ని వజ్రాలున్నా కోహినూర్ వజ్రం ప్రత్యేకమైన విధంగానే, కవులు ఎంతమంది ఉన్నా అందెశ్రీ ప్రత్యేకమని రేవంత్ రెడ్డి అన్నారు.

## సత్యసాయి సేవలు చిరస్మరణీయం: రాష్ట్రపతి ముర్ము, సీఎం చంద్రబాబు

### పుట్టపర్తిలో సత్యసాయి శత జయంతి వేడుకలు



- ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- మానవ సేవే మాధవ సేవ అని బాబా చాటారన్న ముర్ము
- బాబా బోధనలు ప్రపంచ శాంతికి దోహదపడతాయన్న సీఎం చంద్రబాబు
- మానవ సేవలో సత్యసాయి ట్రస్ట్ ఆదర్శనీయమన్న నేతలు
- ట్రైబల్ ఉమెన్ హెల్త్ కేర్ కార్యక్రమం ప్రారంభం

విజేత
ఆదివారం- 23 - నవంబర్- 2025

మొదటి పేజి తరువాయి

## ఏపీకి వర్ష సూచన.. వారం రోజుల్లో

ఆ పరిస్థితులను నుంచి ప్రజలు కోలుకుంటున్న తరుణంలో మరోసారి వర్షాలు ఏపీని ముంచెత్తనున్నాయి. ఉపరితల ఆవర్తన ప్రభావంతో దక్షిణ అండమాన్ సముద్రంలో అల్పపీడనం ఏర్పడిందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. ఇది పశ్చిమ - వాయవ్య దిశగా కదులుతూ ఈనెల 24 (సోమవారం) నాటికి ఆగ్నేయ బంగాళాఖాతంలో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని పేర్కొంది. ఆ తరువాత 48 గంటల్లో పశ్చిమ - వాయవ్య దిశగా కదులుతూ నైరుతి బంగాళాఖాతంలో మరింత బలపడే అవకాశం ఉందని తెలిపింది. దీని ప్రభావంతో ఈనెల 28 నుంచి డిసెంబర్ 1 వరకు రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో తేలిక పాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

### రైతులకు ముఖ్య సూచనలు

వర్షాలు రానున్న నేపథ్యంలో రైతులకు విపత్తుల నిర్వహణ సంస్థ పలు ముఖ్య సూచనలు చేసింది. ప్రస్తుతం వరి కోతలు జోరుగా సాగుతున్న నేపథ్యంలో రైతులు వెంటనే కుప్పలు వేసుకోవాలని తెలిపింది. పండిన ధాన్యాన్ని వర్షంలో తడవకుండా సురక్షితంగా భద్రపరచుకోవాలని సూచించింది. ధాన్యం తడిసి రంగు మారకుండా ఉండేందుకు పూర్తిగా పట్టాలతో కప్పి ఉంచాలని పేర్కొంది. తడిసిన గింజలు మొలకెత్తకుండా, నాణ్యత కోల్పోకుండా జాగ్రత్త పడాలని ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వాహణ సంస్థ సూచనలు చేసింది.

## రూ.5 లక్షల కోట్ల విలువైన భూమిని రూ.4,500 కోట్లకే విక్రయించాలని చూస్తున్నారు

బీఆర్ఎస్ హయాంలో ఆజామాబాద్ పారిశ్రామిక భూములను క్రమబద్ధీకరించినప్పుడు అధికంగా వసూలు చేయాలని చట్టం చేశామని తెలిపారు. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 30 శాతానికే భూములను అప్పగించాలని చూస్తోందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల రాష్ట్ర ఖజానాకు నష్టం వాటిల్లుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రూ.5 లక్షల కోట్లు రావాల్సిన భూములకు రూ.5 వేల కోట్లు మాత్రమే ఎలా వస్తాయని ప్రశ్నించారు. రెండు సంవత్సరాల బడ్జెట్‌కు సరిపడా నిధులు వచ్చే నిర్ణయాన్ని ఏకపక్షంగా తీసుకోవడం సరికాదని అన్నారు. మంత్రి మండలి, అసెంబ్లీలో చర్చించకుండా ఇలాంటి నిర్ణయం ఎలా తీసుకుంటారని ప్రశ్నించారు. లక్షల కోట్ల విలువైన భూములను ఆగమేఘాల మీద ఎలా అప్పగిస్తారని నిలదీశారు. ఈ భూములను వేలం వేస్తే రూ.5 లక్షల కోట్లు వస్తాయని ఆయన అన్నారు. ప్రభుత్వ అవసరాలకు కూడా భూమి లేకుండా ఎలా విక్రయిస్తారని నిలదీశారు. కాలుష్య కారక పరిశ్రమలను ఓఆర్ఆర్ వెలుపలకు పంపించాలని నిర్ణయిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం గ్రీన్ ఇండస్ట్రీలను కూడా పంపిస్తోందని ఆరోపించారు. పరిశ్రమలకు ఇచ్చిన భూములను బహుళ అవసరాలకు ఎలా అనుమతిస్తారని ప్రశ్నించారు.

## జనసేన కమిటీలపై పవన్ కల్యాణ్ ఫోకస్

పవన్ కల్యాణ్ నిర్ణయించారు. పార్టీ కమిటీల నిర్మాణం, వాటి కూర్పుపై పార్టీ ముఖ్యులకు దిశానిర్దేశం చేశారు పవన్ కల్యాణ్. పార్టీ కార్యక్రమాల నిర్వహణ, కార్యకర్తల మనోభావాలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని పవన్ సూచించారు. ముఖ్యంగా ఉమ్మడి నెల్లూరు జిల్లా, ప్రకాశం, గుంటూరు, కృష్ణా, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో బలమైన నేతలు ఉన్నారని పార్టీ హై కమాండ్ భావిస్తోంది. అక్కడ నాయకత్వాన్ని మరింత పటిష్ఠం చేసి, పార్టీ కార్యక్రమాలను వేగవంతం చేయాలని డిప్యూటీ సీఎం నిర్ణయించారు. అధినేత ఇప్పటికే ఇచ్చిన ఆదేశాలను అనుసరించి వివిధ నియోజకవర్గాల నుంచి పార్టీ శ్రేణులు, వీర మహిళలతో చర్చిస్తోంది పార్టీ కేంద్ర కార్యాలయ బృందం. మరోవైపు పార్టీ శ్రేణులు అందిస్తున్న సూచనలను నమోదు చేస్తున్నారు జనసేన హై కమాండ్.

## ఇది మంచి పరిణామం

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. శనివారం నాడు వైరా నియోజకవర్గ కేంద్రంలో రూ.200 కోట్లతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ మోడల్ స్కూల్, వైరా నియోజకవర్గంలో రూ. 21 కోట్ల వ్యయంతో నిర్మించబోయే 7 సబ్ స్టేషన్ల నిర్మాణానికి ఉపముఖ్యమంత్రి వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు 200 శాతం చార్జీలు పెంచింది తమ ప్రభుత్వమే అని చెప్పుకొచ్చారు. బడుగు బలహీన వర్గాలకు ఉన్నత విద్య ద్వారానే వారు ఉన్నత స్థానానికి చేరుతారన్నారు. గత పది సంవత్సరాలు పరిపాలించిన బీఆర్ఎస్ పార్టీ డ్వాక్రా మహిళలను మోసం చేసిందని విమర్శించారు. తమ ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలను ఇచ్చిందని తెలిపారు. రాష్ట్రంలో రూ.590 కోట్లు వెచ్చించి నిరుపేదలకు రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యాన్ని అందించిన ఘనత తమ ప్రభుత్వానిదే అని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో ఉన్న మహిళలకు ఉచితంగా బస్సు సౌకర్యం కల్పించింది తామే అన్నారు. తాను పుట్టిన ఈ నేలను తప్పనిసరిగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఇప్పటికే వంద పడకల ఆసుపత్రికి శంకుస్థాపన చేశానని తెలిపారు. గతంలో వైరా రిజర్వాయర్ రైతుల కోసం నీటిని వదిలే విషయంలో జైలుకి కూడా వెళ్లినట్లు గుర్తుచేశారు. ఈ ప్రభుత్వం రైతులకు అంకితమని.. దోపిడీదారులకు, దొంగలకు కాదన్నారు. ప్రపంచంతో పోటీపడే విధంగా తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిచే విధంగా తీసుకెళ్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## ట్రంప్‌ను కలిసిన న్యూయార్క్ మేయర్ మమ్దానీ...

ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా ఒక పోస్టు చేశారు. ప్రజాస్వామ్యం ఈ విధంగానే పని చేయాలని, ఇలాంటి స్ఫూర్తిని భారతదేశంలో కూడా చూడాలని ఆకాంక్షించారు. ఈ విషయంలో తనవంతు కృషి చేయడానికి ప్రయత్నిస్తున్నానని ఆయన పేర్కొన్నారు. ఇటీవల శశిథరూర్ కేంద్ర ప్రభుత్వానికి, నరేంద్ర మోదీకి అనుకూలంగా వ్యాఖ్యలు చేస్తున్నారు. మోదీని ప్రశంసిస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలు కూడా ఉన్నాయి. దీనిపై కాంగ్రెస్ పార్టీ ఆయన పట్ల తీవ్ర అసంతృప్తితో ఉంది. శశిథరూర్‌కు బీజేపీ భావజాలం నచ్చితే ఇంకా కాంగ్రెస్ పార్టీలో ఎందుకు కొనసాగుతున్నారని కొందరు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఎన్నికల తర్వాత అధికార, ప్రతిపక్ష పార్టీలు కలిసి పనిచేయాలని శశిథరూర్ అభిప్రాయపడ్డారు.

## అందెశ్రీపైనా కుట్ర చేశారు.. సంతాపసభలో రేవంత్ హాట్ కామెంట్స్

నిరంకుశ పాలనను వ్యతిరేకిస్తూ ఎంతోమంది కవులు, కళాకారులు తమ ఆట, పాటలతో ప్రజల్లో చైతన్యం కలిగించారని చెప్పుకొచ్చారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో కవులు, కళాకారులదే కీలక పాత్ర అని కొనియాడారు. వాళ్లు తీసుకొచ్చిన ఊపుతోనే తెలంగాణ కల సాకారమైందని అన్నారు. ఎన్నడూ బడికి వెళ్లని అందెశ్రీ తెలంగాణ 'అద్భుతమైన జయజయహే తెలంగాణ' గీతాన్ని అందించారని స్మరించుకున్నారు. ముఖ్యంగా అందెశ్రీ లేని తెలంగాణ ఉద్యమన్నా ఊహించుకోలేమని అన్నారు. ఆయన పాటలు తెలంగాణ ప్రజలను ఎంతో ఉత్తేజపరిచాయని వెల్లడించారు. ఉద్యమ సమయంలో ఆయన పాటలు మార్మోగాయని.. అదే సమయంలో ఉద్యమంలో ఆయన పాత్ర లేకుండా చేయాలని కూడా కొందరు కుట్ర చేశారని కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు రెండు కళ్ల లాంటి వారైన అందెశ్రీ, గద్దర్ కుటుంబాలకు ప్రజాప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

గుర్తు లేదు.. మర్చిపోయా.. విచారణకు సహకరించని ఐబొమ్మ రవి.. పొంతన లేని సమాధానాలు!

తాము అధికారంలోకి రాగానే జయజయహే గీతాన్ని రాష్ట్రగీతంగా ప్రకటించాం.. ప్రతీ పాఠ్యపుస్తకంలో గీతాన్ని చేర్చామని చెప్పారు. కవులు, కళాకారులు, దళితులు అందరినీ ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఎస్సీ వర్గీకరణను అమలు చేసిన తొలి రాష్ట్రం తెలంగాణే అని ఈ సందర్భంగా గుర్తుచేశారు. చదువుల్లోనే కాదు.. విద్య, ఉద్యోగం, రాజకీయాల్లోనూ ఎస్సీల ప్రాతినిధ్యం పెరగాలని.. అందుకు ప్రజాప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుంది.. అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటుందని అన్నారు. మంత్రివర్గంలోనూ ఎస్సీలకు సముచిత స్థానం ఇచ్చినట్లు గుర్తుచేశారు. రాబోయే రోజుల్లో తెలంగాణ ఉద్యమం గురించి ఎక్కడ చర్చ వచ్చినా.. కోహినూర్ వజ్రంలా అందెశ్రీ గురించి చర్చ జరుగుతుందని తాను విశ్వసిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

## రెండోసారి పట్టుబడితే వాహనం సీజ్ చేయండి.. అధికారులకు మంత్రి పొన్నం ఆదేశం

మూడు రాష్ట్రస్థాయి ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేసింది. ఇందులో డీటీసీ, ఆర్టీఏ ఇతర అధికారులు నిరంతరం తనిఖీలు చేపడుతున్నారు. తనిఖీలు ఏ బృందం ఎక్కడ చేపడుతుంది అనేదానిపై ముందస్తు సమాచారం లేకుండా ప్రతిరోజు ఉదయం 6 గంటలకి ఆయా బృందాలకు సమాచారం అందించి తనిఖీలు చేపట్టింది.

### అందెశ్రీపైనా కుట్ర చేశారు.. సంతాపసభలో రేవంత్ హాట్ కామెంట్స్

గత 10 రోజుల వ్యవధిలో తనిఖీలు చేపట్టడం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా రోడ్డు నిబంధనలు ఉల్లంఘించిన వారిపైన 4748 కేసులు నమోదు చేయబడ్డాయి. మొత్తం 3420 వాహనాలు సీజ్ చేయబడ్డాయి. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఎన్ఫోర్స్మెంట్ బృందాలు తనిఖీలు మరింత ముమ్మరం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు ఓవర్ లోడ్ వల్లే అధికంగా జరుగుతుండడంతో దాని మీద ఎక్కువగా దృష్టి సారించారు. ఓవర్ లోడ్ అయిన వాహనాలు సీజ్ చేయడంతో పాటు, రెండోసారి ఓవర్ లోడ్‌తో వాహనం పట్టుబడితే ఆ వాహనం పర్మిట్ రద్దు చేయడం, వాహనం నడుపుతున్న డ్రైవర్ డ్రైవింగ్ లైసెన్స్ కూడా రద్దు చేసేలా చర్యలు తీసుకోనున్నారు. అయితే ఓవర్ లోడ్ పై మైనింగ్ శాఖతో సమన్వయం చేసుకుంటూ ఎక్కడైతే వాహనాల లోడింగ్ జరుగుతుందో అక్కడే నివారించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఈ సందర్భంగా అన్నారు. సమీక్షా సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, రవాణా శాఖ కమిషనర్ ఇలంబర్తి, జాయింట్ ట్రాన్స్పోర్ట్ కమిషనర్లు రమేష్, చంద్రశేఖర్ గౌడ్, శివ లింగయ్యలు పాల్గొన్నారు.

## జీ20 వేదికగా ప్రధాని మోదీ 4 కీలక ప్రతిపాదనలు.. ప్రపంచ అభివృద్ధికి కొత్త దారి!

మొదటి పేజి తరువాయి

జీ20 దేశాధినేతల శిఖరాగ్ర సదస్సులో భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రపంచానికి సరికొత్త మార్గాన్ని నిర్దేశించారు. ప్రారంభ సెషన్‌లో ప్రసంగించిన ఆయన.. ప్రపంచ అభివృద్ధి ప్రమాణాలను పునఃపరిశీలించాల్సిన అవసరం ఉందని నొక్కిచెప్పారు. సమ్మిళిత, సుస్థిర వృద్ధి లక్ష్యంగా పలు కీలకమైన, వినూత్నమైన నాలుగు కార్యక్రమాలను ప్రతిపాదించారు. ఆఫ్రికా ఖండం తొలిసారిగా జీ20 సదస్సుకు ఆతిథ్యం ఇస్తున్న తరుణంలో, అభివృద్ధికి కొత్త నిర్వచనం ఇవ్వడానికి ఇదే సరైన సమయమని ఆయన అభిప్రాయపడ్డారు. 'సమ్మిళిత, సుస్థిర ఆర్థిక వృద్ధి' అనే అంశంపై జరిగిన ఈ సెషన్‌లో మోదీ మాట్లాడుతూ, భారతదేశపు ప్రాచీన నాగరికతా విలువలు, ముఖ్యంగా ఏకాత్మ మానవతావాదం ప్రపంచానికి ఒక మార్గాన్ని చూపగలవని అన్నారు. అనంతరం తన ప్రసంగంలోని ముఖ్యాంశాలను 'ఎక్స్' వేదికగా పంచుకున్నారు.

### నాలుగు ప్రతిపాదనలు ఇవే...!



ప్రపంచ అభివృద్ధికి సంబంధించి నాలుగు వినూత్నమైన ప్రతిపాదనలను ఆయన ప్రపంచ దేశాల ముందు ఉంచారు. ప్రపంచ అభివృద్ధి పారామీటర్లను పునఃసమీక్షించి, సమ్మిళిత, సుస్థిర వృద్ధిపై దృష్టి పెట్టాల్సిన సమయం ఇదేనని మోదీ పిలుపునిచ్చారు. మొదటి ప్రతిపాదనగా, జీ20 ఆధ్వర్యంలో 'గ్లోబల్ ట్రెడిషనల్ నాలెడ్జ్ రిపాజిటరీ'ని ఏర్పాటు చేయాలని మోదీ సూచించారు. పర్యావరణ అనుకూల, సాంస్కృతిక జీవన విధానాలను పరిరక్షించే సాంప్రదాయ విజ్ఞానాన్ని భవిష్యత్ తరాలకు అందించేందుకు ఇది ఉపయోగపడుతుందని వివరించారు. దీనికి భారతీయ విజ్ఞాన వ్యవస్థ ప్రాతిపదికగా నిలుస్తుందని తెలిపారు. రెండో కీలక ప్రతిపాదనగా, ఆఫ్రికా అభివృద్ధికి 'జీ20-ఆఫ్రికా స్కిల్స్ మల్టిప్లయర్ ఇనిషియేటివ్'ను ప్రధాని ప్రకటించారు. ఈ కార్యక్రమం ద్వారా రాబోయే దశాబ్దంలో ఆఫ్రికాలో 10 లక్షల మంది సర్టిఫైడ్ శిక్షకులను తయారు చేయడమే లక్ష్యమని పేర్కొన్నారు. ప్రపంచ పురోగతికి ఆఫ్రికా అభివృద్ధి చాలా కీలకమని ఆయన స్పష్టం చేశారు. అలాగే, డ్రగ్స్-టెర్రర్ సంబంధాలను ఎదుర్కోవడంపై మరో ముఖ్యమైన ప్రతిపాదన చేశారు. ఫెంటానిల్ వంటి ప్రమాదకరమైన సింథటిక్ డ్రగ్స్ వ్యాప్తిపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్ అక్రమ రవాణాను అడ్డుకోవడానికి, ఉగ్రవాదానికి నిధులు అందకుండా చేయడానికి జీ20 దేశాలన్నీ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. చివరగా, 'జీ20 గ్లోబల్ హెల్త్‌కేర్ రెస్పాన్స్ టీమ్'ను ఏర్పాటు చేయాలని మోదీ సూచించారు. ఆరోగ్య అత్యవసర పరిస్థితులు, ప్రకృతి వైపరీత్యాల సమయంలో వేగంగా స్పందించేందుకు జీ20 దేశాల వైద్య నిపుణులతో ఈ బృందాలను సిద్ధంగా ఉంచాలని ఆయన అభిప్రాయపడ్డారు.

## సత్యసాయి సేవలు చిరస్మరణీయం: రాష్ట్రపతి ముర్ము, సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి



అమరావతి శ్రీ సత్యసాయి బాబా నిరంతరం బోధించిన సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ వంటి మార్గాలు అనుసరణీయమని, లోక కల్యాణం కోసమే ఆయన పాటుపడ్డారని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. పుట్టపర్తిలో జరుగుతున్న సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుతో కలిసి ఆమె సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్నారు. అంతకుముందు విమానాశ్రయంలో రాష్ట్రపతికి సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్, ఇతర అధికారులు ఘన స్వాగతం పలికారు.

### లోక కల్యాణమే సత్యసాయి లక్ష్యం: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

ఈ వేడుకల్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మాట్లాడుతూ.. "సత్యసాయి జయంతి ఉత్సవాల్లో పాల్గొనడం నా భాగ్యం. 'మానవ సేవే మాధవ సేవ' అని నమ్మిన మహానుభావుల్లో ఆయన అగ్రగణ్యులు. సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ జాతి నిర్మాణం కోసం విశేష కృషి చేస్తోంది. ఆయన స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ దేశం కోసం పనిచేయాలి" అని పిలుపునిచ్చారు. 1969 నుంచే మహిళా సంక్షేమానికి బాబా ప్రాధాన్యత ఇచ్చారని గుర్తుచేశారు.

### బాబా బోధనలు ప్రపంచ శాంతికి మార్గం: సీఎం చంద్రబాబు

సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. "'లవ్ ఆల్.. సర్వ్ ఆల్' అనేదే బాబా సిద్ధాంతమని, ఆయన ప్రవచించిన పంచ సూత్రాలు పాటిస్తే ప్రపంచం శాంతితో వర్ధిల్లుతుందని అన్నారు. "సత్యసాయి బాబాతో నాకు మంచి అనుబంధం ఉంది. తాగునీటి ప్రాజెక్టుల కోసం అవసరమైతే ప్రశాంతి నిలయాన్ని తాకట్టు పెట్టడానికైనా ఆయన సిద్ధపడ్డారు. ఆయన స్ఫూర్తితో భక్తులు పెద్ద ఎత్తున విరాళాలిచ్చి ఆ ప్రాజెక్టులను పూర్తి చేశారు" అని గుర్తుచేసుకున్నారు. సత్యసాయి ట్రస్ట్ 140 దేశాల్లో 2 వేలకు పైగా శాఖలతో, 7.50 లక్షల మంది వాలంటీర్లతో సేవలందించడం అద్భుతమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా 'సత్యసాయి ట్రైబల్ ఉమెన్ హెల్త్ కేర్ ప్రోగ్రాం'ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారా లోకేశ్, ఇతర మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ డీజీపీ ఎదుట లొంగిపోయిన 37 మంది మావోయిస్టులు...

మొదటి పేజి తరువాయి

వీరిపై ప్రభుత్వం రూ.1.41 కోట్ల రివార్డు ప్రకటించింది. లొంగిపోయిన వారికి తక్షణ సహాయంగా ఒక్కొక్కరికి రూ.25 వేల చొప్పున అందజేశారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ, లొంగిపోయిన వారిలో ముగ్గురు రాష్ట్ర కమిటీ సభ్యులు కొయ్యల సాంబయ్య అలియాస్ ఆజాద్, నారాయణ అలియాస్ రమేష్, సోమ్‌దా అలియాస్ ఎర్ర ఉన్నారని తెలిపారు. మిగిలిన 34 మంది మావోయిస్టులు ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారని ఆయన వెల్లడించారు. లొంగిపోయిన వారిలో ముగ్గురు డివిజనల్ కమిటీ సభ్యులు, తొమ్మిది మంది ప్రాంతీయ కమిటీ సభ్యులు, 22 మంది దళ సభ్యులు ఉన్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు ఈ మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలిసేందుకు ముందుకు



వచ్చారని చెప్పారు. లొంగిపోయిన మావోయిస్టులు తమ ఆయుధాలను కూడా అప్పగించారని ఆయన అన్నారు. 37 మందికి తక్షణ సహాయంగా రూ.25 వేల చొప్పున అందజేశామని, ఆజాద్‌పై రూ.20 లక్షలు, అప్పాస్ నారాయణపై రూ.20 లక్షల రివార్డు ఉందని తెలిపారు. వీరితో పాటు లొంగిపోయిన మావోయిస్టులందరిపై రూ.1.41 కోట్ల రివార్డు ఉందని, ఆ మొత్తాన్ని వారికే అందజేస్తామని ఆయన స్పష్టం చేశారు. అలాగే లొంగిపోయిన తెలంగాణ మావోయిస్టులకు ప్రభుత్వం అందించే పునరావాస ప్యాకేజీని అందజేస్తామని తెలిపారు. మిగిలిన మావోయిస్టులు కూడా త్వరగా లొంగిపోవాలని ఆయన సూచించారు. తెలంగాణకు చెందిన మరో 59 మంది మావోయిస్టులు అజ్ఞాతంలో ఉన్నారని, వారిలో ఐదుగురు కేంద్ర కమిటీ సభ్యులు ఉన్నట్లు తెలిపారు. రాష్ట్ర కమిటీలో 10 మంది ఉన్నారని, వీరంతా వీలైనంత త్వరగా లొంగిపోవాలని ఆయన అన్నారు.

## ట్రంప్ శాంతి ప్రణాళికకు పుతిన్ గ్రీన్ సిగ్నల్...

మొదటి పేజి తరువాయి

ఢిల్లీ : రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగింపు దిశగా కీలక పరిణామం చోటుచేసుకుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదించిన 28-అంశాల శాంతి ప్రణాళికకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సూత్రప్రాయంగా అంగీకారం తెలిపారు. 2022 నుంచి కొనసాగుతున్న ఈ భీకర యుద్ధానికి ఒక తుది పరిష్కారం కనుగొనడానికి ఈ ప్రణాళికను ప్రాతిపదికగా తీసుకోవచ్చని ఆయన శుక్రవారం వ్యాఖ్యానించారు. టెలివిజన్‌లో చేసిన ప్రసంగంలో పుతిన్ ఈ విషయం వెల్లడించారు. అమెరికా నుంచి తమకు ప్రతిపాదన అందిన విషయాన్ని ధ్రువీకరించారు. "తుది శాంతియుత పరిష్కారానికి దీనిని ఆధారంగా ఉపయోగించుకోవచ్చని నేను నమ్ముతున్నాను" అని పుతిన్ పేర్కొన్నారు. అలాస్కాలోని యాంకరేజ్‌లో జరిగిన చర్చల సందర్భంగా అమెరికా వైపు నుంచి కొన్ని సర్దుబాట్లు, సౌలభ్యం చూపాలని కోరినట్లు పుతిన్ తెలిపారు. కొన్ని క్లిష్టమైన సమస్యలు ఉన్నప్పటికీ రష్యా ఈ ప్రతిపాదనకు అంగీకరించిందని ఆయన వివరించారు. అదే సమయంలో ఈ ప్రతిపాదనను ఉక్రెయిన్ తిరస్కరిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని పుతిన్ హెచ్చరించారు. "ఒకవేళ కీవ్ అధ్యక్షుడు జెలెన్స్కీ ఈ ప్రతిపాదనను తిరస్కరిస్తే గతంలో కుపియాన్స్క్‌లో జరిగిన పరిణామాలే యుద్ధరంగంలోని ఇతర కీలక ప్రాంతాల్లోనూ పునరావృతం అవుతాయి. మొత్తం మీద ఈ పరిస్థితి మాకు ఆమోదయోగ్యమే" అని ఆయన స్పష్టం చేశారు. మరోవైపు, ఈ శాంతి ప్రణాళిక రష్యా డిమాండ్లకు అనుకూలంగా ఉందని భావిస్తున్న ఉక్రెయిన్ తీవ్ర సందిగ్ధంలో పడింది. దీనిపై జెలెన్స్కీ మాట్లాడుతూ "ఇప్పుడు ఉక్రెయిన్ ముందు చాలా కఠినమైన ఎంపిక ఉంది. ఆత్మగౌరవాన్ని వదులుకోవడమా? లేక ఒక ప్రధాన భాగస్వామి (అమెరికా) మద్దతును కోల్పోవడమా? అనేది తేల్చుకోవాలి" అని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే, నిజమైన, గౌరవప్రదమైన శాంతిని అందించే ప్రణాళిక కోసం తాము ఎదురుచూస్తున్నామని, ట్రంప్ బృందం ప్రయత్నాలను గౌరవిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ శాంతి



ప్రణాళికను అంగీకరించేందుకు ఉక్రెయిన్‌కు వచ్చే గురువారం వరకు ట్రంప్ గడువు విధించారు.

## నిజం ఒప్పుకున్న శ్రీధర్ బాబుకు ధన్యవాదాలు: హరీష్ రావు

మంత్రి శ్రీధర్ బాబు పై బీఆర్ఎస్ నేత హరీష్ రావు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. శనివారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ చేస్తున్న ల్యాండ్ స్కాం గురించి కేటీఆర్ చెప్పిన మాటలు నిజమని ఒప్పుకున్నందుకు మంత్రి శ్రీధర్ బాబుకి ధన్యవాదాలు చెప్పారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబుకు హరీష్ రావు సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డి రూ.5 లక్షల కోట్ల విలువైన 9298 ఎకరాల భూమిని కేవలం రూ.4 వేల 5 వేల కోట్లకు అమ్మేయాలని చూస్తున్నాడు.. అంటే మిగతా రూ.4 లక్షల 95 వేల కోట్లు స్కాం చేయాలని చూస్తున్నారు.. శ్రీధర్ బాబు నిన్న అవి 4740 ఎకరాలు మాత్రమే అని అబద్ధాలు చెప్తున్నాడు.. అందుకే నేను శ్రీధర్ బాబుకు సవాల్ చేస్తున్నా.. అవి 9298 ఎకరాల భూములు అని నేను నిరూపిస్తా.. బహిరంగ చర్చకు సిద్ధమా? అని అడిగారు.

### ఐ బొమ్మ రవి కేసు డీల్ చేస్తున్న లేడీ ఆఫీసర్ ట్రాన్స్ ఫర్.. రాష్ట్రంలో పలువురు నాన్ కేడర్ ఎస్పీల బదిలీ

ఈ పారిశ్రామిక భూములకు వారం రోజుల్లోనే అధికారులు అనుమతి ఇవ్వాలట.. అనుమతి ఇచ్చిన 45 రోజుల్లోనే డబ్బులు కట్టాలట .. అంటే రెండు నెలల్లోనే ఆ భూములను అమ్మేయాలని చూస్తున్నారని ఆరోపించారు. రెండు నెలల్లోనే రూ.5 లక్షల కోట్ల స్కాం ఖతం చేయాలని ఈ ప్రభుత్వం చూస్తోందని కీలక వ్యాఖ్యలు చేశారు. మల్లాపూర్‌లో 240 ఎకరాల భూమి, ప్రకారం రూ.36,827 ఉండగా ధర ప్రకారం కేవలం రూ.17,581 మాత్రమే ఎందుకు కట్టబెడుతున్నారని ప్రశ్నించారు. ఉప్పల్‌లో 447 ఎకరాల భూమి ప్రకారం రూ.52,523 ఉండగా, సబ్ రిజిస్ట్రేషన్ విలువ రూ.21,886 లో కూడా 30 శాతానికి ఎందుకు అమ్ముతున్నారు? అని అడిగారు. గాంధీనగర్‌లో ఉన్న భూములు ప్రకారం రూ.46,895 ఉండగా, సబ్ రిజిస్ట్రేషన్ విలువ రూ.14,591 కే అమ్ముతున్నారు.. హయాత్నగర్‌లో భూములకు ప్రకారం రూ.54,340 ఉండగా, సబ్ రిజిస్ట్రేషన్ విలువ రూ.14,591కే అమ్ముతున్నారు ధర కాకుండా, తక్కువ ఉన్న ధరకు ఎందుకు భూములు అమ్ముతున్నారని హరీష్ రావు ప్రశ్నల వర్షం కురిపించారు.



### అందెశ్రీపైనా కుట్ర చేశారు.. సంతాపసభలో రేవంత్ హాట్ కామెంట్స్

అది ఇండస్ట్రియల్ లాండ్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ కాదని.. రేవంత్ రెడ్డి ఫ్యామిలీ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ అని విమర్శించారు. 6 నెలల క్రితమే ఈ పాలసీ రూపొందించి రేవంత్ బ్రదర్స్ భూములను ఇప్పటికే ఆక్రమించుకున్నారని ఆరోపించారు. ఈ కుంభకోణంలో 30% టాక్స్ మాత్రమే కాదు దాంతో పాటు టాక్స్ కూడా వసూలు చేస్తున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి.. నువ్వు ఎన్ని అక్రమ కేసులు పెట్టినా నిన్ను వదిలే ప్రసక్తే లేదు.. ప్రజల తరపున ప్రతిపక్ష పార్టీగా నీ తప్పులు ఎత్తి చూపుతూనే ఉంటాము.. ఈ కొత్త భూముల పాలసీపై శాసనసభ సమావేశాలు పెట్టాలని హరీష్ రావు డిమాండ్ చేశారు.

# పరకాల వ్యవసాయ మార్కెట్ పరిధిలోనీ లైసెన్స్ లేనటువంటి పత్తి కొనుగోలుదారులకు హెచ్చరిక...!



**అక్షర విజేత: హన్మకొండ/పరకాల :** శనివారం రోజు పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మాట్లాడుతూ.. పరకాల పట్టణ పరకాల మండలం నడికుడ మండలం శాయంపేట మండలం పరిధిలో ఉన్నటువంటి పత్తి, మొక్కజొన్న కొనేటువంటి ఖరీదుదారులు ఎవరైతే ఉన్నారో వారందరికీ మార్కెట్ లైసెన్స్ తీసుకోవడం వల్ల కలిగే ఉపయోగాలు వివరించటం జరిగింది అని అన్నారు.మార్కెట్ ఖరీదు లైసెన్స్ లేకుండా ఈ ఎవరైనా రైతుల దగ్గర రైతుల పండించినటువంటి పంట కొనుగోలు చేయడం జరిగితే అది చట్టరీత్యా నేరం అని మీకు ఇప్పటికే చాలా సమయం ఇవ్వడం జరిగింది అన్నారు. కొందరు లైసెన్స్ తీసుకున్నారు కొందరు లైసెన్స్ తీసుకోలేదు ఇంకా లైసెన్స్ లేకుండా కొనుగోలు చేసేటువంటి వ్యాపారస్తులు ఎవరైతే ఉన్నారో వారందరికి వారం రోజుల టైం ఇవ్వడం జరిగింది అని అన్నారు. ఈ వారం రోజుల్లోగా మీరు లైసెన్స్ ఉంటుంది అని అన్నారు.

# జిల్లాస్థాయి పోటీల్లో సత్తా చాటిన కుస్నీ విద్యార్థులు

**అక్షర విజేత కృష్ణ :** మక్తల్ మండలం కర్నిలో నవంబర్ 21 న జిల్లా స్థాయి 14 సంవత్సరాలలోపు స్కూల్ గేమ్స్ ఖో-ఖో పోటీలను నిర్వహించారు. అందులో కృష్ణ మండలం నుంచి జిల్లా స్థాయిలో జడ్పీఎచ్ఎస్ కుస్నీ విద్యార్థులు పాల్గొని బాలికల విభాగంలో వారి ప్రతిభను కనపర్చి మొదటి స్థానంలో నిలిచారు. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంతోషి, ఉపాధ్యాయులు నరేందర్, ఖాసీం ఆలీ, ఉష, సౌమ్య, నర్సిములు, సత్య నారాయణరెడ్డి, గీతలు అభినందించారు.



# మృతురాలి బంధువులను పరామర్శించిన మల్లి బాబు యాదవ్



**అక్షర విజేత ఖమ్మం:-** కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన బొమ్మగాని కోటమ్మ ఇటీవల అనారోగ్యం తో మరణించడం వలన ఈరోజు జరిగిన దశ దిన కర్మ కార్యక్రమం లో మాజీ జడ్పీటీసీ మేకల మల్లి బాబు యాదవ్ పాల్గొని కోటమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. మృతురాలి కుటుంబసభ్యులను, బంధువులు ను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. బీసీ ఎస్సీ ఎస్టీల పక్షపాతి కాంగ్రెస్ పార్టీ అని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కావాలని మనస్ఫూర్తిగా కోరుకున్న కాంగ్రెస్ పార్టీని మనమంతా స్థానిక సంస్థల ఎన్నికలలో గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని కార్యక్రమానికి వచ్చిన కార్యకర్తలతో ఇష్టా గోష్టి లో మల్లిబాబు యాదవ్ మాట్లాడారు ఈ కార్యక్రమంలోబానోత్ నరసింహ నాయక్, మేకపోతుల మహేష్ మృతురాలికుమారులు బొమ్మగానే ఉపేందర్ బొమ్మగాని రమేష్ బొమ్మగాని శంకర్ బొమ్మగాని సురేష్, సుమలత, బొమ్మ గాని పిచ్చయ్య గురవయ్య శ్రీను, సురభి రమేష్ నాగేశ్వరరావు అనంతుల శ్రీను, పల్లె వెంకట్రాములు, బోనేపల్లి బాబు, మరియు తదితరులు పాల్గొన్నారు.

# బాలాజినగర్ ఆర్చిడ్ స్కూల్లో ఘనంగా సైన్స్ పెయిర్ ప్రదర్శన

## విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయాలి..
## ఆర్చిడ్ స్కూల్ కరెస్పాండెంట్ మధు, ప్రిన్సిపల్ కవిత..






**అక్షర విజేత, కాప్రా జవహర్ నగర్ :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాప్రా మండలం జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలోని బాలాజీ నగర్ లో ఆర్చిడ్ ఘనంగా సైన్స్ ఫెయిర్ విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయాడానికి,సైన్స్ ప్రదర్శనలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని ఆర్చిడ్ స్కూల్ కరెస్పాండెంట్ మధు, ప్రన్సిపల్ కవిత అన్నారు. జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలోని బాలాజీ నగర్ లో శనివారం ఆర్చిడ్ కాన్సెప్ట్ స్కూల్లో విద్య, విజ్ఞాన (సైన్స్ పెయిర్) ప్రదర్శన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సైన్స్ ఫెయిర్లో భాగంగా పాఠశాలలోని విద్యార్థినీ, విద్యార్థులు రోజువారీ జీవితంలో సైన్స్ ప్రాముఖ్యత, దాని ఉపయోగాలు పట్ల ప్రజలలో అవగాహన కల్పించేందుకు, పలు రకాల ప్రాజెక్ట్ లను సొంతంగా తయారు చేసి, ప్రదర్శనలో వాటి పనితీరును తోటి విద్యార్థులు, తల్లిదండ్రులకు వివరించారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రదర్శనలను తల్లి తండ్రులు, ఉపాధ్యాయులు, పలువురు తిలకించి వారిని అభినందించారు. విద్యార్థులు తయారు చేసిన ప్రదర్శనలు ఆది మానవుల పరిణామం, రామాయణం, మహా భారతం, లో ఉన్న అంశాలపై నీతి బోధన పలువురిని ఆకట్టుకున్నాయి. సూర్యరశ్మి ద్వారా విద్యుత్తు ఉత్పత్తి, నీటి చక్రం ద్వారా ఉచిత శక్తి వినియోగం, సోలార్ స్మార్ట్ సిటీ, రెయిన్ సెన్సార్, వేస్ట్ వాటర్ ట్రీట్మెంట్, వేస్ట్ మేనేజ్మెంట్, సోలార్ సిస్టమ్, స్ట్రాక్ సాఫ్టేర్, పైథాన్, సోలార్ పవర్ ఇరిగేషన్ సిస్టమ్, వేదిక్ మ్యాథ్స్, ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భావితర శాస్త్రవేత్తలుగా నమూనాలను తయారు చేసి పలువురిని ఆలోచింపజేశారు. సైన్స్, గణితం, ఆంగ్లము, తెలుగు, హిందీ తదితర సబ్జెక్టులకు సంబంధించి సుమారు 100 ప్రదర్శనలు ఏర్పాటు చేశారు.

# రైతులకు అన్ని విధాలుగా సహకారం అందిస్తా

## అందరి సహకారంతో మార్కెట్ యార్డ్ అభివృద్ధికి కృషి చేస్తా
## మార్కెట్ కమిటీ మెంబర్ సామల పెద్ద పాండురంగారెడ్డి

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేస్తానని మార్కెట్ కమిటీ నెంబర్ సామల పెద్ద పాండురంగారెడ్డి అన్నారు.వికారాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియమించినందుకు శాసన సభాపతికి ప్రత్యేక ధన్యవాదాలు అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సామల పాండురంగారెడ్డి అన్నారు. శనివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మార్కెట్ కమిటీ మెంబర్ సామల పాండురంగారెడ్డి మీడియాతో మాట్లాడుతూ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియమించడంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిల్లపాటి రాజశేఖర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకుడు గూని పాండు చొరవ ఉందని అన్నారు. 40సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతున్నానని ఆయన స్పష్టం చేశారు. స్వయంగా నేను రైతునని రైతు సమస్యలను తెలిసినా వ్యక్తినని, రైతులకు ఎలాంటి సమస్యలు వచ్చినా వెంటనే మార్కెట్ కమిటీ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే ప్రయత్నం చేస్తానని అన్నారు. రైతులందరితో సమన్వయంతో ఉండి రైతు సమస్యలు పరిష్కరిస్తానని, కక్ష సాధింపు చర్యలకు పాల్పడనని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. రైతులకు ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తానని అన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు కృషి చేస్తానని, సబ్సిడీలు అందేలా చూస్తానని అన్నారు. రైతుల పంటలు పాడైతే నష్టపరిహారం ఇప్పించేందుకు కృషి చేస్తానని, వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి పాటు పడతానని, దళారీ వ్యవస్థను రూపుమాపేందుకు కృషి చేస్తానని అన్నారు. రైతులు పంట మార్పిడి చేయాలని, దళారులను ఆశ్రయించి మోసపోవద్దని, రైతులకు అవగాహన కల్పించి ప్రభుత్వం నిర్దేశించిన దగ్గర ధాన్యం అమ్మే విధంగా చూస్తానని అన్నారు. రైతులకు మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని అన్నారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియమించినందుకు సంతోషంగా ఉందని, నాకు మార్కెట్ కమిటీ డైరెక్టర్ పదవి ఇప్పించేందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అని అన్నారు.



# రైతు బజార్ లో రైతులకు అన్ని వసతులను కల్పిస్తాం

## మార్కెట్ యార్డ్ లో దళారి వ్యవస్థను నిర్మూలిస్తాం
## ఉదయం కూరగాయల బీట్లలో రైతుల సమస్యలను పరిష్కరిస్తాం
## మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా నియమించిన శాసనసభాపతికి ధన్యవాదాలు
## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిల్లపాటి రాజశేఖర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు అర్ధ సుధాకర్ రెడ్డి చొరవ మరువలేనిది
## మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పి మల్లేశం





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** రైతు బజార్ లో రైతులకు అన్ని వసతులను కల్పిస్తామని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పి మల్లేశం అన్నారు. శనివారం మార్కెట్ కమిటీ నూతన వైస్ చైర్మన్ పి మల్లేశం మీడియాతో మాట్లాడుతూ, వ్యవసాయ మార్కెట్ లో దళారి వ్యవస్థను నిర్మూలించి రైతులకు న్యాయం చేస్తామని అన్నారు. గడ్డం ప్రసాద్ కుమార్ పిలుపుమేరకు 2023లో కాంగ్రెస్ పార్టీలో చేరానని, అసెంబ్లీ ఎన్నికల్లో గడ్డం ప్రసాద్ కుమార్ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేశానని తెలిపారు. పార్టీలో చేరే సమయంలో గడ్డం ప్రసాద్ కుమార్ అన్ని విధాల సహకారం అందిస్తానని హామీ ఇవ్వడంతో కాంగ్రెస్ పార్టీలో చేరానని అన్నారు. సిపిఎం అనుబంధ సంఘాల సభ్యుల సహకారంతో పాటు, నియోజకవర్గంలోని 78 గ్రామాలలో మా బంధువుల ఓట్లను గడ్డం ప్రసాద్ కుమార్ కు వేయించి ఆయన గెలుపు కోసం కృషి చేశానని అన్నారు. మనసులో అనుకున్న దాని కంటే తృప్తికరమైన పదవి వచ్చిందని, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా నియమించినందుకు వికారాబాద్ ఎమ్మెల్యే, శాసనసభాపతికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిల్లపాటి రాజశేఖర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ధ సుధాకర్ రెడ్డి చొరవ మరువలేనిదని కొనియాడారు.మార్కెట్ యార్డ్ లో దళారి వ్యవస్థను నిర్మూలించి రైతులకు న్యాయం చేస్తామని అన్నారు.కూరగాయల బీట్లలో మార్కెట్ కమిటీ చైర్మన్ తో కలిసి అవకతవకలు జరగకుండా చూస్తామని అన్నారు. నేను స్వయంగా రైతునని రైతు సమస్యలను తెలిసిన వ్యక్తినని రైతుల కష్టాలను తీర్చే ప్రయత్నం చేస్తానని అన్నారు. వికారాబాద్ మార్కెట్ యార్డ్ లో మార్కెట్ కమిటీ చైర్మన్ తో కలసి అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సహకారంతో మౌలిక వసతులైన రైతులు త్రాగడానికి నీరు, మరుగుదొడ్ల ఏర్పాటు, రైతులు వేచి ఉండడానికి విశ్రాంతి గదులను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని అన్నారు. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సహకారంతో అధినాయకత్వం సూచనలతో మేకల, ఎడ్ల బజారును వేరేచోట ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని అన్నారు.

# సర్పన్ పల్లిలో జోరుగా ఇండ్ల నిర్మాణాలు

## 14 మంజూరు, 4 తిరస్కరణ
## 3 శ్లాబ్ నిర్మాణాలు పూర్తి, 4 రూఫ్ లెవెల్, 3 ప్లింత్ బీముల నిర్మాణాలు పూర్తి
## ఇందిరమ్మ ఇండ్ల కమిటీ మెంబర్లు మాజీ సర్పంచ్ కావలి మల్లేశం, మహమ్మద్ అస్లాం ఖాన్



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహజ్యోతి పథకం అభివృద్ధి పథంలో కొనసాగుతున్నదని సర్పన్ పల్లి గ్రామ ఇందిరమ్మ ఇండ్ల కమిటీ మెంబర్లు మాజీ సర్పంచ్ కావలి మల్లేశం, మహమ్మద్ అస్లాం ఖాన్ అన్నారు. సర్పన్ పల్లి గ్రామానికి 14 ఇండ్లు మంజూరు కాగా నాలుగు ఇండ్లు తిరస్కరింపబడినవని స్పష్టం చేశారు. శనివారం వికారాబాద్ మండల పరిధిలోని సర్పన్ పల్లి గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇండ్ల కమిటీ మెంబర్లు మాజీ సర్పంచ్ కావలి మల్లేశం, మహమ్మద్ అస్లాం ఖాన్ అక్షర విజేత వికారాబాద్ ప్రతినిధితో మాట్లాడారు. నాలుగు ఇండ్లు తిరస్కరింపబడిన లబ్ధిదారులు కావలి అనిత భర్త బందయ్య, కొత్తకాపు అలివేలు భర్త రాజేందర్ రెడ్డి, ఎర్రోళ్ల సుజాత భర్త ప్రభాకర్, లింగాల అమృత భర్త ఆంజనేయులు. మిగిలిన పదిమంది లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయని స్పష్టం చేశారు. ముగ్గురు లబ్ధిదారులు స్లాబ్ నిర్మాణం కూడా పూర్తి చేసుకున్నారని తెలిపారు. స్లాబ్ నిర్మాణం పూర్తి చేసుకున్న లబ్ధిదారులు చాకలి చంద్రకళ భర్త కిష్టయ్య, నాజియా బేగం భర్త అలియాజ్, షహనాజ్ బేగం భర్త కరీం మియా. నలుగురు లబ్ధిదారులు రూప్ లెవెల్ వరకు నిర్మాణాలు పూర్తి చేసుకున్నారని చెప్పారు. రూఫ్ లెవెల్ వరకు నిర్మాణం పూర్తి చేసుకున్న లబ్ధిదారులు ఆశాబీ భర్త నవాజ్ ఖాన్, చింతల యాదయ్య, రేష్మా బేగం భర్త ఘని, తహసీన్ బేగం భర్త జమీల్. ముగ్గురు లబ్ధిదారులు ప్లింత్ బీముల నిర్మాణం పూర్తి చేసుకున్నారని అన్నారు. ప్లింత్ బీముల నిర్మాణం పూర్తి చేసుకున్న లబ్ధిదారులు తస్లీమ్ బేగం భర్త గౌస్, తబస్సుమ్ భర్త వలియాజ్ ఖాన్, కావలి అనురాధ భర్త వెంకటేష్. 8 మంది లబ్ధిదారులకు ప్లింత్ బీముల నిర్మాణం పూర్తి చేసుకున్నందుకు బిల్లులు వారి అకౌంట్లో జమ అయ్యాయని తెలిపారు. ఈ ఎనిమిది మంది లబ్ధిదారులలో ప్లింత్ బీముల నిర్మాణం బిల్లులతో పాటు రూఫ్ లెవెల్ నిర్మాణాల బిల్లులు కూడా వచ్చినవారిని తెలిపారు. ఇద్దరికీ ప్లింత్ బీముల నిర్మాణం బిల్లులు రావలసి ఉన్నదని అన్నారు.

# పెన్షనర్ల డిమాండ్ సహేతుకం, సమర్థనీయం



## ముఖ్యమంత్రి దృష్టికి సమస్య : కూనంనేనికి పెన్షనర్ల వినతి





**అక్షర విజేత ఖమ్మం:-** రాష్ట్ర వ్యాప్తంగా అనేక ఏళ్ల పాటు వివిధ హోదాలలో సేవలు అందించి ఉద్యోగ విరమణ చేసిన వారి బకాయిలను చెల్లించకపోవడం శోచనీయమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. పెన్షనర్ల డిమాండ్ సహేతుకమైందని, సమర్థనీయమైందని సమస్య పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో శనివారం కూనంనేనికి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ 20 మాసాలుగా రిటైర్మెంట్ బెన్ఫిట్స్ చెల్లించకపోవడంతో పెన్షనర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అనేక మంది తన దృష్టికి తీసుకు వచ్చారని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు రావాల్సిన -అవసరం ఉందన్నారు. ప్రభుత్వ పరంగా కోట్లాది రూపాయలను వివిధ రంగాలకు ఖర్చు చేస్తున్నారని ఒకేసారి కాకపోయినా విడతల వారీగా రిటైర్మెంట్ బెన్ఫిట్స్ను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం రిటైర్మెంట్ బెన్ఫిట్స్ కొరకు కొన్ని నిధులను విడుదల చేస్తున్నట్లు ప్రకటించినా అవి పెన్షనర్లకు అందకపోవడంలో లోపం ఎక్కడ ఉందో తెలుసుకోవాలని -ఆయన అధికార యంత్రాంగాన్ని కోరారు. అనేక మంది భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని వేతనం నుండి పొదుపు చేసుకున్నారని వాటిని కూడా చెల్లించకపోవడంతో వారి ప్రణాళికలన్ని తారుమారై ఆర్థికంగా, ఆరోగ్యంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. పెన్షనర్లు సాగించే ఆందోళనకు కమ్యూనిస్టు పార్టీ పూర్తి మద్దతు ప్రకటించడమే కాకుండా పెన్షనర్ల తరుపున సాగే ఆందోళనల్లో తాము పాలుపంచుకుంటామని ఆయన తెలిపారు. వినతి పత్రం సమర్పించిన వారిలో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల -సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పరిశ పుల్లయ్య, రాయల రవికుమార్, రాష్ట్ర కార్యదర్శి మేరీ ఏసుపాదం, సంఘం బాధ్యులు గుర్రాల శ్రీనివాసరావు, పెదమాళ్ల సత్యనారాయణ, మల్లికార్జునరావు, సుధాకర్, అన్నమ్మ, ఉమాదేవి, నాగలక్ష్మి, గడల భాస్కరావు, రహీముద్దీన్, లింగయ్య, మురళికృష్ణ, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభోత్సవం లో పాల్గొన్న రజితపరమేశ్వర్ రెడ్డి





**అక్షర విజేత, ఉప్పల్ :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఉప్పల్ మండలం ఉప్పల్ డివిజన్లో సాయిబాబా కాలనీలో కొత్తగా ఏర్పాటు చేసిన 100 కే.వి ట్రాన్స్ఫార్మర్ ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఈ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు వల్ల విద్యుత్ ఒత్తిడి సమస్యలు తగ్గి, గృహాలకు నిరంతరంగా మరియు స్థిరంగా విద్యుత్ సరఫరా అందుతుంది అని తెలిపారు, ఈ కొత్త ట్రాన్స్ఫారం కోసం విద్యుత్ అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు. తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్ ఈ ప్రతిభ సోనీ , డి ఈ సుబ్బారావు , ఏడి రవీందర్ , ఏఈ కిరణ్ కుమార్ రెడ్డి , మరియు కాలనీవాసులు అంజిరెడ్డి, సురేష్, తెలకల మోహన్ రెడ్డి, సల్ల ప్రభాకర్ రెడ్డి, సుబ్బారెడ్డి, నరసింహారెడ్డి, గణేష్, రత్నం, రామచంద్రయ్య, రమణారెడ్డి, మల్లేష్, వెంకటరెడ్డి, నరసింహ, సత్తిరెడ్డి, వెంకటేష్, తుమ్మల రాజేందర్ రెడ్డి, అన్వర్, బుడిగె మల్లేష్, శ్రీను, నాగూర్ భాష, పిరాంబి, వీరప్ప, వీరేష్ మరియు ఇతరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా గురుకులం నిర్మాణం







డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క.

విద్యార్థుల సంక్షేమం దృష్ట్యా 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్స్ చార్జిల పెంపు

కోటి మంది మహిళలకు కోటి చీరల పంపిణీ.

మహిళలు ఆర్థికంగా బలోపేతం చేసేందుకు పటిష్ట కార్యాచరణ.

వైరాలో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థల నిర్మాణానికి, 33/11 కెవి సబ్ స్టేషన్ల, రోడ్డు అభివృద్ధి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం.





**అక్షర విజేత వైరా :** అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా గురుకులాలను నిర్మిస్తున్నామని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖామంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, టీజీ ఎన్పీడీసీఎల్ ఎండి కర్నాటి వరుణ్ రెడ్డి, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ లతో కలిసి వైరాలో సుమారు 20 ఎకరాల స్థలంలో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థల నిర్మాణ పనులకు, వైరా నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో 18 కోట్ల 46 లక్షలతో చేపట్టిన ఏడు 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణ పనులకు, 58 కోట్ల 50 లక్షలతో చేపట్టిన రోడ్డు అభివృద్ధి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

**ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ**

గేమ్ చేంజర్ గా యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం నిలుస్తుందని అన్నారు. ప్రపంచ స్థాయి పోటీని ధీటుగా ఎదుర్కొనేలా మన విద్యార్థులను తయారు చేసేందుకు అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా గురుకులాలు నిర్మిస్తున్నామని అన్నారు. ప్రతి యంగ్ ఇండియా స్కూల్ కు 20 ఎకరాల ప్రాంగణంలో 200 కోట్ల రూపాయలు ఖర్చు చేసి, సకల సదుపాయాలతో ఆంగ్ల మాధ్యమంలో విద్యా బోధన ఉండేలా, విద్యా బోధన చేసే స్టాఫ్, ఇతర సిబ్బంది క్వార్టర్స్ సైతం అక్కడే నిర్మిస్తున్నామని అన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు, ఇతర రంగాలలో ప్రోత్సాహం అందించేలా చర్యలు చేపట్టామని అన్నారు. యంగ్ ఇండియా గురుకులాల నిర్మాణానికి సంబంధించి 30 కోట్ల నిధులను కలెక్టర్ ఖాతాకు ఇప్పటికే విడుదల చేసామని, పనుల వేగం ఆధారంగా ప్రతి 15 రోజులకు ఒకసారి సమీక్షించుకొని బిల్లులు విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. గత 10 సంవత్సరాల కాలంలో అనేక ధరలు పెరిగిన డైట్ చార్జీలు, కాస్మోటిక్స్ చార్జిలను పెంచలేదని, పిల్లలు పోషకాహార లోపంతో అనేక ఇబ్బందులు ఎదుర్కున్నారని, దీనిని గమనించిన ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్స్ చార్జిలను పెంచడం జరిగిందని అన్నారు. గురుకులాల్లో పిల్లలకు మంచి ఆహారం పెట్టాలని లక్ష్యంతో నిష్ణాతులైన వైద్యులచే కామన్ డైట్ మెనూ తయారు చేసి పకడ్బందీగా అమలు చేస్తున్నామని అన్నారు. గురుకులాలను జిల్లా ఉన్నతాధికారులు రెగ్యులర్ గా తనిఖీ చేస్తూ చిన్న, చిన్న సమస్యలను పరిష్కరిస్తున్నారని అన్నారు. ప్రపంచానికి దశ, దిశ నిర్దేశించి స్థాయికి మన విద్యార్థులు ఎదిగేందుకు అవసరమైన ఏర్పాట్లను యంగ్ ఇండియా గురుకులాల్లో కల్పిస్తున్నామని అన్నారు. కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించిందని, మహిళలు కట్టుకునే విధంగా నాణ్యమైన చీరలు అందిస్తున్నామని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ప్రభుత్వం ఇందిరా క్రాంతి పథకం క్రింద వడ్డీ లేని రుణాలు అందించామని, గత టిఆర్ఎస్ హాయంలో వడ్డీ లేని రుణాలు పథకం నిర్వీర్యం చేసిందని తెలిపారు. 5 సంవత్సరాల కాలంలో లక్ష కోట్ల రూపాయలు బ్యాంకు లింకేజీ రుణాలు మహిళలకు అందించాలని లక్ష్యంగా పెట్టుకొని, ఇప్పటివరకు 27 వేల కోట్ల వడ్డి లేని రుణాలు అందించామని అన్నారు. పెట్రోల్ పంపు, సోలార్ విద్యుత్ ప్లాంట్, ఆర్టీసీకి అద్దె బస్సుల ఏర్పాటు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఇందిరమ్మ క్యాంటీన్ల ఏర్పాటు వంటి అనేక వ్యాపార అవకాశాలను మహిళా సంఘాలకు తమ ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. మహిళల చేతిలో డబ్బులు ఉంటే కుటుంబ వ్యవస్థ బాగుపడుతుందని తమ ప్రభుత్వం బలంగా విశ్వసిస్తుందని అన్నారు. 53 లక్షల నిరుపేద కుటుంబాలకు ఉచితంగా 200 యూనిట్ల విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. వైరా నియోజకవర్గ పరిధిలో 52 వేల 19 కుటుంబాలు ఉచిత విద్యుత్ లబ్ది పొందాయని, ప్రజల తరపున 36 కోట్ల రూపాయలు ప్రభుత్వం చెల్లించిందని అన్నారు. మహిళలు ఎక్కడికైనా ప్రయాణం చేసేలా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని అన్నారు. వైరా లో 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు. వైరా రిజర్వాయర్ కాలువల లైనింగ్ పనులు జరుగుతున్నాయని, ఏ.టి.సి. ను సైతం మంజూరు చేసామని త్వరలోనే నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తామని తెలిపారు. గిరిజన రైతుల కోసం ఇందిరా గిరి జల వికాసం క్రింద 5 వేల బోర్లను వేయడం జరిగిందని అన్నారు.

**టీజీ ఎన్పీడీసీఎల్ చైర్మన్ కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ**

విద్యుత్ శాఖ పరిధిలో గణనీయంగా విద్యుత్ డిమాండ్ పెరిగినా ఎటువంటి కోతలు లేకుండా సరఫరా చేస్తున్నామని అన్నారు. వైరా నియోజకవర్గ పరిధిలో ఏడు 33/11 కేవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులు 18 కోట్ల 46 లక్షల వ్యయంతో శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. రాబోయే వేసవి కాలంలో కూడా ఎటువంటి కోతలు లేకుండా విద్యుత్ సరఫరా చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేశామని అన్నారు.

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ**

యంగ్ ఇండియా సమీకృత గురుకుల నిర్మాణం భవనం, రోడ్డు అభివృద్ధి పనులు, 33/11 కేవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు నేడు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. అంతర్జాతీయ ప్రమాణా లతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం చేపట్టామని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల విద్యార్థులకు ఇది ఉపయోగ పడుతుందని అన్నారు. యంగ్ ఇండియా సమీకృత గురుకులం నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, నాణ్యత ప్రమాణాలలో ఎటువంటి రాజీ లేకుండా క్షేత్రస్థాయిలో అధికారులు ఎప్పటికప్పుడు నిర్మాణ పనులు పర్యవేక్షించాలని అన్నారు. గురుకులం నిర్మాణ పనులకు అనుసంధానంగా అవసరమైన త్రాగునీటి, విద్యుత్ సరఫరా, ఇతర ఇన్ ఫ్రా పనులు చేపట్టామని అన్నారు. ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని మొదటి విడత గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వం ప్రారంభించిందని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు చీర అందుతుందని కలెక్టర్ తెలిపారు.

**వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ**

వైరా అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం గడిచిన రెండు సంవత్సరాల కాలంలో 500 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని అన్నారు. సీతారామ కాలువల నుంచి వైరా ప్రాజెక్టుకు నీరు తరలించేందుకు రాజీవ్ లింక్ కెనాల్ నిర్మించామని, వైరా ప్రాజెక్టు కుడి, ఎడమ కాల్వల మరమ్మత్తు కోసం నిధులు మంజూరు చేశారని, 200 కోట్లతో యంగ్ ఇండియా సమీకృత గురుకులం నిర్మిస్తున్నామని అన్నారు. వైరా అసెంబ్లీ నియోజకవర్గ అభివృద్ధిపై డిప్యూటీ సీఎం ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన కోరారు. అనంతరం మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసి,1456 స్వయం సహాయక సంఘ సభ్యులకు 153 కోట్ల 60 లక్షల బ్యాంకు లింకేజ్ రుణాలు చెక్ ను అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, హస్త కళల కార్పొరేషన్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, డిసిసిబి డైరెక్టర్ బొర్రా రాజశేఖర్, డిఆర్డీవో సన్యాసయ్య, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకూబ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రామారావు, డిసి హెచ్ఎస్ డా. రాజశేఖర్, డిఇఓ చైతన్య జైని, డిఐఈఓ రవిబాబు, వివిధ శాఖల అధికారులు, మహిళలు, ఏపీఎంలు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా అధ్యక్షుడుగా జి. మస్తాన్, ప్రధాన కార్యదర్శిగా కె. భాను ఏకగ్రీవ ఎన్నిక

**అక్షర విజేత ఖమ్మం:** పిడిఎస్ యు ఖమ్మం జిల్లా 23వ మహాసభలు విజయవంతంగా ముగిశాయి. జిల్లావ్యాప్తంగా వివిధ మండలాల నుండి వందమంది ఎంపికైన వివిధ మండలాల ప్రతినిధులు మహాసభలో పాల్గొన్నారు. విద్యారంగ సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణను నిర్దేశించుకున్నారు. గత మూడు సంవత్సరాల ఉద్యమాన్ని సమీక్షించి నూతన ఉద్యమ నిర్మాణ కర్తవ్యాలను ప్రతినిధులు ఎంచుకున్నారు. ఈ సందర్భంగా పిడిఎసు యు ఖమ్మం జిల్లా నూతన కమిటీని ప్రతినిధులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పిడిఎసు యు ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా జి మస్తాన్, ప్రధాన కార్యదర్శి గా కే. భాను ఉపాధ్యక్షులుగా ఎస్ గాంధీ, ఈశ్వరి, జిల్లా సహాయ కార్యదర్శులుగా వెంకటేష్, అజయ్ కోశాధికారిగా రాము తో పాటు 19 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారనీ పిడిఎసు యు జాతీయ నాయకులకు పి.మహేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా పిడిఎసు యు జిల్లా నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మస్తాన్, భాను లు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాకు యూనివర్సిటీని కేటాయించాలని, నిర్మాణంలో ఉన్న జేఎన్టీయూ కాలేజీని పూర్తి చేసి తక్షణమే విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. పెండింగ్ లో ఉన్న ఫీజు రీయంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో జరుగుతున్న ఫీజుల దోపిడీని అరికట్టాలని, ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో విద్యార్థులకు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలన్నింటినీ విడుదల చేయడానికి తక్షణమే ప్రణాళిక విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని, మెస్ చార్జీలను పెంచాలని, హాస్టళ్లకు పక్క భవనాల నిర్మించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో పిడిఎసు యు నీ బలమైన



విద్యార్థి సంఘంగా తయారు చేస్తామన్నారు.

# మేడ్చల్ పట్టణంలో సబి బ్యూటీ స్టూడియో అకాడమీ పార్లర్ ఫ్యాన్సీ కాస్మోటిక్స్ ఘనంగా ప్రారంభోత్సవం



కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి..



**అక్షర విజేత, మేడ్చల్ :** మేడ్చల్ మల్కాజ్గిరిజిల్లా కేంద్రంలోని మేడ్చల్ పట్టణంలోని బస్ డిపో ఎదురుగా రంగంపేట సబిత హరిప్రసాద్ ముదిరాజ్ దంపతులు ఏర్పాటు చేసిన సబి బ్యూటీ స్టూడియో అకాడమీ (పార్లర్ ఎ ఫ్యాన్సీ ఎ కాస్మోటిక్స్) ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని సబిత హరిప్రసాద్ దంపతులకు వారి కుటుంబ సభ్యులకు సబి టీం సభ్యులకు హార్ధిక శుభాకాంక్షలు తెలియజేసిన మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ,మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి,మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోమారం రమణా రెడ్డి,మేడ్చల్ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ మర్రి దీపికా నర్సింహ్మా రెడ్డి,మేడ్చల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు జాకట దేవరాజ్,కౌడే మహేష్ కురుమ,బత్తుల మధుకర్ యాదవ్,రొయ్యపల్లి మల్లేష్ గౌడ్,మర్రి నర్సింహ్మా రెడ్డి,పానుగంటి రవీందర్,ఆరె గీత,ధాత్రిక రజిని లింగం వంజరి,ఉదండపురం సత్యనారామణ,రామన్నగారి సంతోష్ గౌడ్,నడికొప్పు బాల మల్లేష్ ముదిరాజ్,చెర్వుకొమ్ము శేఖర్ గౌడ్,ధాత్రిక రజిని లింగం వంజరి,దుర్గం వెంకటేష్ ముదిరాజ్,మేకల రాజశేఖర్ రెడ్డి (బబ్లూ),గోపాల్ పటేల్,రమణారెడ్డి,విభూతి యాదగిరి,పత్తి ఆంజనేయులు,సబి బ్యూటీ స్టూడియో అకాడమీ సభ్యులు,మేడ్చల్ మున్సిపాలిటీ,ఉమ్మడి మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,యువకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సీతారత్నం ట్రస్టు చేయూత అభినందనీయయి

విద్యార్థులకు చెక్కులు అందించిన కూనంనేని





**అక్షర విజేత ఖమ్మం :** విద్యారంగ పురోభివృద్ధికి ఆర్థికంగా వెనకబడిన విద్యార్థులకు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్టు అందిస్తున్నసేవలుఅభినందనీయం, అనుసరణీయమని కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. శనివారం ఖమ్మంలో కొణిజర్ల గ్రామానికి చెందిన బీ-ఫార్మసీ విద్యార్థిని పి. ఉషారాణికి రూ. 20వేల చెక్కును చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన బి-ఫార్మసీ విద్యార్థిని శ్రీరాం మానసకు రూ. 20వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ విద్య మనిషిని ఉన్నత స్థాయికి చేరుస్తుందని అన్ని సంపదల్లో కెల్లా విద్యే గొప్ప సంపద అని ఆయన తెలిపారు. ఆర్థికంగా వెనకబడి ఉన్నత చదువులు చదివేందుకు ఇబ్బందులు పడుతున్న వారికి పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్టు అనేక ఏళ్లుగా ఆర్థిక చేయూతనిస్తూ ఉన్నత స్థానాలకు ఎదిగేందుకు తోడుగా నిలుస్తుందన్నారు. విద్యా సంస్థల్లో మౌలిక వసతుల కల్పన, ఉత్తమ విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు, ఆర్థికంగా వెనకబడిన వారికి దన్నుగా నిలిచేందుకు నగదు ప్రోత్సాహకం అందించడం సామాన్య విషయం కాదని ట్రస్టు బాధ్యులు విశ్రాంత ఉపాధ్యాయుడు పరిశ పుల్లయ్య అభివృద్ధి కాముకుడే కాకుండా గొప్ప మానవతావాది అని కూనంనేని తెలిపారు. పుల్లయ్యను స్ఫూర్తిగా తీసుకుని సమాజాభివృద్ధికి దోహదపడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు పరిశ పుల్లయ్య, మానస తల్లి విజయ, ప్రభుత్వ ఉపాధ్యాయులు కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# గోధుమగుంటలో డ్రైనేజీ, సిసి రోడ్డు పనులు ఘనంగా ప్రారంభోత్సవం

ముఖ్య అతిధి గా హాజరైన ముప్పు శ్రీనివాస్ రెడ్డి, మంచాల కిరణ్ జ్యోతి ప్రవీణ్ కుమార్ తదితరులు..

గోధుమగుంట పారిజాత కాలనీలో 22 లక్షల డ్రైనేజీ పనులు, సాహితి హాజరకాలని లో 7 లక్షల సీసీ రోడ్డు పనులు..





**అక్షర విజేత, కీసర నాగారం :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కీసర మండలం నాగారం మున్సిపల్ పరిధిలో ని గోధుమ కుంట పారిజాత కాలనీలో 22 లక్షల డ్రైనేజీ పనులు మరియు సాహితీ హర హర కాలనీలో 7 లక్షల సిసి రోడ్ పనులు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి మరియు గోధుమగుంట మాజీ ఎంపీటీసీ మంచాల కిరణ్ జ్యోతి ప్రవీణ్ కుమార్. ఈ కార్యక్రమంలో గోధుమ కుంట మాజీ వార్డ్ మెంబర్ చీర శేఖర్ , కీసర మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సుమతి , పారిజాత కాలనీ అధ్యక్షులు వెంకట శివ రెడ్డి , సాహితీ హరహర కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ , వెంకట్ , కిరణ్ గౌడ్ , కాలనీ వాసులు పాల్గొనడం జరిగింది.

# కేదాసు అంజమ్మ కి నివాళులు

**అక్షర విజేత ఖమ్మం:-** ఖమ్మం ఆదర్శ నగర్ కు చెందిన మాజీ డి ఎస్ పి కేదాసు నర్సయ్య సతీమణి అంజమ్మ అనారోగ్య కారణాలతో స్వర్గస్తులైనారు.వారి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించిన మున్నూరు కాపు రాష్ట్ర-జిల్లా నాయకులు కొత్తా సీతారాములు, కనకం జనార్ధన్ రావు, శెట్టి రంగారావు, ఆర్ జె సి కృష్ణ, కనిశెట్టి నర్సయ్య, పసుపులేటి దేవేందర్, రాపర్తి శరత్,మదూరి పూర్ణచంద్రరావు, బైరిశెట్టి శ్రీనివాసరావు, జంగిలి రమణ, గౌరయ్య, యాసా రామారావు,దేవిశెట్టి వెంకటేశ్వర్లు, కోనేటి నారాయణ, తిరుమలశెట్టి జయప్రకాశ్,గట్టు మైహన్ రావు, గుండపనేని నరసింహారావు సి హెచ్ విప్లవ్ కుమార్ మరియు ఆర్ కె నాయుడు తదితరులు పాల్గొన్నారు. అనంతరం నర్సయ్య ని మరియు వారి కుటుంబ సభ్యులను ఓదార్చి సానుభూతి తెలియచేసారు. మున్నూరు కాపు పటేల్స్ రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య పటేల్ ఫోన్ కాల్ ద్వారా మాట్లాడి వారిని ఓదార్చి ధైర్యం చెప్పడం జరిగింది.



# మల్కాజిగిరిలో మరింత అభివృద్ధి నేతలకు కాలనీ వాసుల కృతజ్ఞతలు



**అక్షర్ విజేత, హైదరాబాద్ బ్యూరో:** విజయ్ విహార్ కాలనీ అభివృద్ధి కోసం తీసుకున్న చర్యలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ కాలనీ అధ్యక్షుడు చెరుకు నరేష్ రెడ్డి స్పందించారు. కాలనీలో రూ.20 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు మంజూరు చేసి నిర్మాణం పూర్తి చేసిన మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, 133 డివిజన్ కార్పొరేటర్ జితేంద్రనాథ్, డివిజన్ అధ్యక్షులు బొబ్బిలి సురేందర్ రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినట్లు నరేష్ రెడ్డి తెలిపారు. విజయ్ విహార్ కాలనీ స్థాపన నుంచి ఇప్పటి వరకు కాలనీ అభివృద్ధికి నేతలు అండగా నిలిచారని గుర్తుచేశారు. కాలనీలో అంతర్గత రోడ్ల నిర్మాణం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లైన్ల ఏర్పాటుకు నిధుల మంజూరు, ఆ తర్వాత వాటి మీద సీసీ రోడ్ల నిర్మాణం పూర్తి చేయించడం వంటి పలు పనులు చేపట్టారని పేర్కొన్నారు. అలాగే కాలనీలో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న పార్క్ అభివృద్ధి కూడా మైనంపల్లి హనుమంతరావు ప్రత్యేకంగా దృష్టి సారించడంతో పిల్లల ఆట స్థలం, వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్ వంటివి ఏర్పాటు చేసి కాలనీ వాసులకు ఉపయోగపడేలా చేసినందుకు అభినందించారు. కాలనీలో ఇంకా పెండింగ్‌లో ఉన్న కొన్ని రోడ్ల నిర్మాణానికి కూడా నిధులు మంజూరు చేయాలని కోరుతున్నారు. కాలనీ అభివృద్ధి పై నిరంతరం చూపుతున్న శ్రద్ధకు మైనంపల్లి హనుమంతరావు, కార్పొరేటర్ జితేంద్రనాథ్, బొబ్బిలి సురేందర్ రెడ్డి మరియు స్థానిక కాంగ్రెస్ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఆకిటి రాజిరెడ్డి, కోశాధికారి శ్రీరామోజు ప్రవీణ్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ దివిటీ రవి కుమార్, మాజీ అధ్యక్షులు జక్కిడి రామకృష్ణా రెడ్డి, సీ.హెచ్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# జీళ్లచెరువు వెంకటేశ్వర స్వామి దేవస్థాన మహా అన్నదాన సత్రం ప్రారంభోత్సవం లో పాల్గొన్న భూక్యా సురేష్ నాయక్





**అక్షర విజేత ఖమ్మం:** కూసుమంచి మండలం జీళ్లచెరువు గ్రామంలో వేంచేసివున్న వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో నూతనంగా ఎస్. ఎస్. ఎల్. వి ఇన్ఫ్రా మేనేజింగ్ డైరెక్టర్ బోగా శ్రీనివాసరావు నిర్మించిన మహా అన్నదాన మరియు కల్యాణమండపం ప్రారంభోత్సవం ఈ రోజు రెవిన్యూ, గృహనిర్మాణ మరియు సమాచార శాఖ పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి చేతుల మీదగా జరిగింది. ఈ కార్యక్రమం లో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ పాల్గొన్నారు.

# క్రమశిక్షణ కలిగిన దేశభక్తి పౌరులుగా తీర్చిదిద్దడమే ఎన్.సి. సి. లక్ష్యం

### వివేకవర్ధిని ఉన్నత పాఠశాలలో ఘనంగా ఎన్.సి. సి అవతరణ దినోత్సవ వేడుకలు





**అక్షరవిజేత,రాయికల్:** రాయికల్ పట్టణకేంద్రంలోని వివేకవర్ధిని ఉన్నత పాఠశాల (ప్రైవేట్) రాయికల్ ఎన్. సి. సి. అవతరణ దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కైరంసత్యం మాట్లాడుతూ భారతదేశంలోని పాఠశాల, కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు క్రమశిక్షణ,దేశభక్తి మరియు నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి ఏర్పాటు చేయబడిన స్వచ్ఛందసంస్థ నే నేషనల్ క్యాడేట్స్ కార్ప్స్ (ఎన్. సి. సి.) ఈ సంస్థ భారత రక్షణ విభాగం ఆధీనంలో పనిచేస్తుందని తెలుపుతూ, యువతను క్రమశిక్షణ,దేశభక్తి కలిగినపౌరులుగాతీర్చిదిద్దుతుందన్నారు. డిగ్రీ ఆపై చదివిన విద్యార్థులకు రోడ్డుభద్రత, పకృతి విపత్తుల సమయంలో స్వచ్ఛంద సేవ, డ్రిల్,ఆయుధాల వినియోగం తదితర విభాగ అంశాలపై శిక్షణను ఇచ్చి ఏ. బి. సి. సర్టిఫికెట్లను అందజేస్తుంది. ఈ సర్టిఫికెట్ల ద్వారా ఉన్నత విద్యాభ్యాసల, ఉద్యోగాలలో భారత ప్రభుత్వం రిజర్వేషన్ సౌకర్యం కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు పోషకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్‌ల నోటిఫికేషన్‌ను వెనక్కి తీసుకోవాలని సీఐటీయూడిమాండ్




**అక్షర విజేత, దుండిగల్ :-** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ బాచుపల్లి మండలంలో సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం జరిగిన నిరసన కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన నాలుగు లేబర్ కోడ్‌ల అమలు నోటిఫికేషన్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రగతినగర్‌లో లేబర్ కోడ్‌లకు సంబంధించిన పత్రాలను దగ్ధం చేస్తూ కార్మిక నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ బాచుపల్లి మండల కార్యదర్శి రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ%ొ% కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ, కార్పొరేట్ సంస్థలకు మద్దతుగా 29 కార్మిక చట్టాలను ఏకీకృతం చేసి నాలుగు లేబర్ కోడ్‌లు తెచ్చిందని తీవ్ర స్థాయిలో విమర్శించారు. ఇవి కార్మికుల హక్కులను, భద్రతను, సంక్షేమాన్ని తీవ్రంగా దెబ్బతీసే విధంగా ఉన్నాయని అన్నారు. దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాలు ఆయా కోడ్‌ల అమలుకు వ్యతిరేకంగా సమ్మెలు, నిరసనలు చేపట్టినా, కేంద్ర ప్రభుత్వం మాత్రం "దున్నపోతు మీద వాన పడ్డట్టే" స్పందించకుండా వ్యవహరిస్తోందని సంతోష్ మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం సరిదిద్దుకుని జారీ చేసిన నోటిఫికేషన్‌ను వెనక్కి తీసుకోవాలని, కార్మిక చట్టాలు, హక్కులను సక్రమంగా అమలు చేయాలని కూడా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కమిటీ సభ్యులు రమేష్, నాయకులు మల్లికార్జున్, బాలరెడ్డి, శంకర్, బాలు, హరీష్, సురేష్, శ్రీనివాస్, శ్రీకాంత్, శ్రీను, దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

# కన్నాల్లో ప్రభుత్వ భూమిని సాధీనం చేసి పేదలకు ఇవ్వాలి



**అక్షర విజేత బెల్లంపల్లి :** బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ భూములను నిరుపేదలకు కేటాయించాలని మాజీ సర్పంచ్ అనిత శనివారం సబ్ కలెక్టర్ మనోజ్‌కు వినతిపత్రం అందజేశారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల వెనకాల ఉన్న ప్రభుత్వ స్థలాన్ని కొంతమంది అక్రమంగా ఆక్రమించుకుంటున్నారని ఆమె తెలిపారు. భూములను సాధీనం చేసి, నిజమైన అర్హులైన పేదలకు ఇళ్ల నిర్మాణానికి కేటాయిస్తే మాత్రమే న్యాయం జరుగుతుందని అనిత పేర్కొన్నారు. బెల్లంపల్లి పరిసరాల్లో భూములపై జరుగుతున్న కబ్జాలను అధికారులు పరిశీలించి, తక్షణ చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

# పొలిశెట్టిగూడెంలో దిగుమతిశాఖ అధ్యక్షులు వద్దే వెంకటేశ్వర్లుకు ఘన స్వాగతం







### తొలిసారిగా సొంతఊరు పొలిశెట్టిగూడెం వస్తున్న వెంకటేశ్వర్లకు గ్రామ ప్రజలు బాంబులతో ఘన స్వాగతం

**అక్షర విజేత ఖమ్మం :-** చాంబర్ ఆఫ్ కామర్స్ 2025 ఎన్నికల్లో ఖమ్మం రూరల్ మండలం, పొలిశెట్టిగూడెం గ్రామస్తుడు వద్దే వెంకటేశ్వర్లు దిగుమతి శాఖ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. శనివారం విజయం సాధించి సొంత గ్రామమైన పొలిశెట్టిగూడెంకు వద్దే వెంకటేశ్వర్లు వస్తున్న సందర్భంగా మొదటిగా గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ పెద్దలు, ప్రజలు బాంబుల మోతలతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఖమ్మం రూరల్ ఎస్సై వద్దే వెంకటేశ్వర్లుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వద్దే వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... తాను మారుమూల గ్రామమైన పొలిశెట్టిగూడెంలో జన్మించినప్పటికీ ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో ఒక మార్కర్ గా, మార్కెట్లో దిగుమతిశాఖ, ఎగుమతిశాఖలకు గుమస్తాగా, ఒక కమిషన్ ఏజెంట్ గా అంచెలంచెలుగా ఎదుగుతూ వ్యాపార పరంగా ఒక నెంబర్ వన్ బ్రాండ్ గా ఎదగగలిగానన్నారు. గ్రామ పెద్దల సహకారంతో గ్రామంలో రామాలయ నిర్మాణం, స్మశానవాటిక ఏర్పాటు, పాఠశాల అభివృద్ధి, పలు సేవా కార్యక్రమాలకు తన వంతు సహకారాన్ని అందించానని, అదేవిధంగా ఈ గ్రామానికి తన సహకారం ఎప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో మోడల్ మార్కెట్ గా రూపుదిద్దుకుంటున్న సందర్భంగా రైతులకు మేలు జరిగే విధంగా కృషి చేస్తానన్నారు. చాంబర్ ఆఫ్ కామర్స్ లో తనకంటూ ఒక ప్రత్యేకతను సంపాదించానని గ్రామ రైతుల పంటలకు నష్టం జరగకుండా చూస్తానన్నారు. రానున్న మోడల్ మార్కెట్లో రైతులకు గిట్టుబాటు ధర, సకాలంలో చెల్లింపు, ప్రత్యేక విశ్రాంతి భవనం, తగిన గుర్తింపు ఉండే విధంగా కృషి చేస్తానన్నారు. రైతులు దళారుల బారిన పడకుండా తన సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు ప్రజలు రైతులు వద్దే వెంకటేశ్వర్లను శాలువులతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ దిగుమతిశాఖ ప్రధాన కార్యదర్శి యర్ర అప్పారావు, ఈసీ మెంబర్లు కందిబండ నరసింహారావు, బండి సతీష్, మల్లెల అప్పారావు, జుట్టుకొండ చైతన్య, రాయపూడి రవి, సిరికొండ వెంకటేశ్వర్లు, సాదే శంకర్, జంగిలి రమణ, సారిక పాపారావు, రాయల శ్రీనివాసరావు, ఏ.ఆర్.కె మధు, సెంట్రల్ ఈసీ నెంబర్లు పొట్ల రామనాథం, వంగవీటి హరీష్, మాటేటి కిరణ్, గిరి 786 లతోపాటు చెరుకు రవి, కొమ్ముగిరి రమేష్, అల్లి సాబు, మామిడాల వెంకటేష్, మాసారపు శ్రీను, మాసారపు సత్యనారాయణ, వద్దే రామయ్య, వద్దే కొండయ్య, భూక్య సంతు, కళ్యాణపు రామారావు, అల్లెం సత్యంరెడ్డి, శివ, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలే తొలి ప్రాధాన్యం

### మహిళా భద్రతకు ప్రత్యేక చర్యలు

### జిల్లా నూతన ఎస్పీగా స్నేహ మెహ్రా








**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** హైదరాబాద్ సౌత్ జోన్ డీసీపీగా సమర్థవంతంగా విధులు నిర్వహించిన స్నేహ మెహ్రా శనివారం జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలను స్వీకరించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఆమెకు సీనియర్ అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం చార్జ్ తీసుకున్న సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లాలోని శాంతి భద్రతల పరిస్థితులను, గత చరిత్రను క్షుణ్ణంగా పరిశీలిస్తామని, అందుకు అనుగుణంగానే పోలీసు విధానాలలో (పోలిసింగ్ లో) అవసరమైన మార్పులు తీసుకురావడం జరుగుతుందని తెలియజేశారు. నేర నియంత్రణ (క్రైమ్ కంట్రోల్) తన ప్రధాన లక్ష్యమని, జిల్లాలో నేరాల సంఖ్యను గణనీయంగా తగ్గించడానికి ప్రత్యేక దృష్టి సారిస్తామని స్పష్టం చేశారు. ముఖ్యంగా, ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని స్థానిక సమస్యలను తెలుసుకుని, వాటి నివారణకు తగిన చర్యలు తీసుకుంటామని, తద్వారా ప్రజలు మరింత ప్రశాంతంగా, భద్రతగా ఉండే వాతావరణాన్ని కల్పిస్తామని హామీ ఇచ్చారు. దొంగతనాలు, చైన్ స్నాచింగ్‌లు, ఇటీవల పెరుగుతున్న సైబర్ నేరాల గురించి ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. మహిళలు, పిల్లల భద్రతకు, రక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తామని, సిబ్బంది సంక్షేమానికి కూడా తగిన చర్యలు తీసుకుంటూ, జిల్లా పోలీసు వ్యవస్థను మరింత పటిష్టం చేస్తానని నూతన ఎస్పీ స్నేహ మెహ్రా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి రాములు నాయక్, డి సి ఆర్ బి డిఎస్పి జానయ్య, డిటిసి డిఎస్పి శ్రీనివాసులు, తాండూర్ డిఎస్పి ఎన్ యాదయ్య, వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, పరిగి డిఎస్పి శ్రీనివాస్, ఏ ఆర్ డి ఎస్ పి వీరేష్, జిల్లాలోని ఇన్స్పెక్టర్లు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు, ఆర్ఐ లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రహదారులతోనే అభివృద్ధి









### రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

### రఘునాథపాలెం మండలం శివాయిగూడెం నుంచి మంచుకొండ వరకు బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల.

**అక్షర విజేత ఖమ్మం :** రహదారులతోనే అభివృద్ధి వేగంగా జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం రఘునాథపాలెం మండలం శివాయిగూడెం గ్రామంలో మంచుకొండ నుండి శివాయిగూడెం వరకు రు. 3.70 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు మంత్రివర్యులు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం తరపున పుట్టింటి సారే మాదిరి ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలకు ఇంటింటికి వెళ్లి, చీర అందజేయాలని అన్నారు. పండుగలా గ్రామాల్లో చీరలు పంపిణీకార్యక్రమంచేపట్టాలన్నారు. ప్రతి గ్రామంలో మౌళిక సదుపాయాలు కల్పన ప్రభుత్వం బాధ్యత అని మంత్రి తెలిపారు. ప్రతి ఇల్లు శుభ్రంగా ఉన్నట్లే ప్రతి ఊరు శుభ్రంగా ఉండాలని అన్నారు. ఊరు శుభ్రంగా ఉంటేనే ప్రజారోగ్యం బాగుంటుందని మంత్రి తెలిపారు. చీడ పీడలు లేకుండా, కోతుల బెడద లేకుండా పామాయిల్ సాగు చేపట్టాలని మంత్రి అన్నారు. పామాయిల్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం ప్రోత్సాహం ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, మిషన్ భగీరథ ఇ ఇ లు పుష్పలత, వాణిశ్రీ, ఎలక్ట్రిసిటీ డిఇ రామారావు, మండల తహసీల్దార్ శ్వేత, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన కార్మిక నిబంధనలకు కేంద్రం ఆమోదం

### కార్మిక సంఘాల తీవ్ర ఆక్షేపణ



**అక్షర విజేత బెల్లంపల్లి :** కేంద్ర ప్రభుత్వం నాలుగు కార్మిక నిబంధనలకు ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయంతో దేశవ్యాప్తంగా కోట్లాది కార్మిక కుటుంబాల హక్కులు, భద్రత దెబ్బతినే ప్రమాదం ఉందని కార్మిక సంఘాలు తీవ్రంగా ఖండించాయి. ప్రస్తుతం అమల్లో ఉన్న 29 కార్మిక చట్టాల ద్వారా లభిస్తున్న కనీస సౌకర్యాలు కూడా తగ్గిపోతాయని నాయకులు తెలిపారు. ఈ నిబంధనలు పరిశ్రమలు, పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉండగా, కార్మిక వర్గానికి భారంగా మారనున్నాయని పేర్కొన్నారు. గత కొన్నేళ్లుగా దేశవ్యాప్తంగా జరిగిన సమ్మెల్లో సింగరేణి గని కార్మికులు కూడా పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. కొత్త నిబంధనలు గని కార్మికులపై మరింత భారాన్ని మోపే అవకాశముందని సంఘాలు పేర్కొన్నాయి. కార్మిక విరుద్ధ ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే వరకు సంఘటిత పోరాటాలను కొనసాగించాలని కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో టి.మణి రామ్ సింగ్, ఎండి. చాంద్ పాషా, ఏ. మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పామైండ్స్‌లో కందర్పల్లి విద్యార్థులు రోబోటిక్ కార్ల తయారీలో మెళకువలు



**అక్షర విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మున్సిపాలిటీలోని కందర్పల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు సాంకేతికతలో తమ ప్రతిభను చాటుకున్నారు. విద్యార్థులకు రోబోటిక్స్‌పై అవగాహన కల్పించేందుకు ప్రొమైండ్స్ కార్యాలయంలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సెషన్‌లో పాల్గొన్న చిన్నారులు వివిధ రకాల కిట్లను ఉపయోగించి రెండు విభిన్న రోబోటిక్ కార్లను విజయవంతంగా తయారు చేశారు. వాటిలో ఒకటి రిమోట్ కంట్రోల్ ద్వారా నడిచే కారు కాగా, మరొకటి ప్రోగ్రామింగ్ ఆధారంగా పనిచేసే ఆటోమేటిక్ కారు. విద్యార్థులు తమ ఉపాధ్యాయులు, మెంటార్ల పర్యవేక్షణలో రోబోల భాగాలను అమర్చారు, వాటిని నడిపి చూసి ఉత్సాహపడ్డారు. ఈ రకమైన ప్రాక్టికల్ లెర్నింగ్ ద్వారా విద్యార్థుల్లో సైన్స్, టెక్నాలజీ రంగాలపై ఆసక్తి పెరిగిందని నిర్వాహకులు తెలిపారు.

# గ్రామస్తులు ఆశీర్వదిస్తే తప్పకుండా సర్పంచి అభ్యర్థి గా పోటీ చేస్తా!

### సీనియర్ నాయకులు చిట్టి బోయిన మహేందర్ యాదవ్!!



**అక్షర విజేత ,శివంపేట :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీలకతీతంగా గుండ్లపల్లి గ్రామపంచాయతీ ప్రజల ఆశీర్వాదంతో తప్పకుండా సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తానని మెదక్ జిల్లా శివ్వంపేట మండలం గుండ్లపల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు చిట్టబోయిన మహేందర్ యాదవ్, శుక్రవారం నాడు శివ్వంపేటలో విలేకరులతో మాట్లాడుతూ అన్నారు. ప్రతి నిత్యం ప్రజలతో కలిసి ఉంటూ సేవలందిస్తున్నారని ఆయన గుర్తు చేశారు. గ్రామస్తుల సహకారం తనకు తప్పకుండా ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అన్ని పార్టీల నాయకుల సహకారం కూడా తనకు ఉందని వారి అండదండలతోనే సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధిస్తానని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గుండ్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఎటువంటి కార్యక్రమం నిర్వహించిన తన వంతు సహకారం అందిస్తానని మహేందర్ యాదవ్, అన్నారు. చాలా సంవత్సరాలుగా రాజకీయాల్లో ఉంటూ ప్రజలకు సేవలు అందిస్తున్నానని ఆయన అంటున్నారు. గుండ్లపల్లి గ్రామపంచాయతీ అభివృద్ధి లక్ష్యంగా సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని మహేందర్ యాదవ్, అంటున్నారు.

# బొంత శ్రీనివాస్ రెడ్డి స్ఫూర్తితో పాలకుల అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి




**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** డివైఎఫ్ఐ ఉమ్మడి నల్లగొండ జిల్లా నాయకులు, తాడువాయి సింగిల్ విండో మాజీ చైర్మన్ మునగాల మండలం నరసింహుల గూడెం గ్రామానికి చెందిన బొంత శ్రీనివాస్ రెడ్డి స్ఫూర్తితో పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో బొంత శ్రీనివాస్ రెడ్డి 18వ వర్ధంతిని సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొంత శ్రీనివాస్ రెడ్డి డివైఎఫ్ఐ కోదాడ డివిజన్ అధ్యక్షుడిగా, మునగాల మండలం తాడువాయి గ్రామ సింగిల్ విండో చైర్మన్ గా పనిచేస్తూ నిరుద్యోగ యువతీ, యువకులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఈ ప్రాంతంలో సమరశీల పోరాటాలు నిర్వహిస్తూ ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తున్న బొంత శ్రీనివాస్ రెడ్డిని కసాయి కాంగ్రెస్ గుండాలు అతి దారుణంగా హత్య చేశాయని అన్నారు. హత్యల ద్వారా ప్రజా ఉద్యమాలను, ప్రజా పోరాటాలను ఆపలేరని అన్నారు. కమ్యూనిస్టులపై దాడులకు పాల్పడిన ఏ ప్రభుత్వము బ్రతికి బట్ట కట్ట లేదన్నారు. కమ్యూనిస్టుల ద్వారానే ప్రజా సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. పేదలకు కూలి పెరిగిన, రైతులకు గిట్టుబాటు ధర వచ్చిన, కార్మికులకు వేతనాలు పెరిగిన, దళితులకు ఆత్మగౌరవం వచ్చిందన్న, వృత్తిదారులకు హక్కులు వచ్చాయంటే అది ఎర్ర జెండా ద్వారానే సాధ్యమైందన్నారు. కష్టజీవుల హక్కుల కోసం కడవరకు పనిచేసేది కమ్యూనిస్టులేనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలుకు మరో పోరాటాన్ని నిర్మిస్తామని అన్నారు. నేటి యువత బొంత శ్రీనివాస్ రెడ్డి జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, కోట గోపి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వేల్పుల వెంకన్న, జె. నరసింహారావు, ధనియాకుల శ్రీకాంత్, మేకన బోయిన శేఖర్, నాయకులు పంతంగి గోపయ్య పాల్గొన్నారు.

# యాదవ సభను విజయవంతం చెయ్యాలి



**అక్షర విజేత మరిపెడ :** నవంబర్ 30 ఆదివారం న మరిపెడ మండల యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న మరిపెడ మండల యాదవ కుటుంభ సభను విజయవంతం చెయ్యాలని మరిపెడ మండల యాదవ సంఘం సభ్యులు అన్నారు . మరిపెడ మండల కేంద్రంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో శనివారం నిర్వహించుకున్న యాదవ సన్నాహక సమావేశం లో వారు మాట్లాడుతూ అనేక సామజిక వర్గాల వారు తమ తమ కుల సంఘాలను ఏర్పాటు చేసుకొని సామజికంగా రాజయకియ పరంగా పలు వ్యపారలల్లో అనేక రకాలుగా వారు ఏర్పాటు చేసుకున్న సంఘాలతో బలంగా ఏర్పడి వారి యొక్క హక్కుల సాధనకు కృషి చేస్తున్నారని యాదవ సామజిక వర్గంలో ఎటువంటి ఐక్యత లేక పోవడం తో యాదవులకు ఎక్కడ గుర్తింపు లేకుండా పోతుందాని ప్రతి గ్రామంలో పార్టి లలో ప్రతి ఒక్కదానిలో ఎదో ఒక దానిలో తప్పకుండా యాదవ పాత్ర వుంటుందాని గుర్తింపు మాత్రం వుండదాని ఈ రోజుల్లో గుర్తింపు వుండి బలంగా ఎవ్వరు ఐతే వుంటారో వారికే ప్రాదాన్యత వుంటుంది అని అందుకే మన యాదవ కుటుంభం బలంగా ఏర్పడాలని మనం ఎవ్వరికి తెలియని వారము కాము అని మన చరిత్ర తెలియని వ్యక్తి లేరని సామజిక కులాలలో మన యాదవ కులం అగ్రగామిగా వున్నా చరిత్ర వుందని ఇప్పుడు మనలో ఐకమత్యం లేక ఎక్కడ ఎవ్వరిని ఆశించకుండా ఎవ్వరిపనిలో వారు వుంటూ మనలో మనం పట్టించుకోకుండా వున్నాము కాబట్టే గుర్తింపు కోల్పోయామని ఇప్పటి నుండి మన గుర్తింపు,హక్కులకులను మనం సాదించుకోవాలని దానికోసం ప్రతి ఒక్కరు శ్రద్ద వహించి శక్తి గా ఏర్పడటానికి ఏకం కావాలని రాబోవు గ్రామ సర్పంచి ఎన్నికలు కూడా వస్తున్నాయని మనకు అవకాశం వున్నా దగ్గర వినియోగంచుకునే ప్రణాళికలు చేసుకోవాలని మనం ఎలాంటి ప్రయత్నాలు చెయ్యాలన్న మనకు ఒక గుర్తింపు ఉంటేనే మనకు అవకాశాలు వస్తాయని గమనించాలని అన్నారు .అవకాశం మనమే సృష్టించు కోవాలని దానికి మన యాదవులు చెయ్యవలసిన ఒకే ఒక్క ఆయుధం ఐక్యమత్యం అని దానికోసం మనం పునాది వేసే కార్యక్రమానికి అందరు కృషి చేసి అన్ని గ్రామాలనుండి ప్రతి ఒక్కరు పాల్గొని విజయ వంతం చెయ్యాలని సభ స్థలం రెండు రోజుల ముందు అందరికి తెలియ జేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మరిపెడ మండల యాదవ సంఘం సభ్యులు పలువురు పాల్గొన్నారు .

## రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాంమార్కుఫెడ్ మొక్కజొన్నలను

ఆరబోసిన మొక్కజొన్న గింజలను,

కొనుగోళ్ళను పరిశీలన.

ఉచితంగా రైతులకు గోనెసంచులు

చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకటరెడ్డి





**అక్షర విజేత, చేవెళ్ల :** చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలో రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకటరెడ్డి స్పష్టం చేశారు. పిఎసిఎస్ ఆధ్వర్యంలో మార్కుఫెడ్ మొక్కజొన్నలను కొనుగోలు చేస్తున్నారు. శనివారం చేవెళ్ల మార్కెట్ యార్డులో రైతులు ఆరబోసిన మొక్కజొన్న గింజలను, కొనుగోళ్ళను పరిశీలించారు. రైతులతో ముచ్చటించారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమం, అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కృతనిచ్చేయంతో పనిచేస్తుందన్నారు. మొక్కజొన్న క్వింటాలుకు రూ. 2400 మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేస్తున్నట్లు చెప్పారు. తేమశాతం 12 లోపు, ఒక ఎకరా 25 క్వింటాళ్ల వరకు, అలా ఎన్ని ఎకరాలు ఉంటే అన్ని 25 క్వింటాళ్ల మొక్కజొన్నలను తీసుకుంటామన్నారు. వారం రోజుల్లో రైతుల బ్యాంకు ఖాతాలో నగదును జమ చేస్తామన్నారు. ఇప్పటికే 1000 క్వింటాళ్ల వరకు మొక్క జొన్నలను కొనుగోలు చేసినట్లు తెలిపారు. రైతులకు గోనెసంచులు ఉచితంగా ఇస్తున్నామని వెల్లడించారు.. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ కార్యదర్శి వెంకటయ్య, సిబ్బంది కృష్ణమూర్తి, రమేష్ రైతులు తదితరులున్నారు.

# నూతన మట్టి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్





**అక్షర విజేత, దేవరకొండ :** దేవరకొండలో ఆర్ అండ్ ఆర్ గెస్ట్ హౌస్ నుండి మేకలబండ మార్గంలో కొత్త మట్టి రోడ్ నిర్మాణానికి భూమిపూజ పది లక్షల రూపాయల వ్యయంతో మూడు కిలోమీటర్ల రహదారి నిర్మాణానికి శ్రీకారం ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ చేతుల మీదుగా ప్రారంభం దేవరకొండ పట్టణ అభివృద్ధి దిశగా మరో కీలక అడుగు పడింది. పట్టణంలోని ఆర్ అండ్ ఆర్ గెస్ట్ హౌస్ నుండి మేకలబండ వరకు మూడు కిలోమీటర్ల పొడవుతో నూతన మట్టి రోడ్డు నిర్మాణ పనులకు నేడు దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్ భూమిపూజ చేసి పనులకు అధికారికంగా శ్రీకారం చుట్టారు. మొత్తం రూ.10 లక్షల వ్యయంతో ఈ రహదారి నిర్మాణం చేపట్టనున్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవరకొండ పట్టణంలో ప్రతి ప్రాంతం సమానంగా అభివృద్ధి చెందాలి అన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని. మేకలబండ ప్రాంతంలో ఉన్న రైతులకు ఎన్నో రోజుల నుంచి ఉన్న రోడ్ సమస్యను గుర్తించి ఈ రోడ్డు నిర్మాణాన్ని వేగంగా ప్రారంభించాం అని తెలిపారు ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే రైతులకు రవాణా సౌకర్యాలు మెరుగుపడడంతో పాటు, ప్రయాణం మరింత సులభతరమవుతుందని తెలిపారు భవిష్యత్తులో ఈ మట్టిరోడ్డును సీసీ రోడ్డుగా మెరుగుపరిచే దిశగా కూడా చర్యలు తీసుకుంటామని తెలిపారు కార్యక్రమంలో పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, శ్రీశైలం దేవస్థాన బోర్డు సభ్యులు చిలువేరు కాశీనాథ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శిరందాసు లక్ష్మమ్మ కృష్ణయ్య, పట్టణ మాజీ సర్పంచ్ పున్న వెంకటేష్, గాజుల ఆంజనేయులు, వనం జగదీష్, పద్మశాలి సంఘ సభ్యులు మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు

## ఎంత ఉన్నత స్థాయికి ఎదిగిన- సేవాభావం కలిగిఉన్నవారికే నిజమైన గుర్తింపు



ఎంత ఉన్నత స్థాయికి ఎదిగిన- సేవాభావం కలిగిఉన్నవారికే నిజమైన గుర్తింపు

అదనపు ఎస్పీ మహేందర్






**అక్షరవిజేత,పాపన్నపేట :** ఎంత ఉన్నత స్థాయికి ఎదిగిన సేవాభావం ఉన్నవారికే నిజమైన గుర్తింపు లభిస్తుందని మెదక్ జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ అన్నారు. విద్యార్థులలో సామాజిక బాధ్యత, వ్యక్తిత్వ వికాసం, సేవ పట్ల అంకిత భావాన్ని పెంపొందించుకోవడానికి నిర్వహించబడే ఒక ప్రత్యేక కార్యక్రమం ఎన్ఎస్ఎస్ శిబిరం అని పేర్కొన్నారు. ఈ శిబిరాలు శుభ్రత, పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్య అవగాహన, అక్షరాస్యత సమాజాభివృద్ధి వంటి కార్యకర్తలపై దృష్టి పెట్టడం అభినందనీయం అన్నారు. పాపన్నపేట మండలం మల్లంపేటలో శనివారం జరిగిన జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం ముగింపు సమావేశంలో ఆయన పాల్గొని వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడుతూ శిబిరానికి ముందు, శిబిరం తర్వాత మీలోని ప్రవర్తన మారిందని తాను భావిస్తున్నానన్నారు. మీరు ఉన్నత స్థాయికి వెళ్ళినా సేవా లక్షణం కలిగినప్పుడే జీవితంలో తృప్తి పొందగలమన్నారు. ఈ క్యాంపు వాలంటీర్ల పరివర్తనను, క్రమశిక్షణను, అంకిత భావాన్ని పెంపొందింపజేస్తాయని తెలిపారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి మాధవి మాట్లాడుతూ క్యాంపు ప్రారంభం నుండే వాలంటీర్లు గ్రామ సర్వే, శ్రమదానం, సాంస్కృతిక కార్యక్రమాలు, ఆరోగ్య శిబిరం, అనేక అవగాహన కార్యకలాపాల ద్వారా ఈ క్యాంపును అద్భుతంగా ముగించారన్నారు. ఇక్కడ నేర్చుకున్న అంశాలు మీ భవిష్యత్తులోఉపయోగపడతా యన్నారు. మల్లంపేటలో మార్పుకు నాంది పలికారు- ప్రశాంత్ రెడ్డి ఈ వారం రోజుల పాటు ఎన్ ఎస్ ఎస్ క్యాంప్ లో చేసిన కార్యక్రమాల ద్వారా ప్రజలను పరిశుభ్రత వైపు, విజ్ఞానం వైపు, ఆరోగ్యం వైపు ఆలోచింపజేసి, మూఢనమ్మకాలపై అవగాహన కల్పించడం అభినందనీయమని సీనియర్ కాంగ్రెస్ నాయకులు పుల్లన్నగారి ప్రశాంత్ రెడ్డి అన్నారు. సేవకు గాను మల్లంపేట గ్రామాన్ని ఎంచుకున్నందుకు ఎన్ ఎస్ ఎస్ బృందానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు అందరికీ ఏఎస్పీ, డిఐఈఓ లు సర్టిఫికెట్ లు అందజేశారు. ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జూలకంటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వారం రోజులపాటు కార్యక్రమాలు విజయవంతంగా జరిగాయి. తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నర్సింలు, అధ్యాపకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి కన్యక పరమేశ్వరి ఆలయ భూమి పూజ



**అక్షరవిజేత,గాంధారి :** కామారెడ్డి జిల్లా గాంధారి గ్రామం లోని నారాయణ గిరి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ భూమి పూజ ఘనంగా నిర్వహించినారు ఆర్యవైశ్య సంఘ వాసవి సేవా సమితి సభ్యులు శ్రీశ్రీ వామనాశ్రమ వైశ్య కుల గురువు వారణాసి మహా స్వామీజీ చేతుల మీదుగా ఘనంగా నిర్వహించారు ఇందూర్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, కామారెడ్డి గాయత్రి ఆయిల్ నూకల ఉదయ్ పాల్గొన్నారు మరియు గాంధారి మండల ప్రజలు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు కార్యక్రమం లో బెజుగం సంతోష్ బొంపల్లి రాజులు తాటి విశ్వేశ్వర్ తాటి మధుసూదన్,పతి శ్రీధర్, కొక్కొండ మహేష్, సోమశేఖర్ , కొత్తరవి తోట, పత్తి లక్ష్మీకాంత్ తాటి దినేష్ కుమార్ తదితరులు సంఘ సభ్యులు పాల్గొన్నారు

## కొమరం భీమ్ జిల్లా నూతన ఎస్పీగా నీతికా పంత్ ఐపీఎస్ బాధ్యతల స్వీకరణ




**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా నూతన ఎస్పీ నీతికా పంత్ శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ముందుగా పోలీస్ వందనం స్వీకరించి అనంతరం ఎస్పీగా బాధ్యతలు స్వీకరించారు సిబ్బంది ఘన స్వాగతం పలుకుతూ పుష్పగుచ్చాలో అందజేశారు ఎస్పీ నికిత పంత్ సేవలు వివరాలు గతంలో సంగారెడ్డి ఎఎస్పీగా మేడ్చల్ డిసిపి గా హైదరాబాద్ టాస్క్ ఫోర్స్ డిసిపి గా ఆదిలాబాద్ బెటాలియన్ కమాండెంట్ గా విధులు నిర్వహించిన ప్రస్తుతం కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టారు ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ పూర్తిగా కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు సామాన్య ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి వారి సమస్యలను చట్టపరంగా పరిష్కరించడం పోలీసుల ప్రధాన లక్ష్యం అన్నారు నిశిదిత మత్తు పదార్థాలు అక్రమ కార్యకలాపాలు అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని చరించారు బాలికలు మహిళల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని అన్నారు సామాజిక మాధ్యమాలను వేదికగా చేసుకొని వ్యక్తిగత మతపరమైన దూషణలు చేయడం తప్పుడు ప్రచారం చేయడం విద్వేషపూరిత వ్యాఖ్యలు చేయడం వంటి చర్యలపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు జిల్లాలో శాంతిభద్రతలు దెబ్బతినేలా ప్రవర్తించే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని ఎస్పీ నితికా పంత్ వెల్లడించారు

## మరిపెడ నూతన ఎస్సైని కలిసిన మరిపెడ యాదవ్ సంఘం నాయకులు



**అక్షర విజేత మరిపెడ :** మరిపెడ నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన వీరభద్ర రావు యాదవ్ ను మరిపెడ యాదవ్ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా ఎస్సై వీరభద్ర రావు యాదవ్ మాట్లాడుతూ యాదవులు కల్మషం లేని వారని ఇతరులకు సహాయం చేసే గుణం కలిగి ఉంటారని మాట ఇచ్చి తప్పరని నమ్మకాని మారుపేరు గా చరిత్రలు వున్నాయని కాల క్రమేనా గుర్తింపుకు నోచుకోవడం లేదని అది యాదవ్ సోదరులు గమనించి అందరు కలిసి కట్టుగా వుండి పూర్వ వైభవం వచ్చేలా అందరు కలిసి వునడాలని యాదవ్ యువకులు అన్ని ప్రైవేటు ప్రభుత్వ రంగాల్లో రాణించి పేరు ప్రక్యాతలు సాదించుకోవాలని అన్నారు.పార్టీ లకతీతంగా న్యాయబద్ధంగా పనిచేయాలని యాదవ్ సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా , మరిపెడ మండల యాదవ సంఘ నాయకులూ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతకు కష్టపడుతున్న పారిశుధ్య కార్మికులకు అండగా ఉంటా

సత్యసాయి స్ఫూర్తితో పారిశుధ్య కార్మికులకు అండగా నిలిచిన ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాజీ డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణ రెడ్డి



**అక్షర విజేత, చేవెళ్ల :** చేవెళ్ల మండలం కౌకుంట్ల గ్రామంలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా జయంతిని పురస్కరించుకుని, కౌకుంట్ల గ్రామంలో స్థానిక నాయకులు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాజీ డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాన్ని నిత్యం పరిశుభ్రంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తున్న పారిశుధ్య కార్మికులకు, బెడ్ షీట్లను (దుప్పట్లను) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కృష్ణ రెడ్డి మాట్లాడుతూ.మానవ సేవయే మాధవ సేవ అన్న సత్యసాయి బాబా సూక్తిని స్ఫూర్తిగా తీసుకుని ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. గ్రామ ఆరోగ్యానికి, పరిశుభ్రతకు కష్టపడుతున్న పారిశుధ్య కార్మికులకు అండగా ఉండటం మన బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ నాయకులు గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కరాచీ బేకరీ యజమాని ఎవరు పాకిస్తాన్‌తో సంబంధం ఏంటి




భారతదేశం - పాకిస్తాన్ విభజన విషాదాన్ని ఎదుర్కొంటున్నప్పుడు ఖాన్‌చంద్ రామ్నాని తన నలుగురు కుమారులతో కలిసి పాకిస్తాన్‌లోని సింధ్ నుండి హైదరాబాద్‌కు వచ్చారు. అతనికి సింధ్‌లో ఆహారం, బేకరీ వ్యాపారం ఉండేది. భారతదేశానికి వచ్చేటప్పుడు అతను కరాచీ నగరం.. పాకిస్తాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితి మొత్తం ప్రపంచంలో కలకలం సృష్టించింది. ఈ ఉద్రిక్తత వేడి హైదరాబాద్‌లోని శంషాబాద్‌లో ఉన్న కరాచీ బేకరీకి కూడా చేరింది. పాక్- భారత్ మధ్య యుద్ధం నేపథ్యంలో నిరసనకారులు బేకరీ పేరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే బేకరీ పేరు మార్చుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. కరాచీ బేకరీ నిరసనలను ఎదుర్కోవడం ఇదే మొదటిసారి కాదు. అంతకుముందు 2019లో పుల్వామా దాడి సమయంలో ఈ బేకరీ కూడా ధ్వంసమైంది. ఇంతకీ కరాచీ బేకరీ పేరు మీద ఎందుకు గొడవ జరుగుతోంది? దానికి పాకిస్తాన్ తో ఏదైనా సంబంధం ఉందా? దాని యజమాని ఎవరు? పూర్తి వివరాలు తెలుసుకుందాం.

**విభజన ద్వారా బేకరీ పునాది:**

1947 విభజన సమయంలో భారతదేశం పాకిస్తాన్ విభజన విషాదాన్ని ఎదుర్కొంటున్నప్పుడు ఖాన్‌చంద్ రామ్నాని తన నలుగురు కుమారులతో కలిసి పాకిస్తాన్‌లోని సింధ్ నుండి హైదరాబాద్‌కు వచ్చారు. అతనికి సింధ్‌లో ఆహారం, బేకరీ వ్యాపారం ఉండేది. భారతదేశానికి వచ్చేటప్పుడు అతను కరాచీ నగరం జ్ఞాపకాలను, కొన్ని ప్రత్యేక వంటకాలను తనతో తీసుకువచ్చాడు. ఈ జ్ఞాపకాలకు గౌరవసూచకంగా అతను హైదరాబాద్‌లోని తన దుకాణానికి 'కరాచీ బేకరీ' అని పేరు పెట్టాడు. 1953లో ఖాన్‌చంద్ హైదరాబాద్‌లోని మొజంజాహీ మార్కెట్‌లో కరాచీ బేకరీకి పునాది వేశారు. ఈ బేకరీ పేరు పాకిస్తాన్‌లోని కరాచీ నగరం నుండి ప్రేరణ పొందింది. కానీ దీనిని ఒక భారతీయ కుటుంబం నిర్వహిస్తోంది.

**వ్యాపారం విస్తరణ:**

ఈ సింధీ వ్యాపారవేత్త ఖాన్‌చంద్ రామ్నాని 1960లలో క్రమంగా తన వ్యాపారాన్ని విస్తరించాడు. అతను చేతితో తయారు చేసిన స్వీట్స్, ఉస్మానియా బిస్కెట్లను అమ్మడం ప్రారంభించాడు. ఇది హైదరాబాద్ ప్రజలకు ఇష్టమైనవిగా మారాయి. ప్రారంభంలో అతను టోకు వ్యాపారుల నుండి బేకరీ ఉత్పత్తులను కొనుగోలు చేసి అమ్మేవాడు. కానీ తరువాత అతను తన సొంత ఉత్పత్తులను తయారు చేయడం ప్రారంభించాడు. 2007లో రామ్నాని కుటుంబం నగరంలోని సంపన్న ప్రాంతమైన బంజారా హిల్స్‌లో రెండవ శాఖను ప్రారంభించింది. తరువాత ఖాన్‌చంద్ కుమారుడు లేఖరాజ్, రామ్నాని కుటుంబంలోని ఇతర సభ్యులు ఈ బేకరీ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్తున్నట్లు కనిపించారు. ప్రస్తుతం బేకరీ యజమానులు రాజేష్, హరీష్ రామ్నాని.

**అనేక నగరాల్లో అవుట్‌లెట్‌లు:**

కరాచీ బేకరీకి ఢిల్లీ, బెంగళూరు, చెన్నై సహా అనేక నగరాల్లో శాఖలు ఉన్నాయి. మీడియా నివేదికల ప్రకారం, దీనికి హైదరాబాద్‌లోనే 24 అవుట్‌లెట్‌లు ఉన్నాయి. ఈ బేకరీలోని పండ్లు, ఉస్మానియా బిస్కెట్లు అత్యంత ప్రసిద్ధి చెందాయి. దీని ఉత్పత్తులు , కెనడా, , ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, సింగపూర్, గల్ఫ్ దేశాలతో సహా 20 కి పైగా దేశాలలో కూడా అమ్ముడవుతున్నాయి.

# చాలా రోజుల తర్వాత ఓ అద్భుతం మిస్సైళ్లలా దూసుకెళ్లిన స్టాక్ మార్కెట్ సూచీలు



చాలారోజుల తర్వాత ఓ అద్భుతం.. కొన్నాళ్లపాటు పడడం తప్పు.. పైపైకి దూసుకొచ్చిన సందర్భాలు చాలా తక్కువ.. అలాంటిది ఇవాళ స్టాక్ మార్కెట్ ఊహించని స్థాయిలో ఆకాశంలోకి దూసుకెళ్లింది.. స్టాక్ మార్కెట్ సూచీలు మిస్సైళ్లలా దూసుకెళ్లాయి. 2024 డిసెంబర్ 16 తర్వాత బెంచ్ మార్క్ సూచీలను చేర చాలారోజుల తర్వాత ఓ అద్భుతం.. కొన్నాళ్లపాటు పడడం తప్పు.. పైపైకి దూసుకొచ్చిన సందర్భాలు చాలా తక్కువ.. అలాంటిది ఇవాళ స్టాక్ మార్కెట్ ఊహించని స్థాయిలో ఆకాశంలోకి దూసుకెళ్లింది.. స్టాక్ మార్కెట్ సూచీలు మిస్సైళ్లలా దూసుకెళ్లాయి. ఇవాళ స్టాక్ మార్కెట్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 2వేల 9వందల 75 పాయింట్లు పెరిగి 82వేల 429 పాయింట్ల దగ్గర ఆగింది. ఇటు నిఫ్టీ చూస్తే కనివినీ ఎరగని రేంజ్‌లో 9వందల 16 పాయింట్లు పెరిగి 24వేల 924 పాయింట్ల దగ్గర ఆగింది. మదుపర్ల సంపద ఇవాళ ఒక్కరోజే 16లక్షల కోట్లు పెరిగింది. 2024 డిసెంబర్ 16 తర్వాత బెంచ్ మార్క్ సూచీలను చేరువ అవ్వడం మళ్లీ ఇదే ఫస్ట్‌టైమ్. దీంతో ఇన్వెస్టర్లు ఆనందంలో మునిగిపోయారు.. మదుపర్లు లక్షల కోట్లు పోగొట్టుకున్నారని ఈ మధ్యకాలంలో తరచువిన్నాం. కానీ ఇవాళ ఒక్కరోజే ఇన్వెస్టర్ల సంపద 16లక్షల కోట్లు పెరిగి.. మొత్తం సంపద 4వందల 32లక్షల కోట్లకు చేరింది.

**అసలు ఈ బుల్ రన్ ఎందుకు కొనసాగింది అనేది విశ్లేషిస్తే.. నాలుగు అంశాలు కనిపిస్తున్నాయి.**

అమెరికా-చైనా టారిఫ్‌వార్‌కి బ్రేక్ పడడం

ఇండియా-పాక్ బోర్డర్ టెన్షన్స్ తగ్గడం.. కాల్పుల విరమణ ఒప్పందం..

ఫారిన్ ఇన్వెస్టర్లు మళ్లీ ఎంట్రీ ఇవ్వడం

షార్ట్ కవరింగ్ స్టార్ట్ అవ్వడం

అసలు ఇవాళ మార్కెట్ ఎందుకు దూసుకెళ్లింది?.. ఈ ఎగబాకడం కేవలం ఊరింపా.. కొనసాగుతుందా? ఇంతకీ ఇదే జోష్ కంటిన్యూ అవుతుందా. లేదంటే ఇవాళ ఒక్కరోజే మార్కెట్లు ఊరించాయా? అనేది చర్చనీయాంశంగా మారింది అయితే.. మరికొన్ని రోజులు ఆశజనకంగానే ఉంటుందని స్టాక్ మార్కెట్ నిపుణులు చెబుతున్నారు.

# క్రెడిట్ కార్డుపై గడువు తేదీ ఎందుకు ఉంటుంది అంటే ఏమిటి




గడువు తేదీ కారణంగా క్రెడిట్ కార్డ్ ఎప్పటికప్పుడు కొత్త భద్రతా లక్షణాలతో అప్‌డేట్ చేయబడుతుంది. దీనివల్ల హ్యాకర్లు కార్డు వివరాలను దొంగిలించడం కష్టమవుతుంది. మాగ్నెటిక్ స్ట్రిప్, చిప్ మొదలైన క్రెడిట్ కార్డు భౌతిక స్థితికి ఒక పరిమితి ఉంది. అందువల్ల కొన్ని.. డిజిటల్ విప్లవ యుగంలో క్రెడిట్ కార్డ్ అత్యంత ముఖ్యమైన చెల్లింపు సాధనాల్లో ఒకటిగా ఉద్భవించింది. అది ముఖ్యమైన బిల్లు చెల్లించడం అయినా లేదా షాపింగ్‌కు వెళ్లడం అయినా. కానీ మీ క్రెడిట్ కార్డులోని 15 లేదా 16 అంకెల సంఖ్య వాస్తవానికి ఏమిటో మీరు ఎప్పుడైనా ఆలోచించారా? ఇవి కేవలం యాదృచ్ఛిక సంఖ్యలు కాదు. దీనిలోని ప్రతి అంకె కొంత నిర్దిష్ట సమాచారాన్ని తెలియజేస్తుంది. అదేవిధంగా గడువు తేదీ, వాటి స్వంత ప్రత్యేక ప్రాముఖ్యతను కలిగి ఉన్నాయి.

**ఎయిర్‌టెల్ దిమ్మదిరిగే ప్లాన్.. రూ.399కే బ్రాడ్‌బాడ్, టీడీహెచ్ సేవలు!**

క్రెడిట్ కార్డుల సంఖ్యను ఎలా నిర్ణయిస్తారు?

క్రెడిట్ కార్డ్ నంబర్ మూడు భాగాలుగా విభజించారు. దీన్ని వివరంగా అర్థం చేసుకుందాం:

పాక్‌పై విధ్వంసం సృష్టించిన బ్రహ్మోస్ క్షిపణి ఖరీదు ఎంతో తెలుసా?

1. జారీచేసేవారి గుర్తింపు సంఖ్య

క్రెడిట్ కార్డ్ నంబర్‌లోని మొదటి 6 నుండి 8 అంకెలను (బ్యాంక్ గుర్తింపు సంఖ్య) అంటారు. ఇవి కార్డు జారీ చేసిన బ్యాంకు లేదా ఆర్థిక సంస్థను గుర్తిస్తాయి. దీని ద్వారా క్రెడిట్ కార్డ్ బ్యాంక్ లేదా ఏదైనా ఇతర బ్యాంకు జారీ చేసిందో లేదో సులభంగా తెలుసుకోవచ్చు.

2. ఖాతా సంఖ్య

తదుపరి అంకెలు కార్డుదారుడి ఖాతా ప్రత్యేక గుర్తింపు. ఈ భాగం లావాదేవీ సంబంధిత వ్యక్తి ఖాతా నుండి మాత్రమే జరుగుతుందని నిర్ధారిస్తుంది. భద్రతా పరంగా ఇది చాలా ముఖ్యమైన సంఖ్య అవుతుంది.

3. అంకెను తనిఖీ చేయండి:

చివరి అంకెను 'చెక్ డిజిట్' అంటారు. ఇది ప్రత్యేక గణిత అల్గోరిథంలను ఉపయోగించి పూర్ణ సంఖ్య చెల్లుబాటును తనిఖీ చేస్తుంది. నకిలీ కార్డు నంబర్లను గుర్తించకుండా నిరోధించడం దీని ఉద్దేశ్యం.

గడువు తేదీ ఎందుకు ముఖ్యమైనది?

ప్రతి కార్డుపై విధానంలో గడువు తేదీ ఉంటుంది. ఈ తేదీ తర్వాత కార్డు చెల్లదు. ఆ తర్వాత కార్డుదారుడు బ్యాంకు నుండి కొత్త కార్డు తీసుకోవాలి. దీనికి రెండు ప్రధాన కారణాలు ఉన్నాయి గడువు తేదీ కారణంగా క్రెడిట్ కార్డ్ ఎప్పటికప్పుడు కొత్త భద్రతా లక్షణాలతో అప్‌డేట్ చేయబడుతుంది. దీనివల్ల హ్యాకర్లు కార్డు వివరాలను దొంగిలించడం కష్టమవుతుంది. మాగ్నెటిక్ స్ట్రిప్, చిప్ మొదలైన క్రెడిట్ కార్డు భౌతిక స్థితికి ఒక పరిమితి ఉంది. అందువల్ల కొన్ని సంవత్సరాల వరకు కార్డును పని చేసేలా ఉంటుంది.

**ఆన్‌లైన్ భద్రత**

క్రెడిట్ కార్డు వెనుక భాగంలో (కార్డ్ వెరిఫికేషన్ వాల్యూ) లేదా (కార్డ్ వెరిఫికేషన్ కోడ్) అని పిలువబడే మూడు అంకెల కోడ్ ఉంటుంది. ఈ కోడ్ ఆన్‌లైన్ లావాదేవీలలో కార్డు భౌతిక ఉనికిని ధృవీకరిస్తుంది. కార్డు మాగ్నెటిక్ స్ట్రిప్ లేదా చిప్‌లో నిల్వ చేయలేరు. అందువల్ల దానిని దొంగిలించడం కష్టం. అందుకే ఆన్‌లైన్ చెల్లింపుల సమయంలో తప్పనిసరి అని అడుగుతారు. తద్వారా సైబర్ నేరస్థుడు ఆన్‌లైన్ వివరాలను దొంగిలిస్తే, అతనికి తెలియకుండా ఉంటుంది

# బైక్ టైర్లను ఎప్పుడు మార్చాలి ఈ 5 సంకేతాలతో అలర్ట్ అవ్వండి



సగటున కొన్ని కిలోమీటర్లు నడిచిన తర్వాత బైక్ టైర్లను మార్చాలి. అయితే, రోడ్డు పరిస్థితులు, ట్రాఫిక్, రైడింగ్ విధానం, వాతావరణం వంటి అంశాలు ఈ దూరాన్ని పెంచవచ్చు లేదా తగ్గించవచ్చు. అనేక ఇతర అంశాలు కూడా దీనిని ప్రభావితం చేయవచ్చు. చాలా సార్లు.. ప్రతి ఒక్కరికి బైక్ ఉంటుంది. కానీ బైక్ బాగోగులు చూడటం కూడా చాలా ముఖ్యం. ఎప్పటికప్పుడు సర్వీసింగ్ చేయించడం, టైర్ల పరిస్థితిని గమనించడం చాలా ముఖ్యం. చాలా మంది బైక్ టైర్లు పూర్తిగా ఆరిగిపోయినా అలాగే నడుపుతుంటారు. బైక్ గ్రిప్, బ్రేకింగ్, బ్యాలెన్స్, మైలేజ్ అన్నీ టైర్ల స్థితిపై ఆధారపడి ఉంటాయి. తరచుగా ప్రజలు ఇంజిన్ ఆయిల్ మారుస్తారు. సర్వీసింగ్ చేయించుకుంటారు. కానీ టైర్లు పూర్తిగా అరిగిపోయే వరకు లేదా పగిలిపోయే వరకు వాటిని మార్చకుండా ఉంటారు.

**బైక్ టైర్లను ఎప్పుడు మార్చాలి?**

సగటున 25,000 నుండి 30,000 కిలోమీటర్లు నడిచిన తర్వాత బైక్ టైర్లను మార్చాలి. అయితే, రోడ్డు పరిస్థితులు, ట్రాఫిక్, రైడింగ్ విధానం, వాతావరణం వంటి అంశాలు ఈ దూరాన్ని పెంచవచ్చు లేదా తగ్గించవచ్చు. అనేక ఇతర అంశాలు కూడా దీనిని ప్రభావితం చేయవచ్చు. చాలా సార్లు, చెడు రోడ్లపై నిరంతరం డ్రైవింగ్ చేయడం వల్ల టైర్లలో సమస్యలు మొదలవుతాయి. అటువంటి పరిస్థితిలో రైడర్ కిలోమీటర్ గణితంపై ఆధారపడకూడదు. మీ బైక్ టైర్ మార్చడం గురించి ఆలోచించడం ప్రారంభించాల్సిన కొన్ని సంకేతాలు ఉన్నాయి. బైక్ టైర్ మార్చడంలో ఆలస్యం వల్ల ఏమి జరుగుతుందో, అలాగే సమయానికి టైర్ మార్చడం వల్ల కలిగే ప్రయోజనాలను కూడా తెలుసుకుందాం.

**బైక్ టైర్లను ఎప్పుడు మార్చాలి?**

టైర్ మీద ఉబ్బరం కనిపిస్తే: వాహనం చెడు లేదా అసమాన రోడ్లపై ఎక్కువగా నడిపినప్పుడు టైర్లు త్వరగా పాడైపోతాయి. మీరు టైర్ పై ఏదైనా ఉబ్బెత్తును గమనించినట్లయితే వెంటనే కొత్త టైర్‌ను ఇన్‌స్టాల్ చేసుకోండి. లేకుంటే టైర్ పగిలిపోయే అవకాశం ఉంటుంది. టైర్ వైపులా పగుళ్లు కనిపిస్తే జాగ్రత్తగా ఉండండి: పాత టైర్ల అంచులలో (సైడ్ వాల్స్) తరచుగా పగుళ్లు ఏర్పడతాయి. అలాంటి టైర్లు అధిక వేగంతో నడిపితే పగిలిపోయే ప్రమాదం ఉంది. తద్వారా ప్రాణాలకు ప్రమాదం పెరుగుతుంది. ఇలాంటి పరిస్థితిలో ఆలస్యం చేయకుండా టైర్ మార్చండి. చదునైన రోడ్లపై కూడా బైక్‌లో కంపనాలు అనుభూతి చెందుతాయి: మీరు పూర్తిగా మృదువైన రోడ్లపై డ్రైవింగ్ చేస్తున్నప్పుడు కూడా కంపనాలు అనుభవిస్తే, అది టైర్ లేదా వీల్ బ్యాలెన్సింగ్ సమస్య కావచ్చు. వెంటనే మెకానిక్ చేత తనిఖీ చేయించుకోండి. అలాగే అవసరమైతే కొత్త టైర్లు అమర్చుకోండి. టైర్ మధ్యలో ఉన్న ఇండికేటర్ బార్ ఎత్తు, ఉపరితలం సమానంగా ఉండాలి: టైర్‌లో తయారు చేసినప్పుడు చిన్న 'ఇండికేటర్ బార్'ని జాగ్రత్తగా చూడండి. టైర్ అరిగిపోయిన ఉపరితలం ఈ సూచికకు సమానంగా మారితే టైర్ జీవితం ముగిసిందని, దానిని మార్చాల్సిన అవసరం ఉందని అర్థం చేసుకోండి. ట్రెడ్ మందం 1.6 మిమీ కంటే తక్కువగా ఉంటే ఇప్పుడు టైర్ మార్చడం అవసరం: 'ట్రెడ్' అని పిలువబడే టైర్ పై పొర కాలక్రమేణా అరిగిపోతుంది. ఈ పొర చాలా సన్నగా మారితే, ముఖ్యంగా 1.6 మిమీ కంటే తక్కువ ఉంటే, మీ వాహనానికి ఇప్పుడు కొత్త టైర్లు అవసరమని స్పష్టమైన సంకేతం.

**టైర్లు మార్చకపోతే కలిగే నష్టం ఏమిటి?**

ప్రమాదం: అరిగిపోయిన టైర్లు వర్షంలో లేదా మలుపులలో జారిపడి ప్రాణాంతక ప్రమాదాలకు కారణమవుతాయి.

బ్రేకింగ్ పై ప్రభావం: బ్రేకింగ్ చేసేటప్పుడు పాత టైర్లు రోడ్డును సరిగ్గా పట్టుకోలేవు. దీని కారణంగా బైక్ ఆపడానికి ఎక్కువ సమయం పడుతుంది.

అసమతుల్యత: బైక్ స్థిరత్వం దెబ్బతింటుంది. షాక్‌లు ఎక్కువగా అనుభూతి చెందుతాయి.

తరచుగా పంక్చర్లు: పాత టైర్లు బలహీనంగా మారతాయి. దీనివల్ల వాటిలో రంధ్రాలు లేదా పగిలిపోయే అవకాశాలు పెరుగుతాయి.

మైలేజీపై ప్రభావం: అరిగిపోయిన టైర్లు ఎక్కువ ఘర్షణను సృష్టిస్తాయి. దీని వలన ఇంజిన్‌పై భారం పెరుగుతుంది. ఎక్కువ పెట్రోల్ ఖర్చవుతుంది.

టైర్లను సకాలంలో మార్చడం వల్ల కలిగే ప్రయోజనాలు:

సురక్షిత ప్రయాణం: కొత్త టైర్లు రోడ్డుపై మెరుగైన పట్టును అందిస్తాయి. తద్వారా ప్రమాదాల ప్రమాదాన్ని తగ్గిస్తాయి.

మెరుగైన నియంత్రణ: బ్రేకింగ్, మలుపు తిరగడంలో సహాయపడుతుంది.

మంచి మైలేజ్: కొత్త టైర్లు తక్కువ ఘర్షణను కలిగి ఉంటాయి. ఇది పెట్రోల్‌ను ఆదా చేస్తుంది.

తక్కువ ఖర్చు: పదే పదే పంక్చర్లు, మరమ్మతుల నుండి ఉపశమనం అందిస్తుంది.

టైర్లు మార్చడానికి ఇది సరైన సమయమా?

చాలా సార్లు ప్రజలు తమ బైక్ టైర్ పాడవుతోందని అర్థం చేసుకోలేరు. నిజానికి అన్ని సంకేతాలను గుర్తించలేకపోతున్నారు. కొన్ని ట్రిక్స్ తెలుసుకోవడం ద్వారా టైర్లు మార్చడానికి సరైన సమయం అని గుర్తించవచ్చు.

టైర్ డిజైన్ (ట్రెడ్ ప్యాటర్న్) అరిగిపోయి ఫ్లాట్ గా కనిపిస్తుంది.

టైర్‌లో పగుళ్లు, కోతలు లేదా పొడుచుకు వచ్చినవి కనిపిస్తాయి.

మీరు బైక్ నడుపుతున్నప్పుడు వింత కంపనాలు లేదా జారడం అనిపించవచ్చు.

టైర్లు ఎక్కువ కాలం మన్నిక కలిగి ఉండకపోయినా, అవి 4-5 సంవత్సరాల కంటే ఎక్కువ పాతవి అయి ఉండాలి.

# మహిళా అనుమాన స్పదంగా మృతి



**అక్షర విజేత, చేవెళ్ల :** చేవెళ్ల మున్సిపాలిటీలో మహిళా మృతి చెందిన ఘటన కుటుంబ సభ్యులు చేవెళ్ల పోలీసులు తెలిపిన వివరల ప్రకారం కందవాడ గ్రామానికి చెందిన మాల్గారి అంజి రెడ్డి (62), రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి, తన మేన అల్లుడు అలుగారి రాఘవేందర్ రెడ్డి ఇచ్చిన సమాచారంపై ఇలా వెల్లడించారు. శనివారం, ఉదయం సుమారు 11:30 గంటల సమయంలో, దేవారంపల్లి గ్రామం, చేవెళ్ల మండలానికి చెందిన అలుగారి సుమతమ్మ, భర్త లేట్ రామ్ రెడ్డి, 66 సంవత్సరాలు, తమ ఇంటి హాల్లో అపస్మారక స్థితిలో పడిఉండటాన్ని గమనించామని. వెంటనే ఆమెను చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, డ్యూటీ డాక్టర్ ఆమె మరణించినట్లు నిర్ధారించారు. తర్వాత పరిశీలించగా ఆమె మెడలో ఉన్న గొలుసు, చెవికమ్మలు కనిపించకపోవడంతో, మరణంపై అనుమానం వ్యక్తం చేస్తూ ఫిర్యాదు ఇవ్వగా, చేవెళ్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది

# ప్రజా సమస్యలను లేవనేత్తిన ఎమ్మెల్యే శ్రీగణేష్






**అక్షర్ విజేత, హైదరాబాద్ బ్యూరో :** కంటోన్మెంట్ వాణి కార్యక్రమంలో వచ్చిన వినతుల పరిష్కారం కోసం ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ బోర్డు అధికారులను కోరారు. బోర్డు సాధారణ సర్వసభ్య సమావేశం లో పాల్గొన్న ఆయన ప్రజా సమస్యలను లేవనేత్తారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం సమగ్ర ప్రణాళికలు రూపొందించాలి, ప్రత్యామ్నాయ రహదారులు నిర్మించి ప్రయాణికుల కు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని వివరించారు. ఆర్.కె పురం నుంచి ఎఓసి, బేగంపేట రహదారులు నిర్మించేందుకు బోర్డు అనుమతులు త్వరగా ఇవ్వాలన్నారు. ఇకఅక్రమ నిర్మాణాలపై చర్య తీసుకోవాలని సమగ్ర పరిశీలన జరపాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సత్యనారాయణ, సంఖ్య రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**అక్షర విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని రాంపూర్ కలాన్ గ్రామంలో జరిగిన వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో జుక్కల్ మాజీ శాసనసభ్యులు హన్మంత్ షిండే పాల్గొన్నారు. గ్రామ ప్రజలతో కలిసి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, ఆనందంతో శాంతి సౌభాగ్యాలతో ఉండాలని ఆ భగవంతున్ని కోరుకున్నారు. గ్రామ ప్రజలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువకులు, నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఎయిర్‌టెల్ దిమ్మదిరిగే ప్లాన్.. రూ.399కే

## బ్రాడ్‌బాడ్, టీడీహెచ్ సేవలు




ఎంట్రీ లెవల్ ప్లాన్‌లో సేవలు కూడా ఉన్నాయి. ఈ సంవత్సరం మార్చిలో ప్రారంభించిన ఇది అమెజాన్ ప్రైమ్ వీడియో, ఆపిల్ టీవీం, నెట్‌ఫ్లిక్స్, మరెన్నో 29 స్ట్రీమింగ్ యాప్‌ల నుండి ఆన్-డిమాండ్ కంటెంట్ ను కూడా అందించనుంది.. టెలికాం కంపెనీలు వినియోగదారులను ఆకట్టుకునేందుకు రకరకాల ప్లాన్స్‌ను అందుబాటులోకి తీసుకువస్తున్నాయి. తక్కువ ధరల్లోనే అద్భుతమైన ప్లాన్స్ ప్రవేశపెడుతున్నాయి. అయితే మొబైల్ ప్లాన్లనే కాకుండా ఇంటర్నెట్, టీవీఛానల్స్ విషయంలో సరికొత్త ప్లాన్స్‌ను ప్రవేశపెడుతున్నాయి. టెలికాం మార్కెట్లో రిలయన్స్ జియో, ఎయిర్‌టెల్‌లు తన ఆధిపత్యం కొనసాగిస్తున్నాయి. భారతదేశంలోని బ్రాడ్‌బ్యాండ్, ల్యాండ్‌లైన్, %ఖుఎ% కస్టమర్ల కోసం ఎయిర్‌టెల్ బ్లాక్ తన ప్రస్తుత ప్లాన్‌లను సవరించింది. 399 రూపాయల ధరతో కూడిన ఈ ప్లాన్‌లో ఇప్పుడు ఇంటర్నెట్ ప్రోటోకాల్ టెలివిజన్ సేవతో పాటు బ్రాడ్‌బ్యాండ్ సేవ, డైరెక్ట్-టు-హోమ్ తో పాటు ఇతర ప్రయోజనాలు ఉన్నాయి. ఎయిర్‌టెల్ బ్లాక్ అత్యంత సరసమైన ప్లాన్, చేర్చడంతో వినియోగదారులకు 29 స్ట్రీమింగ్ యాప్‌ల నుండి ఆన్-డిమాండ్ సినిమాలు, షోల పెద్ద లైబ్రరీని అందిస్తుంది. ఎయిర్‌టెల్ సైట్‌లోని లిస్టింగ్ ప్రకారం..రూ. 399 ఎయిర్‌టెల్ బ్లాక్ ప్లాన్ ల్యాండ్‌లైన్ కనెక్షన్‌లో అపరిమిత వాయిస్ కాల్స్, ఎయిర్‌టెల్ బ్రాడ్‌బ్యాండ్ ద్వారా 10% వరకు ఇంటర్నెట్ వేగాన్ని అందిస్తుంది. ఇచ్చిన కోటా అయిపోయే వరకు కస్టమర్లు అపరిమిత ఇంటర్నెట్‌ను ఆస్వాదించవచ్చు. ఆ తర్వాత వేగం 1% తగ్గుతుంది. బ్రాడ్‌బ్యాండ్‌తో పాటు, ఎయిర్‌టెల్ బ్లాక్ ప్లాన్‌లో 260 కి పైగా టీవీ ఛానెల్‌లు కూడా ఉన్నాయి. వీటిని వినియోగదారులు తమ ఎయిర్‌టెల్ డిజిటల్ టీవీ కనెక్షన్‌లో యాక్సెస్ చేయవచు

పై విధ్వంసం సృష్టించిన బ్రహ్మోస్ క్షిపణి ఖరీదు ఎంతో తెలుసా?

ఎంట్రీ లెవల్ ప్లాన్‌లో సేవలు కూడా ఉన్నాయి. ఈ సంవత్సరం మార్చిలో ప్రారంభించిన ఇది అమెజాన్ ప్రైమ్ వీడియో, ఆపిల్ టీవీం, నెట్‌ఫ్లిక్స్, మరెన్నో 29 స్ట్రీమింగ్ యాప్‌ల నుండి ఆన్-డిమాండ్ కంటెంట్ ను కూడా అందించనుంది. సాధారణ కేబుల్ లేదా సెట్-టాప్ బాక్స్ ఆధారిత కనెక్షన్ల మాదిరిగా కాకుండా, ఏదైనా అదనపు హార్డ్‌వేర్ లేదా కనెక్షన్ల అవసరం లేకుండా స్మార్ట్‌ఫోన్, టాబ్లెట్ లేదా స్మార్ట్ టీవీ వంటి ఇంటర్నెట్-కనెక్ట్ చేయబడిన పరికరానికి కంటెంట్‌ను ప్రసారం చేయగలదు. ఈ సంవత్సరం మార్చి నెల నుంచి దేశ వ్యాప్తంగా సుమారు 2 వేల నగరాల్లో ఈ సేవలను ప్రారంభించింది.

## శారీరక, మానసిక ఆరోగ్యం కోసం రోజూ 30 నిముషాలు ఓం పఠించి చూడండి..



ఓం శారీరక మానసిక అలసట దూరమవుతుందని పద్నాలుగేళ్ల బాలిక పశ్చిమ్ బెంగాల్ ప్రభుత్వం నిర్వహించిన సైన్ ప్రదర్శనలో ప్రయోగాత్మకంగా నిరూపించింది. ఆ బాలిక నిరూపించిన విధానం శాస్త్రవేత్తలను కూడా ఆకట్టుకుంది. కోల్‌కతాలోని అడమ్స్ వరల్డ్ స్కూల్‌లో తొమ్మిదో తరగతి చదువుతున్న అన్వేష రాయ్ అనే బాలిక ఓం శబ్దం వినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలున్నాయని ప్రయోగాత్మకంగా నిరూపించింది. ఇందు కోసం ఆ బాలిక 17 మంది యువతీ, యువకులను ఎంచుకుని వారికి ప్రశాంత వాతావరణంలో ఓంకారాన్ని 30 నిమిషాల పాటు వినిపించింది. తర్వాత వారి శరీరంలోని ఆక్సిజన్, కార్బన్ దయాక్సైడ్ శాతాన్ని లెక్కించింది. ఓం శబ్దంతో విన్న తర్వాత ఆ యువతీ యువకుల శరీరంలో ఆక్సిజన్ పరిమాణం పెరిగి, కార్బన్ దయాక్సడ్ శాతం తగ్గడం గమనించింది. అంతేకాదు రక్తంలో ఆక్సిజన్ శాతం పెరిగి, కార్బన్‌డైయాక్సైడ్, లాక్టిక్ యాసిడ్ నిల్వలు తగ్గి.. అలసట దూరం అవుతుందని నిరూపించింది. అసలు ఓం శబ్ధంకి ఉన్న శక్తిని గురించి ఆలోచన తెలుసుకోవాలనే ఆసక్తిని అన్వేష ఉత్తరాఖండ్‌లో చార్ ధామ్ యాత్ర సమయంలో వచ్చినట్లు తెలుస్తోంది. అన్వేష బగేశ్వర్ నుంచి 68 కి.మీ. దూరంలో ఉన్న కేదారీనాథ్‌కు కొంతమంది పూజారులు రోజూ కాలినడకన రోజూ నీటిని తీసుకెళ్తున్నారు. ఈ సమయంలో పుజరుల్లో ఎటువంటి ఆయాసం, అలసట కనిపించడం లేదని గుర్తించింది. ఎలా ఇలా అంటూ ఆశ్చర్యంగా ఆ పూజారులను అబ్జర్వ్ చేసింది. అప్పుడు పూజారులు నీటిని తీసుకుని వెళ్తూ.. ఓం కారాన్ని జపిస్తూ వెళ్తున్న విషయాన్నీ గుర్తించింది. ఓం శబ్దమే వారికి శారీరక మానసిక శక్తిని ఇస్తుందని భావించి ఓంకారంపై ప్రయోగాన్ని చేయాలని భావించింది. ఓం శబ్దం ద్వారా శరీరంలో 430 హెర్జ్‌ల పౌనః పున్యాలను వెలువడుతున్నట్లు గుర్తించింది. ఈ విషయాన్నీ నిర్ధారించుకోవడానికి వివిధ ల్యాబొరేటరీల్లో ఐదు ప్రయోగాలను నిర్వహించింది.

హిందూ ధర్మంలో ఓం శబ్దానికి ఎంతో ప్రాముఖ్యతను కలిగి ఉంది. "ఓం" అనేది ఆది శబ్దంగా పరిగణించబడుతుంది. ధ్యానం లేదా యోగా సెషన్లలో ఓం ను పఠించడం వల్ల శారీరక, ఆధ్యాత్మిక శక్తిని పెంచుతుంది. అంతేకాదు ఏకాగ్రతను పెంపొందించడంతో పాటు దైవంతో సంబంధాన్ని సులభతరం చేయడంలో సహాయపడుతుంది. అయితే రోజూ 30 సార్లు ఓం అని పఠిస్తే కలిగే అద్భుతమైన లాభాలు అనేకం. ఓం శబ్దానికి హిందూ ధర్మంలో విశిష్ట స్థానం ఉంది. ఓం చిహ్నం త్రిమూర్తులైన బ్రహ్మ, విష్ణువు, శివుడితో ముడిపడి ఉంటుంది. "ఓం" ప్రతి భాగం త్రిమూర్తులోని విభిన్న కోణానికి అనుగుణంగా ఉంటుంది.

### విధ్వంసకారుడు, పరివర్తనకర్త అయిన శివుడిని సూచిస్తుంది.

అటువంటి ఓంకార శబ్దంతో అధ్యత్మికంగానే కాదు శారీరకంగా కూడా అనేక ప్రయోజనాలు ఇస్తుందని ఓ బాలిక నిరూపించింది.

### 30 నిమిషాలు ఓం జపిస్తే ఏమవుతుంది?

"ఓం" అని 30 నిమిషాలు ఎక్కువసేపు జపించడం వల్ల మనస్సు, శరీరం, ఆత్మపై తీవ్ర ప్రభావాలు ఉంటాయి. ఈ శబ్దం లయబద్ధంగా పునరావృతం చేయడం ధ్యాన స్థితిని ప్రేరేపిస్తుంది. విశ్రాంతిని ప్రోత్సహిస్తుంది. ఒత్తిడిని తగ్గిస్తుంది. "ఓం" కంపనాలు స్వర తంతువుల ద్వారా, శరీరంలో ప్రతిధ్వనిస్తాయి కనుక ఓం కార నాదం నాడీ వ్యవస్థను సానుకూలంగా ప్రభావితం చేస్తుందని, మనస్సును ప్రశాంతపరుస్తుందని, మానసిక స్పష్టతను పెంచుతుందని నమ్మకం. ధ్యానం మనిషిని ట్రాన్స్‌లోకి వెళ్ళేలా చేస్తుంది. దీంతో అంతర్గత శాంతి, ఆధ్యాత్మిక సంబంధాన్ని సులభతరం చేస్తుంది ఓంకారం నుంచి వెలువడే ప్రత్యేక పౌనఃపున్యం కలిగి శబ్దాలు శరీరంలోని న్యూరోట్రాన్స్‌మిటర్స్‌తోపాటు హార్మోన్ల (సెరోటినిన్, డోపమైన్) స్థాయిని పెంచుతాయి. ఈ ప్రక్రియకు రక్తంలో ఆక్సిజన్ స్థాయిలు పెరగడమే కారణమని అన్వేష రాయ్ తెలియజేసింది.

**మరిన్ని ఆధ్యాత్మిక వార్తల కోసం ఇక్కడ క్లిక్ చేయండి..**

నోట్ : ఈ వార్తలలో ఇవ్వబడిన సమాచారం మత విశ్వాసాలపై ఆధారపడి ఉంది. పాఠకుల ఆసక్తి మేరకు.. పలువురు పండితుల సూచనలు, వారి తెలిపిన అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే.. వీటిలో ఎలాంటి శాస్త్రీయ ఆధారాలు లేవని పాఠకులు గమనించాలి. టీవీ9 తెలుగు దీనిని ధృవీకరించలేదు

## పీనట్ బటర్ లేదా బాదం బటర్ వీటిలో ఏది ఆరోగ్యానికి ఎక్కువ మేలు చేస్తుంది



ఫిట్‌నెస్ కోసం తినే ఆహారం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తారు. ఇందులో వేరుశెనగ వెన్న , బాదం వెన్నకు చాలా ప్రాముఖ్యత ఇస్తారు. రెండిటిలో పోషకాలు సమృద్ధిగా, కేలరీలు తక్కువగా ఉంటాయి. అయితే ఈ రెండిటిలో ఏది ఆరోగ్యానికి ప్రయోజనం అనేది తెలుసుకుని ఎంచుకోవడం సరైనది. వేరుశెనగ వెన్న ఎక్కువ ప్రయోజనకరమా లేదా బాదం వెన్న అనేది ఈ రోజు తెలుసుకుందాం. పస్తుతం అనారోగ్యకరమైన జీవనశైలి కారణంగా చాలా మంది ఊబకాయం సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. అటువంటి పరిస్థితిలో ప్రజలు ఫిట్‌నెస్ కోసం వ్యాయామంతో పాటు తినే ఆహారంపై పూర్తి శ్రద్ధ వహిస్తారు. తినే ఆహారంలో ప్రోటీన్, కార్బోహైడ్రేట్లు వంటి ముఖ్యమైన పోషకాలు ఉండేలా చూసుకుంటారు. ఈ సందర్భంలో వేరుశెనగ వెన్న , బాదం వెన్న చాలా ఇష్టపడతాయి. ఈ రెండు వెన్నలు వ్యాయామం చేసే వ్యక్తుల ఆహారంలో ముఖ్యమైన భాగం. పీనట్ బటర్ లేదా బాదం బటర్ లో ఏది ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటుంది. ఏది ఎంచుకోవడం మంచిది అనే ప్రశ్న తలెత్తుతుంది. రెండు వెన్నలలో పోషకాలు పుష్కలంగా ఉన్నప్పటికీ రెండింటి పోషకాలు భిన్నంగా ఉంటాయి. వేరుశెనగ వెన్నలో ఎక్కువ మొత్తంలో ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉన్నాయి. అయితే బాదం వెన్నలో ఎక్కువ విటమిన్ %జు% ఉంటుంది. కనుక మీరు పీనట్ బటర్ లేదా బాదం బటర్ లో ఏది ఎంచుకోవాలా అని గందరగోళంగా ఉంటే. ఈ రోజు వేరుశెనగ , బాదం వెన్నలలో ఏది ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటుందో తెలుసుకుందాం..

### పీనట్ బటర్, బాదం బటర్ న్యూట్రిషన్

వేరుశెనగ వెన్న, బాదం వెన్న రెండిటిలోనూ పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. వేరుశెనగ వెన్నలో ప్రోటీన్‌తో పాటు ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్, విటమిన్ మెగ్నీషియం, ఫోలేట్, భాస్వరం ఉంటాయి. బాదం వెన్నలో విటమిన్ ఎక్కువగా ఉంటుంది. ఇది మోనోఅన్‌శాచురేటెడ్ కొవ్వులు (మంచి కొవ్వులు), ఫైబర్, కాల్షియం, ఐరన్, పొటాషియం కూడా సమృద్ధిగా ఉంటుంది.

### ఇంట్లో ఫ్రిడ్జ్ ని ఈ దిశలో పెట్టారా.. కష్టాలకు వెల్కం చెప్పినట్లే

### దేనిలో ఎక్కువ ప్రోటీన్ ఉంటుందంటే

ఫిట్‌నెస్ ప్రియులకు ప్రోటీన్ చాలా ముఖ్యమైన పోషకాహారం. అలాంటి సందర్భంలో పీనట్ బటర్ లేదా బాదం బటర్ ను ఎంచుకుంటారు. అయితే ఈ రెండింటిలోని ప్రోటీన్ కంటెంట్ తెలుసుకోవాలనుకుంటే.. ఒక చెంచా వేరుశెనగ వెన్నలో 4 గ్రాముల ప్రోటీన్ లభిస్తుంది. అయితే 1 చెంచా బాదం వెన్నలో 3 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. అలాంటి సందర్భంలో కండరాలను నిర్మించేవారికి వేరుశెనగ వెన్న ప్రోటీన్ మంచి మూలం.

### పీనట్ బటర్, బాదం బటర్ లో ఆరోగ్య ప్రయోజనాలు

వేరుశెనగ వెన్న ప్రోటీన్ మంచి మూలం. అటువంటి పరిస్థితిలో ఇది శాఖాహారులకు ముఖ్యంగా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది గుండె ఆరోగ్యానికి (మోనోశాచురేటెడ్ కొవ్వు) మంచిది. ఇది చౌకైన , సులభంగా లభించే వెన్న కూడా. మరోవైపు బాదం వెన్న విటమిన్ %జు% మంచి మూలం. ఇది చర్మానికి, యాంటీఆక్సిడెంట్ ప్రయోజనాలకు మంచిది. ఇందులో ఫైబర్ , మెగ్నీషియం కూడా ఉంటాయి. ఇది జీర్ణక్రియ , రక్తంలో చక్కెర నియంత్రణలో సహాయపడుతుంది.

### రెండిటిలో ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటుందంటే

మీరు చౌకైన, ప్రోటీన్ అధికంగా ఉండే వెన్నని తీసుకోవాలనుకుంటే వేరుశెనగ వెన్న మంచి ఎంపిక. ఇది శక్తినిచ్చే , గుండెకు ఆరోగ్యకరమైన మోనోశాచురేటెడ్ కొవ్వులతో నిండి ఉంటుంది. మరోవైపు ఫైబర్, విటమిన్ మెగ్నీషియం వంటి పోషకాలకు ప్రాధాన్యత ఇచ్చినా లేదా వేరుశెనగ తింటే అలెర్జీ ఉన్నవారు బాదం వెన్నని ఎంచుకోవడం మంచిది. ఇది చర్మం, జీర్ణక్రియ, రక్తంలో చక్కెర నియంత్రణకు మరింత ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. మొత్తంమీద బడ్జెట్ పరిమితంగా ఉండి.. ప్రోటీన్ కావాలి అనుకుంటే వేరుశెనగ వెన్నను ఎంచుకోండి. అయితే శరీరానికి అధిక మొత్తంలో పోషకాలు కావాలనుకుంటే బాదం వెన్న మరింత ప్రయోజనకరంగా ఉంటుంది.

**మరిన్ని లైఫ్ స్టైల్ న్యూస్ కోసం క్లిక్ చేయండి..**

ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నానేరుగా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది)

## రోజుని ఆరోగ్యకరమైన ఈ ఐదు టిఫిన్స్ తో మొదలు పెట్టండి.. పుష్కలమైన శక్తి మీ సొంత











ఆరోగ్యంగా ఉండాలంటే అల్పాహారం స్కిప్ చేయవద్దు అని నిపుణులు చెబుతారు. మన దేశంలో అల్పాహారం విషయంలో కూడా భిన్న రుచులున్నాయి. కొంతమంది ఉదయం టీతో పాటు బ్రెడ్, రస్క్, నమ్కీన్ మొదలైన వాటిని తినడానికి ఇష్టపడతారు. మరికొందరు అల్పాహారంలో బంగాళాదుంప పరాఠా, పూరీ మొదలైన వాటిని కూడా తీసుకుంటారు. అయితే మరికొందరు ఇడ్లి, ఉప్మా వంటి వాటిని తింటారు. ఈ రోజు రోజుని మొదలు పెట్టే ఆరోగ్యకరమైన అల్పాహారాల గురించి తెలుసుకుందాం, ఇవి ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. పుష్కలంగా శక్తిని ఇస్తాయి. భారతదేశంలో చాలా మంది ఉదయం టీతో రోజుని ప్రారంభిస్తారు. అల్పాహారం పేరుతో టీతో పాటు కుకీలు, బిస్కెట్లు, నమ్కీన్ మొదలైన వాటిని తీసుకుంటారు. ఇవి శరీరానికి దాదాపు ఎటువంటి పోషకాలను అందించవు. పైగా ఆరోగ్యానికి హానికరం. ఉప్పు కలిపిన స్నాక్స్, టీతో బిస్కెట్లు వంటివి తినడం అసిడిటీకి కారణమవుతాయి. ఆరోగ్యకరమైన అల్పాహారం తీసుకోవడం కూడా ముఖ్యం. ఎందుకంటే రాత్రంతా ఏమీ తినకపోవడంతో కడుపు ఖాళీగా ఉంటుంది. కనుక ఉదయం తీసుకునే అల్పాహారం మధ్యాహ్నం భోజనం చేసే వరకు శక్తిని ఇస్తుంది. కనుక టిఫిన్ గా ఆరోగ్యకరమైన ఆహారాలను తీసుకోవడం ముఖ్యం. ఎవరైనా సరైన అల్పాహారం తీసుకోక పోయినా లేదా అల్పాహారంలో ఆరోగ్యకరమైనవి తినకపోయినా త్వరగా అలసిపోవడమే కాదు త్వరగా స్నాక్స్ ని తినాలని కోరుకుంటారు. ఇలా అనారోగ్యకరమైన స్నాక్స్ తినడం వల్ల బరువు పెరుగుతారు. భారతదేశంలో చాలా మంది ఉదయం టీతో రోజుని ప్రారంభిస్తారు. అల్పాహారం పేరుతో టీతో పాటు కుకీలు, బిస్కెట్లు, నమ్కీన్ మొదలైన వాటిని తీసుకుంటారు. ఇవి శరీరానికి దాదాపు ఎటువంటి పోషకాలను అందించవు. పైగా ఆరోగ్యానికి హానికరం. ఉప్పు కలిపిన స్నాక్స్, టీతో బిస్కెట్లు వంటివి తినడం అసిడిటీకి కారణమవుతాయి. ఆరోగ్యకరమైన అల్పాహారం తీసుకోవడం కూడా ముఖ్యం. ఎందుకంటే రాత్రంతా ఏమీ తినకపోవడంతో కడుపు ఖాళీగా ఉంటుంది. కనుక ఉదయం తీసుకునే అల్పాహారం మధ్యాహ్నం భోజనం చేసే వరకు శక్తిని ఇస్తుంది. కనుక టిఫిన్ గా ఆరోగ్యకరమైన ఆహారాలను తీసుకోవడం ముఖ్యం. ఎవరైనా సరైన అల్పాహారం తీసుకోక పోయినా లేదా అల్పాహారంలో ఆరోగ్యకరమైనవి తినకపోయినా త్వరగా అలసిపోవడమే కాదు త్వరగా స్నాక్స్ ని తినాలని కోరుకుంటారు. ఇలా అనారోగ్యకరమైన స్నాక్స్ తినడం వల్ల బరువు పెరుగుతారు.

1 / 7

ఆరోగ్యంగా ఉండటానికి మీరు మీ ఆహారంలో వివిధ రకాల ధాన్యాలతో చేసిన ఆహారాన్ని చేర్చుకోవాలి, ఎందుకంటే ఇవి శరీరంలోని పోషకాల లోపాన్ని తీరుస్తాయి. వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటారు. ఈ రోజు ఆరోగ్యకరమైన అల్పాహారాల గురించి ఈ రోజు తెలుసుకుంటాము. ఇవి చాలా ఆరోగ్యకరమైనవి కూడా. ఆరోగ్యంగా ఉండటానికి మీరు మీ ఆహారంలో వివిధ రకాల ధాన్యాలతో చేసిన ఆహారాన్ని చేర్చుకోవాలి, ఎందుకంటే ఇవి శరీరంలోని పోషకాల లోపాన్ని తీరుస్తాయి. వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటారు. ఈ రోజు ఆరోగ్యకరమైన అల్పాహారాల గురించి ఈ రోజు తెలుసుకుంటాము. ఇవి చాలా ఆరోగ్యకరమైనవి కూడా.

2 / 7

తెప్లా: గుజరాతీ ప్రజల అల్పాహారం. తెప్లా, రుచికరమైనది మాత్రమే కాదు. పోషకాలతో కూడా నిండి ఉంటుంది. ఎందుకంటే చాలా మంది దీనిని మల్టీగ్రెయిన్, సాధారణంగా చిక్‌పా , మిల్లెట్ పిండి, గోధుమ పిండితో తయారు చేస్తారు. శీతాకాలంలో కసూరి మెంతిని తెప్లాలో కూడా ఉపయోగిస్తారు. ఇది మరింత ప్రయోజనకరంగా ఉంటుంది. తెప్లాను వేయించడానికి, శుద్ధి చేసిన నూనెకు బదులుగా దేశీ నెయ్యి లేదా ఇంట్లో తయారుచేసిన వెన్నను ఉపయోగించవచ్చు.

తెప్లా: గుజరాతీ ప్రజల అల్పాహారం. తెప్లా, రుచికరమైనది మాత్రమే కాదు. పోషకాలతో కూడా నిండి ఉంటుంది. ఎందుకంటే చాలా మంది దీనిని మల్టీగ్రెయిన్, సాధారణంగా చిక్‌పా , మిల్లెట్ పిండి, గోధుమ పిండితో తయారు చేస్తారు. శీతాకాలంలో కసూరి మెంతిని తెప్లాలో కూడా ఉపయోగిస్తారు. ఇది మరింత ప్రయోజనకరంగా ఉంటుంది. తెప్లాను వేయించడానికి, శుద్ధి చేసిన నూనెకు బదులుగా దేశీ నెయ్యి లేదా ఇంట్లో తయారుచేసిన వెన్నను ఉపయోగించవచ్చు.

3 / 7

మల్టీగ్రెయిన్ పిండి: పెసర పప్పు, శనగపిండి, సుజీ, మొక్కజొన్న పిండి కలిపి మల్టీగ్రెయిన్ చీలా తయారు చేసుకుని అల్పాహారంగా తినవచ్చు. రోజువారీ ఇబ్బందులను నివారించడానికి అన్ని పదార్థాలను కలిపి రుబ్బుకుని సిద్ధంగా ఉంచుకోవచ్చు. ఈ చీలాకు వివిధ రకాల కూరగాయలను జోడించడం వల్ల ఇది మరింత ఆరోగ్యకరమైన అల్పాహారంగా మారుతుంది. మల్టీగ్రెయిన్ పిండి: పెసర పప్పు, శనగపిండి, సుజీ, మొక్కజొన్న పిండి కలిపి మల్టీగ్రెయిన్ చీలా తయారు చేసుకుని అల్పాహారంగా తినవచ్చు. రోజువారీ ఇబ్బందులను నివారించడానికి అన్ని పదార్థాలను కలిపి రుబ్బుకుని సిద్ధంగా ఉంచుకోవచ్చు. ఈ చీలాకు వివిధ రకాల కూరగాయలను జోడించడం వల్ల ఇది మరింత ఆరోగ్యకరమైన అల్పాహారంగా మారుతుంది.

4 / 7

సుజీ ఉప్మా లేదా పాన్‌కేక్: ఉదయం గోధుమలతో చేసిన లేదా సుజీ ఉపయోగించి ఉప్మా లేదా పాన్కేక్ తయారు చేసుకోవచ్చు. ఈ రెండు ఆహారాలు కడుపుని ఎక్కువసేపు నిండుగా ఉంచుతాయి. పోషకాలతో కూడా సమృద్ధిగా ఉంటాయి. ఈ రెండు విషయాలలోనూ నూనెను పరిమిత పరిమాణంలో ఉపయోగిస్తారు. కనుక ఇది ఫిట్‌నెస్ దృక్కోణంలో కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. సుజీ ఉప్మా లేదా పాన్‌కేక్: ఉదయం గోధుమలతో చేసిన లేదా సుజీ ఉపయోగించి ఉప్మా లేదా పాన్కేక్ తయారు చేసుకోవచ్చు. ఈ రెండు ఆహారాలు కడుపుని ఎక్కువసేపు నిండుగా ఉంచుతాయి. పోషకాలతో కూడా సమృద్ధిగా ఉంటాయి. ఈ రెండు విషయాలలోనూ నూనెను పరిమిత పరిమాణంలో ఉపయోగిస్తారు. కనుక ఇది ఫిట్‌నెస్ దృక్కోణంలో కూడా ప్రయోజనకరంగా ఉంటుంది.

5 / 7

**ఓట్స్**: అల్పాహారంలో ఓట్స్ తినడం కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. ఓట్స్ తో తయారు చేసే ఓట్ ఆహారంలో ఫైబర్, ప్రోటీన్, మాంగనీస్, ఫాస్పరస్, రాగి, ఇనుము, సెలీనియం, విటమిన్ బి1, జింక్, మెగ్నీషియం వంటి అనేక పోషకాలు ఉన్నాయి. ఇవి మీకు శక్తిని ఇవ్వడంలో పాటు మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచడంలో ప్రభావవంతంగా ఉంటాయి.

**ఓట్స్**: అల్పాహారంలో ఓట్స్ తినడం కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. ఓట్స్ తో తయారు చేసే ఓట్ ఆహారంలో ఫైబర్, ప్రోటీన్, మాంగనీస్, ఫాస్పరస్, రాగి, ఇనుము, సెలీనియం, విటమిన్ బి1, జింక్, మెగ్నీషియం వంటి అనేక పోషకాలు ఉన్నాయి. ఇవి మీకు శక్తిని ఇవ్వడంలో పాటు మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచడంలో ప్రభావవంతంగా ఉంటాయి.

6 / 7

**బార్లీ**: ఆరోగ్యకరమైన అల్పాహారంగా బార్లీ వంటకాలు బెస్ట్ ఎంపిక. బార్లీ కిచిడి, బార్లీ ఉప్మా, బార్లీ గంజిని ఉదయమే అల్పాహారంగా తీసుకోవచ్చు. బార్లీ గంజిని సిద్ధం చేయడానికి ఎక్కువ సమయం పట్టదు. ఫైబర్ కూడా సమృద్ధిగా ఉంటుంది. బార్లీ శీతలీకరణ ప్రభావాన్ని కలిగి ఉన్న ధాన్యం కనుక వేసవి కాలంలో బార్లీ గంజిని తీసుకోవాలి. మీరు పాలతో తీపి గంజి చేయవచ్చు లేదా ఉప్పు గంజిని పెసలుతో కలిపి తయారు చేసుకోవచ్చు. దీనికి వేరుశనగపప్పు జోడించడం వల్ల రుచితో పాటు పోషకాలు కూడా పెరుగుతాయి.

**బార్లీ**: ఆరోగ్యకరమైన అల్పాహారంగా బార్లీ వంటకాలు బెస్ట్ ఎంపిక. బార్లీ కిచిడి, బార్లీ ఉప్మా, బార్లీ గంజిని ఉదయమే అల్పాహారంగా తీసుకోవచ్చు. బార్లీ గంజిని సిద్ధం చేయడానికి ఎక్కువ సమయం పట్టదు. ఫైబర్ కూడా సమృద్ధిగా ఉంటుంది. బార్లీ శీతలీకరణ ప్రభావాన్ని కలిగి ఉన్న ధాన్యం కనుక వేసవి కాలంలో బార్లీ గంజిని తీసుకోవాలి. మీరు పాలతో తీపి గంజి చేయవచ్చు లేదా ఉప్పు గంజిని పెసలుతో కలిపి తయారు చేసుకోవచ్చు. దీనికి వేరుశనగపప్పు జోడించడం వల్ల రుచితో పాటు పోషకాలు కూడా పెరుగుతాయి.

## ఫ్రిడ్జ్ లో వీటిని ఎలా పెడుతున్నారు ఏ ఏ రాక్ లలో ఏవి పెడుతున్నారు



ఫ్రిడ్జ్ లో అన్నీ పదార్థాలు ఉంచటం ఆరోగ్యానికి మంచిది కాదన్న విషయం మనలో చాలా మందికి తెలియదు. కొన్ని వస్తువులు తక్కువ ఉష్ణోగ్రతలలో నిల్వ చేయకపోతే త్వరగా పాడవుతాయి, ఇంకొన్ని మాత్రం చల్లదనంతో నష్టం వాటిల్లుతుంది. అందుకే సరైన రీతిలో నిల్వ చేసే పద్ధతులు తెలుసుకోవడం అవసరం. బంగాళదుంపలు, ఉల్లిపాయలు వంటి వాటిని చల్లని ప్రదేశంలో ఉంచడం వల్ల తేమ చేరి మొలకలు రావడం జరుగుతుంది. ఇవి గదిలో, గాలి చల్లగా ఉండే చోట ఉంచడం మంచిది. అలాగే క్యారెట్, ముల్లంగి, కాలీఫ్లవర్ వంటి కూరగాయలు మాత్రం తక్కువ ఉష్ణోగ్రతల్లో నిల్వ చేస్తే ఎక్కువ కాలం తాజాగానే ఉంటాయి. ఆకుకూరలు నేరుగా ఫ్రిడ్జ్ లో ఉంచడం వల్ల తేమ చేరి పాడైపోతాయి. వాటిని మొదటగా శుభ్రంగా కడిగి నీరు పూర్తిగా తొలగించిన తర్వాతే ఫ్రిడ్జ్ లో పెట్టాలి. అలాగే కూరగాయలను ప్లాస్టిక్ కవర్ లేదా గట్టి సంచుల్లో ఉంచడం వల్ల గాలి వెళ్లదీయక పాడైపోతాయి. కాబట్టి కాగితపు సంచులు లేకపోతే పలుచటి కాటన్ బట్టలో చుట్టి పెడితే తాజాగా ఉంటాయి. తేమ ఉండే పదార్థాలు ఫ్రిడ్జ్‌లో ఉంచినప్పుడు త్వరగా పాడయ్యే ప్రమాదం ఉంటుంది. కాలీఫ్లవర్, నారింజ, జామలు, క్యారెట్ వంటి పదార్థాలను వాడే ముందు కడగడం మంచిది కానీ నిల్వ చేసే సమయంలో తడిగా ఉంచకూడదు. శుభ్రంగా తుడిచిన తర్వాత ఫ్రిడ్జ్ లో ఉంచితే ఎక్కువ రోజులు నిలుస్తాయి. ఫ్రిడ్జ్ లో ప్రతి రాక్ ను అవసరానికి అనుగుణంగా వాడాలి. ఎగువ భాగంలో ఉడకబెట్టిన పదార్థాలు, మధ్య భాగంలో పాలు, పెరుగు వంటి పదార్థాలు ఉంచితే మంచిది. తలుపులో సాస్ బాటిళ్లు, తాగునీరు వంటి వస్తువులకు స్థానం ఇవ్వాలి. ఏదైనా తినే పదార్థాన్ని ఫ్రిడ్జ్ లో పెట్టేటప్పుడు మూత పెట్టకుండా పెడితే దాని వాసన మారిపోతుంది. అంతేకాదు ఆ వాసన వేరే ఆహార పదార్థాలకు కూడా అంటుకొని అవి కూడా పాడైపోయే ఛాన్స్ ఉంది. అందుకే ఫ్రిడ్జ్ లో ఏది పెట్టినా మూత పెట్టి ఉంచాలి. ఆహారాన్ని క్లాత్, పేపర్ లో చుట్టి నిల్వ చేయడం మంచిదే.. కానీ గట్టిగా చుట్టడం వల్ల గాలి వెళ్లదు. దాంతో వేడి నిలిచిపోతుంది. ఇలా ఉంచిన పదార్థం త్వరగా పాడయ్యే అవకాశం ఉంటుంది. ఈ సూచనలను పాటిస్తే ఫ్రిడ్జ్ వినియోగం వల్ల కలిగే నష్టం నివారించవచ్చు. పదార్థాలు తాజాగా ఉండేలా చూసుకోవచ్చు.

## వేసవి వేడికి ఉక్కిరిబిక్కిరి అవుతున్నారా..? ఈ జ్యూస్ తాగితే అంతా సెట్ అయిపోతుంది..!



వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రతలతో శరీరం నీరసం చెందే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఇలాంటి సమయంలో శరీరాన్ని చల్లగా ఉంచే ప్రకృతిసిద్ధమైన డ్రింక్ లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వాటిలో బత్తాయి జ్యూస్ అత్యుత్తమమైనదిగా చెప్పవచ్చు. ఈ పండులో విటమిన్ సి, విటమిన్ ఎ, ఫోలేట్, పొటాషియం, మెగ్నీషియం, ఫాస్పరస్, ఐరన్, ఫైబర్ తోపాటు శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు లభిస్తాయి. ఇవన్నీ శరీరానికి అవసరమైన మూలకాలు. ప్రతి రోజు బత్తాయి రసం తాగడం వల్ల ఈ పోషకాలు నిత్యం అందుతాయి వేడి వల్ల శరీరం బలహీనంగా మారినప్పుడు గ్లాసంత బత్తాయి రసం తాగితే తక్షణం శక్తిని తిరిగి పొందే అవకాశం ఉంది. ఇది శరీరాన్ని ఉల్లాసంగా ఉంచుతుంది. వేడి వల్ల ఏర్పడే నీరసం, తలనొప్పి వంటి లక్షణాల నుంచి ఉపశమనం ఇస్తుంది. ఈ జ్యూస్ తాగడం వల్ల లోపలుండే వేడి తగ్గిపోతుంది. వేసవిలో అధికంగా కనిపించే హీట్ స్ట్రోక్ నుంచి రక్షణ లభిస్తుంది. శరీర ఉష్ణోగ్రతను స్థిరంగా ఉంచే సహజ మార్గాల్లో ఇది ఒకటి. విటమిన్ సి శరీరంలో రోగాలకు ప్రతిఘటించే శక్తిని పెంపొందిస్తుంది. ఈ పండు ద్వారా తీసుకునే జ్యూస్ ఈ శక్తిని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ప్రతిరోజూ కొద్దిపాటి బత్తాయి రసం తాగటం వల్ల మానసిక శక్తి కూడా ఉత్సాహంగా ఉంటుంది. ఈ డ్రింక్ తాగడం వల్ల చర్మంపై సహజమైన కాంతి కనిపిస్తుంది. వేసవిలో చర్మం పొడిబారే అవకాశం ఎక్కువగా ఉంటే.. బత్తాయి జ్యూస్ తాగడం ద్వారా చర్మం మృదువుగా, ఆరోగ్యంగా మారుతుంది. బత్తాయి రసం జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. మలబద్ధకం, గ్యాస్, అసిడిటీ వంటి సమస్యలను తగ్గించే గుణాలు ఇందులో ఉన్నాయి. వేసవిలో తక్కువ ఆహారం తీసుకునే సమయంలో జీర్ణక్రియ సహజంగా జరిగేందుకు ఇది ఎంతో మేలు చేస్తుంది వేసవిలో శరీరాన్ని చల్లగా ఉంచడం, శక్తిని నిలుపుకోవడం, చర్మ ఆరోగ్యం పరిరక్షించుకోవడం కోసం బత్తాయి జ్యూస్ నిత్యం తీసుకోవడం చాలా ఉపయోగకరం. సహజంగా లభించే ఈ రసం తాగడం వల్ల ఆరోగ్యం ఎంతో మెరుగుపడుతుంది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నానేరుగా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది)

## ఇవి తింటే కొలెస్ట్రాల్ కంట్రోల్ లో ఉంటుంది.. గుండెకు మంచిదంటున్నారు నిపుణులు..!



ప్రస్తుత కాలంలో చెడు కొలెస్ట్రాల్ సమస్య చాలా మందిని వేధిస్తోంది. ఇది గుండె ఆరోగ్యానికి ముప్పుగా మారుతోంది. ప్రాసెస్డ్ ఫుడ్ కు బదులుగా డ్రై ఫ్రూట్స్ తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. రోజూ కొన్ని గింజలను మితంగా తింటే శరీరానికి శక్తి లభించడంతో పాటు గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఇప్పటి జీవనశైలి కారణంగా కొలెస్ట్రాల్ స్థాయిలు బాగా పెరిగిపోతున్నాయి. పనిలో ఒత్తిడి, శారీరక శ్రమ తగ్గిపోవడం, వేళకు తినకపోవడం, సరైన ఆహారపు అలవాట్లు లేకపోవడం వంటి కారణాలు చెడు కొలెస్ట్రాల్ పెరగడానికి దారితీస్తున్నాయి. ఇది గుండె ఆరోగ్యానికి ముప్పుగా మారవచ్చు. ఈ సమస్యను ఎదుర్కోవడం కోసం సరైన ఆహారం తీసుకోవడం అవసరం. బాదంలో ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు, విటమిన్లు సమృద్ధిగా ఉంటాయి. రోజూ కొన్ని బాదం గింజలు నానబెట్టి తింటే.. శరీరానికి శక్తి అందడమే కాకుండా కొలెస్ట్రాల్ స్థాయిలు సమతుల్యంగా ఉంటాయి. బాదం వల్ల గుండె పనితీరు మెరుగవుతుంది. సహజమైన తీపి కలిగిన ఖర్జూరాల్లో పాలీఫినాల్స్ ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ తగ్గించడంలో సహాయపడతాయి. రోజూ 2 లేదా 3 ఖర్జూరాలు తినడం వల్ల గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో సహాయపడుతుంది. పిస్తా గింజల్లో పోషకాలు అధికంగా లభిస్తాయి. ఇవి శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తొలగించడంలో సహకరిస్తాయి. ఉదయాన్నే 5 నుంచి 6 పిస్తా తినటం వల్ల మంచి ఫలితాలు కనిపిస్తాయి. ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్స్ అధికంగా లభించే వాల్ నట్స్ గుండెకు ఎంతో మేలు చేస్తాయి. ఇవి మంచి కొవ్వులను పెంచుతూ.. చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించే లక్షణం కలిగి ఉంటాయి. ఎండుద్రాక్షలో సహజ తీపిదనంతో పాటు విటమిన్ లు, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. రాత్రిపూట నానబెట్టి ఉదయం తినటం చాలా మంచిది. జీడిపప్పులో హెల్తీ ఫ్యాట్స్ ఉన్నాయి. ఇవి శరీరంలో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సాయపడతాయి. అయితే ఎక్కువగా కాకుండా మితంగా రోజూ కొన్ని తీసుకోవాలి. ప్రూన్స్ ఎండబెట్టిన పండ్లు. ఇవి ఫైబర్‌తో నిండి ఉంటాయి. ఫైబర్ వల్ల కొలెస్ట్రాల్ కరిగిపోతుంది. వీటిని స్నాక్ లా లేదా సలాడ్ లో కలిపి తినొచ్చు. పెకాన్స్ అనే గింజల్లో అధికంగా ఫైబర్ ఉంటుంది. ఇవి చెడు కొలెస్ట్రాల్ తగ్గించి గుండెను కాపాడతాయి. శరీర బరువు నియంత్రించడంలో కూడా సహాయపడతాయి. శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పెరగడం అనేక సమస్యలకు కారణమవుతుంది. అలాంటి పరిస్థితులు ఎదురుకాకుండా ఉండాలంటే ప్రాసెస్డ్ ఫుడ్ కి బదులుగా డ్రై ఫ్రూట్స్ ను ఆహారంలో చేర్చాలి. ఇవి ఆరోగ్యంగా ఉండేందుకు సహాయపడతాయి, గుండెను కాపాడతాయి. ప్రతిరోజూ తగిన మోతాదులో తీసుకుంటే మెరుగైన ఆరోగ్యాన్ని పొందొచ్చు. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నానేరుగా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది)

# కగార్‌పై కొత్త ప్రతిపాదనలు



'ఆపరేషన్ కగార్' కాల్పుల విరమణను కోరుతూ మావోయిస్టు పార్టీ ఇటీవల కేంద్ర ప్రభుత్వానికి చేసిన ప్రతిపాదనకు భిన్నంగా ఇప్పుడు కొన్ని కొత్త ప్రతిపాదనలు ముందుకువచ్చాయి. 'శాంతి చర్చల కో ఆర్డినేషన్ కమిటీ' పేరిట వచ్చిన ఆ ప్రతిపాదనలో గమనార్హమైన విశేషం ఒకటున్నది. శాంతిచర్చలు జరగవలసింది తమకు, ప్రభుత్వానికి మధ్య అన్నది మావోయిస్టుల వైఖరి కాగా, వారితో మాత్రమే కాదని, ఆదివాసీలతో, పౌరహక్కుల వారితో కూడానని ఈ కమిటీ కోరుతున్నది. ఈ మాటల అర్థ తాత్పర్యాల్లోకి వెళ్తే మనకు అనేకం కన్పిస్తాయి. ఆ చర్చలోకి వెళ్లేముందు కొన్ని మాటలు చెప్పుకోవాలి. కమిటీ వారు తమ లేఖను కేంద్ర ప్రభుత్వానికి గాక కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గేకు పంపారు. కాల్పుల విరమణ కోసం కేంద్రాన్ని ఒత్తిడి చేయాలని, ఈ విషయం 'ఇండియా' కూటమిలోని పార్టీల దృష్టికి కూడా తీసుకువెళ్లాలని కోరారు. ఈ మేరకు ఖర్గే ఏమి చేయగలరో వేచి చూడవలసి ఉంటుంది. కమిటీ లేఖలో కాల్పుల విరమణ, శాంతి చర్చల ప్రస్తావనలు మాత్రమే లేవు. 'దశాబ్దాలుగా ఆ ప్రాంతాల్లో కొనసాగుతున్న దోపిడీ, భూముల స్వాధీనం, ప్రజా సమస్యల పట్ల వ్యవస్థల నిర్లక్ష్యం, తదితర కారణాల వల్ల ఈ విస్తృత పరిస్థితి తలెత్తటం' అనే ముఖ్యమైన మాట ఉన్నది. అదేవిధంగా, 'ఆదివాసీల రాజ్యాంగ హక్కుల కోసం పోరాడుతూ జైలుపాలైన ఆదివాసీ నేతలు, ఇతర హక్కుల నేతల' గురించి కూడా పేర్కొన్నారు. నక్సలిజం విషయం ఆషామాషీ వ్యవహారం కాదు. అందుకు గల కారణాలు, చరిత్ర చాలా ఉన్నాయి. అది తేలికగా తేలేది కాదు. కేవలం కాల్పులు, వాటి విరమణలకు పరిమితమైనది కాదు. ఇదంతా రాయటం ఎందుకంటే, ఆదివాసీ ప్రాంతాల్లో 'దశాబ్దాలుగా' జరుగుతున్నదంతటి దానిలో ఆరంభ పాత్ర, దీర్ఘకాల పాత్ర మల్లికార్జున ఖర్గే పార్టీది. అందువల్ల కమిటీ వారు సమస్యను ఆ పార్టీ దృష్టికి తీసుకుపోవడానికి అనటం లేదు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పాత్ర తప్పదు. కానీ, కాంగ్రెస్ పార్టీ ఒకవేళ కేంద్రంపై ఒత్తిడి తెచ్చి కాల్పుల విరమణకు ప్రయత్నిస్తూనే, మరోకవైపు అసలు నక్సలిజానికి కారణాలు? తాము పాలించిన దశాబ్దాల కాలంలో వాటి పరిష్కారానికి చేసిన ప్రయత్నాలు? వాటి నికర ఫలితాలు? ఆ ఉద్యమం అణచివేతకు స్వయంగా తాము తీసుకున్న చర్యలు 'ఆపరేషన్ కగార్'కు ఏ విధంగా భిన్నమైనవి? నక్సలిజం సమస్య పరిష్కారానికి తమతో పాటు తమ 'ఇండియా' కూటమి మిత్రుల సమగ్రమైన విధానం ఏమిటి? దానిని తాము పాలిస్తున్న రాష్ట్రాలలో అమలుపరచగలరా? ఒకవేళ భవిష్యత్తులో కేంద్రంలో అధికారానికి వచ్చినట్టయితే ఆ విధానం కొనసాగించగలరా? ప్రస్తుతానికి మోదీ ప్రభుత్వానికి ఆ కోణం నుంచి చేయగల ప్రతిపాదనలేమిటి? అనేవి కూడా చర్చించి ఒక విధానం రూపొందించి, ఆదివాసీలకు, తక్కిన దేశానికి వివరించటం అవసరం. అప్పుడు, కాంగ్రెస్ పార్టీ వెనుకటి రికార్డు ఎట్లున్నా, భవిష్యత్తు గురించి, వారి విధానాలపై, నిజాయితీపై దేశం చర్చించి అర్థం చేసుకునేందుకు, వారిని నమ్మాలో లేదో తేల్చుకునేందుకు వీలు కలుగుతుంది. లేనట్టయితే, ఏఐసీసీ అధ్యక్షుడు అనేకానేక ఇతర విషయాలలో వలెనే ఈ కమిటీ అంశంలో నూ కేంద్ర ప్రభుత్వానికి ఒక మొక్కుబడి లేఖ రా సి చేతులు దులుపుకోవటం అవుతుంది. ఇంత కూ కమిటీ వారు ఆయనకు నేరుగా కాక బహిరంగ లేఖ రాసినందున, అది ఆయన పట్టించుకునేది లేనిదీ తెలియదు. లేక, కమిటీ వారు ఆ లేఖ ను తనకు నేరుగా కూడా పంపుతారేమో తెలియ దు. అదెట్లా జరిగినా, పైన అనుకున్నట్టు, కాంగ్రెస్ నాయకత్వం ప్రభుత్వ నాయకత్వానికి లేఖ రాస్తూనే, పైన పేర్కొన్న విధానపరమైన స్పష్టతలు ఇవ్వటం అవసరం. లేనట్టయితే, తాము రాష్ట్రాల లో, కేంద్రంలో పాలించిన ప్రతిసారీ ఆదివాసీల పీడన, అణచివేత కొనసాగినట్టు, మున్ముందు కూ డా ఆ పనిచేయబోరన్న కనీసపు ఆశాభావమైనా ఆదివాసీలకు, తక్కిన సమాజానికి కలుగబోదు. కాల్పుల విరమణ, శాంతి చర్చల ప్రయత్నాలలో కొట్టవచ్చినట్టు కనిపిస్తున్న కొరత ఒకటున్నది. ఇందులో స్వయంగా ఆదివాసీ సంఘాలు, ప్రజా ప్రతినిధులు, ఇతర ప్రముఖుల పేర్లు కనిపించటం లేదు. వారి కోసం కృషిచేసే మైదాన ప్రాంతాల వారు మాత్రం అనేకులున్నారు. ప్రస్తుత కో ఆర్డినేషన్ కమిటీ ఆదివాసీ గ్రూపులు, ఆదివాసీ నేతలు అంటూ మాట్లాడటం బాగున్నది గాని, ఆ లేఖ సంతకందార్లలో ఆదివాసీలు కనిపించరు. ఇతరత్రా స్వయంగా ఆదివాసీలు కొన్ని చిన్న బృందాలుగా ఏర్పడి ఈ చర్చలలో పాల్గొంటున్నారు. అది ఆహ్వానించదగినది. కానీ, అవి ప్రాచుర్యం లేని చిన్న గ్రూపులు అయినందున ఎవరి దృష్టికి రావటం లేదు. మావోయిస్టు పార్టీ తనదే సర్వాధిపత్యం అనుకుంటుంది గనుక, ఆదివాసీలను అనుచరులుగా మాత్రమే చూస్తుంది గనుక, తమ అనుబంధ పౌరహక్కుల సంస్థలలోనూ వారిని ముందుకు తీసుకురాకపోవటాన్ని అర్థం చేసుకోవచ్చు. కానీ, మైదాన ప్రాంత మేధావులు కూడా ప్రస్తుత కో ఆర్డినేషన్ కమిటీ తరహాలో వారికి చోటు కల్పించరు కాల్పుల విరమణ, శాంతి చర్చల ప్రయత్నాలలో కొట్టవచ్చినట్టు కనిపిస్తున్న కొరత ఒకటున్నది. ఇందులో స్వయంగా ఆదివాసీ సంఘాలు, ప్రజా ప్రతినిధులు, ఇతర ప్రముఖుల పేర్లు కనిపించటం లేదు. మరొక స్థాయిలో మాట్లాడాలంటే, ఆదివాసీ సమాజాలకు చెందిన ప్రజాప్రతినిధులు, విద్యావంతులు, ఎంతో కొంత సంపన్నులు అయినవారి సంఖ్య తక్కువేమీ కాదు. నక్సలిజం, దాని అణచివేతలు మొదలై సాగుతున్న ఐదున్నర దశాబ్దాల కాలంలో తమ సమాజాన్ని కాపాడుకునేందుకు వారు చేసినదేమిటనేది వేరే విషాద చరిత్ర. అదే స్థితి 'ఆపరేషన్ కగార్' సందర్భంలోనూ కనిపిస్తున్నది. ఎప్పుడూ వినిపించని ఆదివాసుల గొంతు ఇప్పుడూ వినిపించటం లేదు. ఎవరూ వినిపించనివ్వటం లేదు. అందరికీ వారు ఒక ఇంధనం మాత్రమే. ఇంతకూ మావోయిస్టు పార్టీ కాల్పుల విరమణను కోరుతున్నది ఎందుకోసం? ప్రస్తుతం తీవ్రమైన ఒత్తిడిని ఎదుర్కొంటున్నందున ఈ గండం గడిచి గట్టెక్కేందుకా లేక, ఒకవేళ మోదీ ప్రభుత్వం నిజంగానే కాల్పులు విరమించి చర్చలకు ఆహ్వానిస్తే భవిష్యత్తుకు సంబంధించి అజెండా ఏమైనా ఉన్నదా? తమ అజెండా రాజ్యాంగపరమైన పరిపాలన, సంస్కరణల పరిధిలో ఉండి అందుకు ప్రభుత్వం అంగీకరిస్తే ఉద్యమ విరమణగా ముగుస్తుందా? ఆయుధాలను వదలటమవుతుందా? ప్రజాస్వామ్య వ్యవస్థలో ఆయుధాలకు తావులేదన్న వాదన ప్రభుత్వం నుంచి వస్తే ఏం చేస్తారు? అట్లాగాక, తమ అజెండాలో ప్రస్తుత రాజ్యాంగాన్నీ, వ్యవస్థనూ అంగీకరించబోము, కనుక ఆయుధ విరమణ ఉండదు, కాల్పుల విరమణ మాత్రమే అన్నది అజెండా అవుతుందా? ప్రస్తుతం తమ వైపు నుంచి ఆరు నెలలు ప్రకటించింది కాల్పుల విరమణే గాని ఆయుధాలు పక్కనపెట్టడం కాదు, విసర్జించటమూ కాదు. అటువంటి స్థితిలో, ప్రస్తుతం పూర్తి పైచేయిగా ఉన్న ప్రభుత్వం కాల్పుల విరమణకు ఎందుకు అంగీకరిస్తుందసలు? పోరాట విరమణ జరుగదు, కాల్పుల విరమణ మాత్రమే అంటే అమిత్ షా ఒప్పుకొంటారా? రాజ్యాంగం, చట్టాల అమలు గురించి మాట్లాడటం ఒక పరిధి విషయం. అది ఎవరు ఎంతైనా మాట్లాడవచ్చు. కానీ రాజ్యాంగాన్ని, వ్యవస్థను నిరాకరించటమనే సిద్ధాంతం మౌలికంగా భిన్నమైనది. ఆ విషయమై ఏమి మాట్లాడుతారు? మేము నిరాకరిస్తాము, మీరు మాత్రం కట్టుబడండి అంటూ చేసే సూత్రీకరణలు మేధోపరంగా బాగానే ఉంటాయి. కాని వారే అనే 'బూర్జువా, దోపిడీ వ్యవస్థ' అందుకు అంగీకరిస్తుందనుకోవటం, ఆ ప్రకారం రకరకాల చతురమైన తార్కిక వాదనలు చేయటం పూర్తి అవాస్తవికమైన బలహీనత. ముందు కాల్పులు విరమించండి, రాజ్యాంగ విషయాలు, ఇతర విషయాలు తర్వాత కూర్చుని మాట్లాడుకోవచ్చుననటం తమ అమాయకత్వమైనా కావాలి, హోంమంత్రి అమిత్ షా అమాయకుడని భావించటమైనా కావాలి. పైగా ప్రభుత్వంతో తాము సమాన స్కంధ స్థితిలో ఉన్నామనే అవాస్తవిక, స్వీయ భ్రమాత్మక ధోరణి కూడా మావోయిస్టుల ప్రకటనలలో కనిపిస్తున్నది. అటువంటి టేబుల్ కేంద్రం- నాగాల చర్చల వంటి సందర్భాలలో చూశాం. రాజశేఖరరెడ్డి ప్రభుత్వ కాలంలో చూశాం. ప్రస్తుతం పరిస్థితి మోదీ పాలనలో పలు విధాలుగా మారింది. పార్టీ కూడా అనేక విధాలుగా బలహీనపడింది. కనుక సమాన స్కంధత లేదు. మరొకవైపు ఆదివాసీల సమస్య తీవ్రత మారలేదు. వారి సమస్యలు, పార్టీ వైఫల్యాలు, కేంద్రం తీవ్ర వైఖరి అనే మూడింటి మధ్య చిక్కుకొని ఆదివాసీలు అనునిత్యం బలవుతున్నారు. వ్యవస్థకు బలి కావటం ఒకటైతే, కనీసం ఇటీవలి సంవత్సరాల విఫల ఉద్యమానికి బలి కావటం మరొకటిగా ఉంది. కో ఆర్డినేషన్ కమిటీ తన లేఖలో, ఆదివాసీలను చర్చల్లో భాగస్వాములు చేయాలనే ప్రతిపాదనను తెచ్చి మంచిపని చేసింది. కాల్పుల విరమణ ఒక కోణమైతే, అంతకన్న అనేక రెట్లు ముఖ్యంగా, ఆదివాసీలు సంఘాలు, ప్రజాప్రతినిధులు, ఇతర ముఖ్యులు, వారికోసం కృషిచేస్తున్న మైదాన ప్రాంతాల ప్రముఖులూ మావోయిస్టు పార్టీకి సమాంతరంగా సమస్యలపై విడిగా ఒక అజెండాను, ఒక ఉమ్మడి బలమైన వేదికను రూపొందించుకొని గరిష్ఠ స్థాయిలో సాధించుకునేందుకు ప్రయత్నించగలిగితే ఉపయోగం ఉండగలదు. నక్సలైట్ ఉద్యమం ఒక దశ వరకు తన పోరాటాల ఒత్తిడితో ప్రభుత్వాల నుంచి ప్రజల కోసం ప్రత్యక్షంగా, పరోక్షంగా తగినన్ని సాధించిన మాట నిజం. కానీ, వివిధ కారణాల వల్ల ఆ దశ గడిచిపోయిందని గుర్తించాలి.

# సిందూర్ నిలిపివేతపై సందేహాలెన్నో



పహల్గాం ఉగ్రదాడి తర్వాత.. ఆ ఉగ్రదాడికి కారణమైన, ఉగ్రవాదులు, ఉగ్ర సంస్థలను పెంచిపోషిస్తున్న పాకిస్థాన్‌కు బుద్ధి చెప్పే ఉద్దేశంతో ప్రారంభించిన ఆపరేషన్ సిందూర్ దేశ ప్రజల్లో ఎన్నో ఆశలను రేకెత్తించింది. ఉగ్రవాదులందరినీ మట్టుబెడతారని, తద్వారా పహల్గాంలో అమరులైన అమాయక పర్యాటకుల ఆత్మ శాంతిస్తుందని, ఉగ్ర స్థావరాలకు అడ్డాగా మారిన పాకిస్థాన్ నుంచి ఆక్రమిత కశ్మీర్‌ను భారత్ స్వాధీనం చేసుకుంటుందని, తద్వారా భవిష్యత్తులో ఇక అక్కడి నుంచి ఉగ్రవాదుల చొరబాట్లు ఉండవని ప్రజలు భావించారు. సింధూ నది నీళ్లను ఆపివేసిన తర్వాత పాక్ కరువు కోరల్లో చిక్కుకొని కాళ్ల బేరానికి వస్తుందనే ప్రచారాలనూ దేశ ప్రజలు విశ్వసించారు. 1971లో బంగ్లా ఏర్పాటు చేసినట్టు బలుచిస్థాన్ ఏర్పాటువరకు మోదీ ప్రభుత్వం వెనుకడుగు వేయదని గాఢంగా నమ్మారు. దేశాన్నేలిన గత ప్రభుత్వాలు, పార్టీల చేతికానితనం వల్లె పాకిస్థాన్ రెచ్చిపోతుందని, నెహ్రూ తప్పిదం వల్లనే కశ్మీర్ సమస్య ఏర్పడిందని, ఇప్పుడు మోదీ పాక్‌కు బుద్ధి చెప్తాడని బీజేపీ ప్రచారం చేసింది. దానితో పాటు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఈసారి మోదీ కోసమైనా భారత్‌కు మద్దతు పలుకుతారని ప్రజలు నమ్మారు. అందుకే ఆపరేషన్ సిందూర్‌కు దేశ ప్రజలు మద్దతు తెలిపారు. ప్రతిపక్షాలు సైతం తమ రాజకీయ విభేదాలు, సైద్ధాంతిక వైరుధ్యాలను పక్కనబెట్టి ప్రభుత్వానికి మద్దతుగా నిలిచాయి. వరల్డ్ బ్యాంక్ (ఐఎంఎఫ్) మన అభ్యంతరాన్ని పెడచెవిన పెట్టి పాక్‌కు అప్పు ఇవ్వడం ద్వారా ముందే సంకేతాలిచ్చింది. ఈ విషయంలో మోదీ ప్రభుత్వం దౌత్యపరంగా విఫలమైంది. ఇక ఆపరేషన్ సిందూ ర్ జరిగిన మూడు రోజులు ఇస్లామాబాద్, కరాచీ, లాహోర్, ఫైసలాబాద్, గుజర్న్‌వాలా, పెశావర్, క్వెట్ట, రావల్పిండి, సియాల్కోట్, సర్గోద, బహావల్‌పూర్ వంటి పాక్‌లోని ప్రధాన పట్టణాలు మన సైన్యం చేసిన దాడులతో అతలాకుతలమయ్యా యి. పాక్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్, ఎయిర్ బేస్ లులంచ్ ప్యాడ్‌లు అన్ని ధ్వంసమయ్యాయి. మన దేశం ఇన్ని విజయాలు సాధించిన తర్వాత అమెరికా ఒత్తిడితో కాల్పుల విరమణకు ఒప్పుకోవడం యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. ఏ శాంతి ఒప్పందం లేకుండా, ఉగ్రవాదులను అప్పగించకుండానే కాల్పుల విరమణకు ఎందుకు ఒప్పుకున్నారో దేశ ప్రజలకు ప్రధాని మోదీ చెప్పాలి. పక్కలో బల్లెం లాంటి పాకిస్థాన్ పీక పిసికే ఒక సువర్ణావకాశాన్ని అమెరికా ఒత్తిడికి తలొగ్గి మాత్రమే వదులుకున్నామా? అనేది దేశ ప్రజల ముం దున్న అతిపెద్ద ప్రశ్న. 1971లో కూడా పాకిస్థాన్‌కు మద్దతుగా దాడి చేస్తామని అమెరికా బెదిరించింది. ఆ బెదరింపులను లెక్కచేయని ఇందిరా గాంధీ పాకిస్థాన్‌ను రెండు ముక్కలు చేయడాన్ని జనం ఇప్పుడు గుర్తు కు తెచ్చుకుంటున్నారు. ఈ కాల్పుల విరమ ణ కూడా మన దేశ ప్రధాని కాకుండా, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోషల్ మీడియాలో ప్రకటించడం యావత్ దేశానికే అవమానకరంగా ఉన్నది. ఆధునిక యుగంలో యుద్ధం ఎలా ఉన్నా దౌత్యనీతి, రాజనీతి ద్వారా మాత్రమే శత్రువును మన కాళ్ల దగ్గరికి తీసుకురాగలమని, ప్రజలను మతపరమైన భావోద్వేగాల కు గురిచేసి ఓట్లు దండుకున్నంత సులువుగా ప్రపంచ దేశాలు మనకు అండగా ఉంచుకోలేమని గుర్తెరగాలి. అంతేకాకుండా అమెరికా లాంటి దేశాలు తమ దేశ ప్రయోజనాలు, వ్యాపార ప్రయోజనాలకే పెద్దపీట వేస్తాయి కానీ, ఆలింగనాలకు మిత్రులైపోయి మనకు సహకరిస్తాయనుకోవడం అవివేకమే అవుతుంది. చరిత్రలో మనకంటే ముందు దేశా న్నేలిన ప్రధానులు, ప్రభుత్వాలు కూడా అప్పటి కాలమాన, దేశ అంతర్గత, అంతర్జాతీయ పరిస్థితులను బట్టి నిర్ణయాలు తీసుకున్నారు తప్ప బీజేపీ ప్రచారం చేసినట్టు వారికి ధైర్యం లేక కాదు, రాజనీతిజ్ఞత తెలువక కాదు. గత ప్రభుత్వాలను నిందించడం సులువే కానీ, ప్రభుత్వంలో ఉండి సంక్షోభాలు ఏర్పడినప్పుడు దేశాన్ని విజయం వైపు నడిపించడం అంత సులువు కాదన్న విషయాన్ని బీజేపీ నాయకులు, శ్రేణులు ఇకనైనా గమనించాలి. ఆపరేషన్ సిందూర్ విషయంలో అమెరికా జోక్యానికి అవకాశం ఇచ్చి మన దేశ అంతర్గత సమస్య అయిన కశ్మీర్ విషయంలో ఇతర దేశాలకు అవకాశం ఇచ్చినట్టయింది.

# రణ విరమణ ఎందుకు?



'ఒక్క సుముహూర్తాన ఉప్పొంగి భరతోర్వి' అన్నట్టుగా దేశం యావత్తు ఒకే మహదావేశమై పేనుకొని, మన సైన్యం శత్రు నిర్మూలనానికి సమస్త శస్త్రాస్త్రాలతో సమరోత్సాహంతో పూనుకొని అప్రతిహతంగా సాగిపోతుంటే హఠాత్తుగా విరమణ ఏమిటి? అమెరికా మధ్యవర్తిత్వమా? కాల్పుల విరమ ణా? తెల్లవార్లూ జరిపిన మధ్యవర్తిత్వంలో ఉభయపక్షాలు ఒప్పుకున్నాయట. ఇదీ అధ్యక్షుడు ట్రంప్ సామాజిక మాధ్యమం ద్వారా వెల్లడించిన మాట. ఈ మాట జాతి యావత్తునూ అవాక్కయ్యేలా చేసింది. ఇంతకూ కాల్పుల విరమణకు భారత్ ఎందుకు అంగీరించింది? దేశ ప్రజల్లో తీవ్ర తర్జన భర్జన. పహల్గాం ఉగ్ర ఘాతుకంతో సహనాన్ని కోల్పోయి న దేశం 'సమరమే' అని గర్జించింది. నేలరాలిన సిందూరం సాక్షిగా సైన్యం తుపానులా చెలరేగి శత్రు శిబిరాలను నిర్జించింది. ఇదొక చరిత్రాత్మకమైన సం దర్భం. భారత్ చర్యకు ఇంతకన్నా సానుకూల స్పం దన మరెన్నడూ రాదు. ఏ దేశమైనా తనకు పైచేయి గా ఉన్న తరుణంలో రణ విరమణకు సిద్ధమవుతుందా? అనేది దేశ ప్రజలను వేధిస్తున్న ఒక మహా ప్రశ్న. దేశమంతా ఒక్కతాటి మీదికి వచ్చి ఉన్మాదులను దునుమాడాలని, మరోసారి ఉగ్రవాదం తలెత్తకుండా కూకటివేళ్లతో సహా పెకిలించి వెయ్యమని ఆదేశించింది, ఆకాంక్షించింది. అదే సమయంలో శత్రుదేశమైన పాకిస్థాన్ కవ్వింపు కారణంగా సరిహద్దుల్లో ఘర్షణలు జరుగుతున్నాయి. ఇందులో ఒకదానిని మరొక దానినుంచి వేరుచేసి చూడటం సాధ్యం కాదనే ప్రజలు భావిస్తున్నారు. కకావికలమైపోయి శత్రువు అటూ ఇటూ పరుగులు తీస్తున్న సమయం ఇది. ఇంతకూ శత్రువులో పరివర్తన వచ్చిందా? మళ్లీ తన గడ్డ మీద ఉగ్రమూకలను పెంచిపోషించబోనని ఒప్పుకొన్నదా? తను చేసిన తప్పులకు అడ్డంగా దొరికిపోయినా శత్రువులో మార్పు రాలేదు. పైగా ఆ ధోరణి వీడను అని చాటి చెప్తున్న సందర్భం. అందుకు భారత్ జరిపిన ఆపరేషన్ సిందూర్‌లో మరణించిన ఉగ్రవాదుల అంత్యక్రియలకు పాక్ సైనికాధికారులు హాజరుకావడమే ఒక పెద్ద నిదర్శనం. శత్రువు మారలేదు. కథ కంచికి చేరలేదు. కానీ, ఇంతలో కాల్పుల విరమణా? అసలు ఈ అమెరికా మధ్యవర్తిత్వం అనేది ఎక్కడినుంచి వచ్చింది? సైన్యానికి చర్యలు తీసుకోవడంలో స్వేచ్ఛ ఇచ్చినట్టుగా కేంద్రం పదే పదే ప్రకటించిం ది. ఇప్పుడు సైనిక చర్య లక్ష్యసాధన దిశగా దూసుకుపోతుంటే హఠాత్తుగా కాల్పుల విరమణ అంటూ దానికి అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఏమొచ్చిం ది? ఇలాంటి సందర్భాల్లో ఇజ్రాయెల్ లాంటి మరే ఇతర దేశమైనా ఇందుకు ఒప్పుకొంటుందా? అనేది ఆలోచించాల్సిన విషయం. పైచేయి సాధించడానికి అవకాశం వచ్చిన ప్రతీసారి ఏదోరకంగా బయటి శక్తులు అడ్డుపడి కాల్పుల విరమణో, మరోటో తెరమీదికి తెచ్చి మొత్తం వ్యవహారాన్ని ఒక కొలిక్కి రాకుండా మురగబెడుతున్నాయనే విసుగు దేశంలో ఎప్పటినుంచో ఉన్నది. ఈసారి మరీ దారుణం ఏమిటంటే ట్రంప్ మనకు 'కామన్ సెన్స్' ఉందని కితాబిచ్చి మరీ భారత్, పాక్‌లను ఒకే గాటన కట్టడం! ప్రస్తుతం సైనికాధికారుల (డీజీఎంవో) స్థాయిలో కాల్పుల విరమణకు సంబంధించిన విధివిధానాల గురించిన చర్చలు జరుగుతున్నట్టుగా వార్తలు వెలుగుతున్నాయి. ఇవి సైనిక కార్యాచరణకే పరిమితం. కానీ, రాజకీయ లక్ష్యం అనేది ఒకటి ఉంటుంది. అంటే, ఈ సైనిక చర్య ప్రారంభించడానికి వెనుక గల భారతదేశపు ఆకాంక్ష మాటేమిటనేది ఎవరూ మరిచిపోరాదు. నిజమే, కశ్మీర్ అనేది దీర్ఘకాలికమైన వ్యవహారమే. కానీ, ఆపరేషన్ సిందూర్‌కు తక్షణ కారణం పాకిస్థాన్‌లోని ఉగ్ర శిబిరాలు పన్నిన పహల్గాం కుట్రే కదా! అవి మొత్తంగా ధ్వంసమైనట్టుగా, అదే సమయంలో పాకిస్థాన్ ఇంకెప్పుడూ ఉగ్రవాదులను పెంచి పోషించబోనని హామీ ఇచ్చినట్టుగా ఎక్కడైనా సూచనలు కనిపించాయా అంటే అవేమీ లేవు. ఇవాళ భారత ప్రజల మనసులను వేధిస్తున్న సంగతి ఇదే. కేంద్ర ప్రభుత్వం అమెరికా మధ్యవర్తిగా వచ్చినంత మాత్రాన ఎందుకు ఒప్పుకోవాలి? తనకున్న పైచేయి పరిస్థితిని ఎందుకు వదులుకోవాలి? అనేది ఇక్కడ కీలక విషయంగా నిలిచింది. భారత్‌లో సైన్యాన్ని నడిపించేది ఎప్పటికైనా పౌర నాయకత్వమే. కాకపోతే ఆ పౌర నాయకత్వం సైన్యాన్ని ప్రయోగించినందుకు ఆశించిన ఫలితాన్ని పొందిందా? చరిత్రలో ఇలాంటి అవకాశాలు కొన్నిసార్లే లభిస్తాయి. వాటిని ఎలా అందిపుచ్చుకున్నామనేది నాయకత్వ ప్రతిభకు గీటురాయి గా ఉంటుంది. ఈ నేపథ్యంలో కనీసం పాక్ నుంచి విస్పష్టమైన హామీలైనా పొందామా అనేది ప్రస్తుత నేపథ్యంలో ప్రశ్నార్థకమైపోయింది.'ఒక్క సుముహూర్తాన ఉప్పొంగి భరతోర్వి' అన్నట్టుగా దేశం యావత్తు ఒకే మహదావేశమై పేనుకొని, మన సైన్యం శత్రు నిర్మూలనానికి సమస్త శస్త్రాస్త్రాలతో సమరోత్సాహంతో పూనుకొని అప్రతిహతంగా సాగిపోతుంటే హఠాత్తుగా విరమణ ఏమిటి? అమెరికా మధ్యవర్తిత్వమా? కాల్పుల విరమ ణా? తెల్లవార్లూ జరిపిన మధ్యవర్తిత్వంలో ఉభయపక్షాలు ఒప్పుకున్నాయట. ఇదీ అధ్యక్షుడు ట్రంప్ సామాజిక మాధ్యమం ద్వారా వెల్లడించిన మాట. ఈ మాట జాతి యావత్తునూ అవాక్కయ్యేలా చేసింది. ఇంతకూ కాల్పుల విరమణకు భారత్ ఎందుకు అంగీరించింది? దేశ ప్రజల్లో తీవ్ర తర్జన భర్జన. పహల్గాం ఉగ్ర ఘాతుకంతో సహనాన్ని కోల్పోయి న దేశం 'సమరమే' అని గర్జించింది. నేలరాలిన సిందూరం సాక్షిగా సైన్యం తుపానులా చెలరేగి శత్రు శిబిరాలను నిర్జించింది. ఇదొక చరిత్రాత్మకమైన సం దర్భం. భారత్ చర్యకు ఇంతకన్నా సానుకూల స్పం దన మరెన్నడూ రాదు. ఏ దేశమైనా తనకు పైచేయి గా ఉన్న తరుణంలో రణ విరమణకు సిద్ధమవుతుందా? అనేది దేశ ప్రజలను వేధిస్తున్న ఒక మహా ప్రశ్న. దేశమంతా ఒక్కతాటి మీదికి వచ్చి ఉన్మాదులను దునుమాడాలని, మరోసారి ఉగ్రవాదం తలెత్తకుండా కూకటివేళ్లతో సహా పెకిలించి వెయ్యమని ఆదేశించింది, ఆకాంక్షించింది. అదే సమయంలో శత్రుదేశమైన పాకిస్థాన్ కవ్వింపు కారణంగా సరిహద్దుల్లో ఘర్షణలు జరుగుతున్నాయి.

# వంచన సరికాదు!



2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలకు అలవికానీ హామీలు ఇచ్చింది. వాటిలో పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీతో చేయించిన వరంగల్ రైతు డిక్లరేషన్ ప్రధానమైనది. ఇందులో రుణమాఫీ, రైతు భరోసా, క్వింటాల్ వడ్లకు రూ.500 బోనస్ వంటివి ఎన్నో ఉన్నాయి. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కాలం పూర్తయినా ఈ హామీలు అమలుకు నోచుకోకపోవడమే విడ్డూరం. రుణమాఫీ వంటి హామీని అమలు చేశామని గొప్పలకు పోతున్న కాంగ్రెస్ పార్టీ దాని అమలు కోసం తెచ్చిన జీవోలో మాత్రం పారదర్శకతను పాతర పెట్టింది. ఆ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం సేద్యం చేసిన రైతులందరికీ పట్టాదారు పాసు పుస్తకం ఆధారంగా రూ.2 లక్షల రుణమాఫీ అందాలి. కానీ, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవోలో రేషన్‌కార్డు లేకపోయినా, కుటుంబంలో ఒక చిరుద్యోగి ఉన్నా, పింఛన్‌దారున్నా రుణమాఫీ వర్తించదని ప్రభుత్వం విడుదల చేసిన జీవో సారాంశం. ఇలాంటి అర్థం పర్థం లేని నిబంధనల అమలు పేరుతో చాలామంది రైతులకు రుణమాఫీ అమలు కాలేదు. కొంతమందికి మాఫీ అయినా అది పూర్తిస్థాయిలో అమలు కాకపోవడం శోచనీయం. అంతేకాదు, రుణమాఫీ జాబితాలో అవకతవకలు చోటుచేసుకోవడంతో, తర్వాత ఆ జాబితాను వెబ్‌సైట్ నుంచి తొలగించారు. అయితే, రాష్ట్ర రైతాంగం ప్రభుత్వం రుణమాఫీ చేస్తుందనే ఆశతో ఎదురుచూడటం కారణంగా ఇటు రుణమాఫీ కాక, అటు వడ్డీలు, అపరాధ వడ్డీలు కలిసి ఇప్పుడు రుణం తడిసి మోపెడైంది. ఇదిలా ఉంటే రూ.2 లక్షలకు పైగా ఉన్న రైతులు నిబంధనల ఉచ్చులో చిక్కుకున్నారు. మాఫీ కాని ఈ రైతులు దాదాపు 25 శాతం ఉంటారు. కొన్ని గ్రామాల్లో ఆ శాతం ఇంకొంచెం ఎక్కువగానే ఉన్నది. ఎన్నికల ప్రచారంలో భాగం గా అటు రాహుల్‌గాంధీ, ఇటు రేవంత్ రెడ్డి వంటి కాంగ్రెస్ పెద్దల వాగ్దానాలను నమ్మి అప్పు చెల్లించని, అప్పు తెచ్చుకున్న రైతులకు వడ్డీలు, అపరాధ వడ్డీలు వెరసి భారమవుతున్నాయి. వారి పరిస్థితి రెంటికీ చెడ్డ రేవడిలా తయారైంది. ఖరీఫ్ సీజన్‌లో రైతుబంధు రాకపోయినా, కనీసం రుణమాఫీ అయినా వస్తుందని ఎంతోమంది రైతులు ఆశపడ్డారు. అందుకే రైతు భరోసా రూ.15 వేలు అని చెప్పి, రూ.12 వేలకు కుదించి అమలుచేసినా రైతులు రుణమాఫీని దృష్టిలో పెట్టుకొని పెద్దగా ఇబ్బంది పడలేదు. కానీ, రేవంత్ ప్రభుత్వం మూడున్నర ఎకరాల లోపున్న రైతులకే ఇప్పటివరకు భరోసా వేయడం ఆక్షేపణీయం. రైతు భరోసా సేద్యం లేని భూములకు తొలగించినా ఫర్వాలేదు? కానీ, వ్యవసాయ, రెవెన్యూ శాఖల మధ్య సమన్వయ లోపం కారణంగా అనేకమంది రైతులకు రైతుభరోసా అందడం లేదు. ఒక సర్వే నెంబర్ బ్లాక్ చేస్తే కొన్నిచోట్ల ఆ సర్వే నెంబర్‌లోని సేద్యం చేసే మొత్తం భూమికి రైతు భరోసా అందలేదు. గతంలో రైతుబంధు పడిన ప్రతీసారి సంబంధిత రైతు ఫోన్‌కు ప్రభు త్వం తరఫున మెసేజ్ వచ్చేది. ఇప్పుడలాంటి పరిస్థితే లేదు. దీంతో ప్రభుత్వం, అధికారుల మధ్య సమన్వయం లోపం ఏమైనా ఉన్నదేమోనన్న అనుమానాలు రైతుల్లో రేకెత్తుతున్నాయి. ఇక రాష్ట్రంలో ఉన్న లక్షలాది మంది కౌలు రైతులను రైతు భరోసాలో ఎక్కడా పరిగణనలోకి తీసుకోలేదు. ఇక ధరణి వెబ్‌సైట్‌లో దొర్లిన తప్పులను సరిదిద్దడమనే అంశం ప్రధానమైనది. ఈ విషయంలో రెవెన్యూ శాఖ అనేక సమావేశాలు పెట్టి రైతుల నుంచి చాలా సమాచారం సేకరించింది. ఒక కమిటీ కూడా వేసి నివేదిక తీసుకున్నది. ఎప్పుడో, నిజాం కాలం నాడు ఇచ్చిన సర్వే నెంబర్లనే ఆధునిక ప్రభుత్వాలు వాడుతూ వచ్చాయి. అవే సర్వే నెంబర్లకు అక్షరాలు, అంకెలు, బై నెంబర్లను ఇచ్చి కాలం వెళ్లదీస్తున్నారే తప్ప సమగ్ర సర్వే జరిపి కొత్త నెంబర్లు ఇవ్వలేదు. భూమి పొజిషన్ ఉన్న రైతుకు రికార్డులో భూమి లేదు, రికార్డులో భూమి ఉన్న రైతు ప్రస్తుతం ఆ భూమి పొజిషన్‌లో లేడు. ఇలా చాలా సమస్యలున్నాయి. కొత్తగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 'భూ మాత' వెబ్‌సైట్ పైలట్ ప్రాజెక్టుగా కొన్ని మండలాల్లో కార్యరూపం దాల్చిందే తప్ప పూర్తిస్థాయిలో అమలుకావడం లేదు. తద్వారా రైతుల భూములకు రక్షణ కరువైంది. గ్రామస్థాయిలో పలుకుబడి ఉన్న రాజకీయ నాయకుల హస్త లాఘవం ఈ భూముల విషయంలో పనిచేస్తున్నది. ఫలితంగా రైతులు తమ భూములు తాము సాగు చేసుకోవడం కోసం పోలీస్‌స్టేషన్, కోర్టుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితులు దాపురించాయి. కాబట్టి, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా వాగ్దానం చేసిన విధంగా సమగ్ర భూ సర్వే ద్వారా రైతుల భూములను స్థిరీకరించాలి. అంతేకాదు, రుణమాఫీ, రైతు భరోసా విషయంలో భేషజాలకు పోకుండా రైతులకు సరైన న్యాయం చేయాలి.

# దీర్ఘకాలిక భాషా విధానం కావాలె



తెలుగు మన మాతృభాష. అయినా, ఇతర భాషలకు దక్కే గౌరవం మన మాతృభాషకు దక్కడం లేదని తెలంగాణ హైకోర్టు జడ్జి ఒకరు ఇటీవల ఆవేదన వ్యక్తం చేశారు. తమిళనాడులో ప్రజలకు ఎన్ని భాషలు వచ్చినా వారు తమిళంలోనే మాట్లాడుతారు. కానీ, ఇక్కడేమో ఆంగ్లంలో మాట్లాడినవారికే ఎక్కువ గౌరవం ఇస్తారు. ఇది నా స్వీయ అనుభవం కూడా. తెలుగులో గ్రూప్-1 పరీక్ష రాసినవారికి తక్కువ మార్కులు వచ్చాయన్నది ప్రధాన ఆరోపణ. దీనికి కారణమేమిటో స్పష్టత ఇవ్వాలి. తెలుగు మూల్యాంకనం చేసేవారి ప్రావీణ్యం, ప్రాతిపదిక ఏమిటో చెప్పాలని టీజీపీఎస్సీని ఈ సందర్భంగా ఆదేశించారు. భాష బోధనలో పిల్లలు సాహిత్య, సామాజిక, సాంఘిక, నైతిక విలువలు, చక్కటి సంభాషణా నైపుణ్యం, సమాచార లేఖనా నైపుణ్యం అలవడుతాయి. మాతృభాష బోధనలో అర్థవంతమైన నైపుణ్యం, సృజనాత్మకత, ఆత్మగౌరవం, ఆత్మ విశ్వాసం, దేశభక్తి వంటివి అలవడుతాయి. మాతృభాష నైపుణ్యం, ఇతర భాషల విధానం పట్ల ప్రజలు, ప్రభుత్వాల తీరుకు గ్రూప్-1 సంఘటన ఒక నిదర్శనం. భావ, జ్ఞాన ప్రసారానికి భాష వాహికగా ఉంటుంది. ఒక జాతి మనుగడ భాషపైనే ఉంటుంది. ప్రజల వ్యవహారంలో, విద్య ద్వారా భాష ప్రధానంగా కాపాడబడుతుంది. ప్రజల భాష ముఖ్యంగా వారి జీవన వ్యవహారంలో, సంస్కృతి, నాగరికత, వారి నిత్య కార్యకలాపాలు, విజ్ఞాన, సారస్వతం, కళల్లో నిక్షిప్తమై ఉంటుంది. దీన్ని వారసత్వంగా తర్వాతి తరానికి అందజేయబడుతుంది. మనిషిని ఉన్నతంగా తీర్చిదిద్దేది విద్య. అలాంటి విద్యకు భాష జ్ఞాన వాహకంగానే పరిమితం కాదు, సృజనకు తోడ్పడే అతి ముఖ్యమైన సాధనం. ప్రహ్లాదుడు 'సారమెల్ల చదివితి తండ్రీ' అన్నట్టుగా మాతృభాషలో విద్యను అభ్యసించడం ద్వారా జ్ఞాన సముపార్జనతో పాటుగా అర్థవంతమైన అభ్యసన సాధ్యమవుతుంది. ప్రాచీన కాలం నుంచి ఇప్పటివరకు ప్రజల భాషకు తగిన గౌరవం లభించడం లేదు. భాష బహిరంగమైన విద్య ఒకప్పుడు రహస్యంగా దాచిపెట్టబడింది. ఆధునిక కాలంలో విద్య అందరికీ లభించే సమయానికి ప్రపంచ భాషలు మనుషుల మధ్య అనేక అంతరాలను సృష్టిస్తున్నాయి. మరీ ముఖ్యంగా గత అర్థ శతాబ్దంలో తీవ్ర మార్పులు వచ్చాయి. డెబ్బయ్యవ దశకం వరకు ఉర్దూ మాధ్యమంలో చదువు కొనసాగింది. తర్వాత తెలుగు మాధ్యమ పాఠశాలలు వచ్చాయి. 2012 తర్వాత ప్రభుత్వ ఆంగ్ల మాధ్యమ మోడల్ స్కూళ్లతో ప్రభుత్వం విద్యను పరిచయం చేసింది. ఇప్పుడు దాదాపుగా అన్ని ప్రభుత్వ పాఠశాలలు ఆంగ్ల మాధ్యమంలోనే ఉన్నాయి. అంటే, ఒక తరం చదివిన చదువు తర్వాతి తరానికి ఉపయోగపడటం లేదు. ఇది ప్రభుత్వాలు తీవ్రంగా ఆలోచించాల్సిన విషయం. దీర్ఘకాలిక ప్రణాళిక కలిగిన విద్యాప్రణాళిక సమాజానికి శ్రేయస్కరంగా ఉంటుంది. ఆంగ్ల మాధ్యమం లేదా ఇతర భాషలను నేర్చుకోవడమనేది ఐచ్ఛికంగా ఉన్నప్పటికీ.. విద్య, ఉపాధి, సామాజిక గౌరవం మూలంగా ప్రజలు మాతృభాషకు గౌరవం ఇవ్వడం లేదు. ఇది దీర్ఘకాలికంగా సమాజాన్ని గుణాత్మక దోషం వైపు నడిపించే అంశంగా పరిగణించాలి. ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి ఎదగడమే వివేకం అంటారు. తెలుగు భాష పరిస్థితి ఇప్పుడు అధోగతికి చేరుతుందన్నది భాషావేత్తల ఆందోళన. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ప్రపంచ తెలుగు మహాసభలు ఘనంగా జరిగాయి. ప్రథమ భాషగా 12వ తరగతి వరకు తెలుగును తప్పనిసరి చేయాలనుకున్నా వివిధ కారణాల వల్ల 10వ తరగతి వరకు మాత్రమే పరిమితం చేస్తూ పాలనాపర నిర్ణయం తీసుకున్నారు. ఇటీవల ఇంటర్మీడియట్ విద్యలో ద్వితీయ భాషగా తెలుగు స్థానంలో సంస్కృత భాష ప్రవేశపెట్టడం గురించి భాషావేత్తలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేయడం జరిగింది. వారి ఆవేదన, ప్రజల ఆవేదన అర్థవంతమైనది. భావి సమాజానికి విద్య ఒక్కటే చాలదు. విలువలు, సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవం, విలువలు గల సమాజ నిర్మాణానికి మాతృభాష అభ్యసనం తప్పనిసరి. ఇక్కడ సమాజం ఆలోచించాల్సింది ఉంది. ఎలాగూ విద్య మాధ్యమం ఆంగ్లభాషలోనే ఉన్నది. మాతృభాష ఒక విషయంగా కూడా చదవకపోతే వారు ఆత్మవిశ్వాసంతో ఎలా జీవించగలుగుతారు. భావ వ్యక్తీకరణ ఎలా చేయగలుగుతారు. సమాజంలోని సంక్లిష్టతలను, జీవిత సవాళ్లను ఎలా ఎదుర్కొంటారో ఆలోచించాలి. ఇంటర్మీడియట్ స్థాయిలో పిల్లలు కౌమార దశలో ఉంటారు. వారికి మాతృభాష తెలుగు తప్పనిసరి. భారతదేశంలో 2001 జనాభా లెక్కల ప్రకారం '14,130' మంది సంస్కృతం మాట్లాడుతున్నారు. భారతదేశంలో సంస్కృత భాష సాహిత్యపరంగా నిద్రాణమై ఉన్నది. ప్రజల వాడుక పరంగా మృత భాషగా ఉన్నది. మెకాలే మినిట్ ఆన్ ఎడ్యుకేషన్ కీలక విద్యాపత్రంతో భారతదేశంలో ఆంగ్లేయ విద్యా విధానాన్ని అమలు చేయడంతో ఆంగ్ల విద్యా బోధనకు పునాది, సంస్కృత భాషకు సమాధి కట్టబడింది. వలస పాలనలో పరిపాలనా భాషగా ఆంగ్లం ప్రోత్సహించబడింది. అప్పటివరకు భారతీయ విద్యాబోధనలో ఉన్న సంస్కృతం, అరబిక్, పర్షియన్ భాషలు కనుమరుగయ్యాయి. తెలుగు భాషకకు సంస్కృత భాషతో సమానమైన ప్రాచీన హోదా గుర్తింపు, రాజ్యాంగ గుర్తింపు ఉన్నది. ఆధునిక, సాంకేతిక ఉపకరణాలన్నీ చక్కగా తెలుగును ధరించాయి. కృత్రిమమేధ సైతం తెలుగు భాషను చక్కగా అర్థం చేసుకుంటున్నది. మారగలిగే స్వభావం ఉన్న భాష ఎప్పటికీ నిలబడగలుగుతుంది. సులువుగా వ్యాప్తిచెందుతుంది. ఆధాన ప్రధానాలతో తెలుగు భాష చక్కగా విస్తరించి, 2011 జనాభా లెక్కల ప్రకారం దేశంలో అధిక జనాభా మాట్లాడే భాషల్లో హిందీ, బెంగాలీ తర్వాత 2వ స్థానంలో ఉన్నది. తెలుగు రాష్ట్రాల్లో ఇంటర్మీడియట్ విద్యను అందించడానికి ఇంటర్మీడియట్ బోర్డును 1971లో స్థాపించారు. విద్యార్థులకు ప్రథమ భాషగా ఆంగ్లం, ద్వితీయ భాషగా తెలుగు, హిందీ, సంస్కృతం, ఉర్దూ, అరబిక్, ఫ్రెంచ్, తమిళం, కన్నడ, ఒరియా, మరాఠి.. తృతీయ భాషగా ఆప్షనల్ సబ్జెక్ట్స్ ఎంపిక చేసుకునే అవకాశం ఉంటుంది. అయితే తెలంగాణలో తెలుగు ద్వితీయ భాషగా, ఆప్షనల్ భాషగా విద్యార్థులు ఎంపిక చేసుకోవడమేమిటని చాలాకాలంగా విద్యావేత్తలు, మాతృ భాషాభిమాన సంస్థలు, వ్యక్తులు ఆందోళనను వ్యక్తంచేస్తూనే ఉన్నారు. అయినా విద్యావిధానం, ఉపాధి అవకాశాలు, తల్లిదండ్రుల ఆశల పేరుతో ఇన్నాళ్లు నెట్టుకొచ్చారు

# అదిరిపోయే లుక్‌తో కొత్త ఈవీ స్కూటర్.. మార్కెట్‌లో అమ్మకాల పూనకాలే



ప్రస్తుతం రోడ్లపై ఎక్కడ చూసినా ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు సర్రున దూసుకుపోతున్నాయి. పట్టణ వాసులతో పాటు గ్రామీణులు కూడా వాటిని కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతున్నారు. ప్రముఖ ద్విచక్ర వాహనాల తయారీ కంపెనీలన్నీ ఎలక్ట్రిక్ విభాగంతో పలు మోడళ్లను రూపొందించి మార్కెట్ లోకి విడుదల చేస్తున్నాయి. అలాంటి కంపెనీలలో టీవీఎస్ ఒకటి. దీని నుంచి విడుదలయ్యే వాహనాల కోసం ప్రజలు ఎదురు చూస్తుంటారనడం అతిశయోక్తి కాదు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఎలక్ట్రిక్ వాహనాలనూ టీవీఎస్ విడుదల చేస్తోంది. వాటిలో ఐక్యూబ్ ఒకటి. దీనికి కొనుగోలు దారుల ప్రశంసలు లభించాయి. ఈ నేపథ్యంలో ఈ కంపెనీ నుంచి ఐక్యూబ్ ఎస్టీ అనే ఎలక్ట్రిక్ స్కూటర్ విడుదలైంది. దీని ప్రత్యేకతలు, ఇతర వివరాలు తెలుసుకుందాం. టీవీఎస్ ఐక్యూబ్ ఎస్టీ డిజైన్ చాలా ఆకర్షణీయంగా కనిపిస్తోంది. ముందు భాగంలో ఐక్యూబ్ బ్యాడ్జ్ కింద ఎస్టీ అనే డెకెల్స్ ప్రత్యేకంగా కనిపిస్తున్నాయి. ముందు భాగంలో డీఆర్ఎల్ ఎల్ఈడీ హెడ్ ల్యాంపులు, టర్న్ ఇండికేటర్లు బాగున్నాయి. వెనుక భాగంలో టెయిల్ ల్యాంపుతో పాటు ఇండికేటర్, క్యూ పార్క్ అసిస్ట్ బ్యాడ్జీ ఆకట్టుకుంటున్నాయి. స్కూటర్ ఆన్ చేసినప్పుడు, చార్జ్ కోసం ప్లగ్ చేసినప్పుడు పవర్ యూనిట్ లోని టీవీఎస్ ఎలక్ట్రిక్ బ్యాడ్జీ నీలం రంగులోకి మారిపోతుంది. కొత్త ఎలక్ట్రిక్ స్కూటర్‌లో ఏడు అంగుళాల డిస్ ప్లే ఏర్పాటు చేశారు. జియోఫె?న్సింగ్, రైడ్ డేటా విశ్లేషణ, టర్న్‌బైటర్న్ నావిగేషన్ తదితర స్మార్ట్ ఫీచర్లు అందించడానికి ఫోన్‌తో కనెక్ట్ చేసుకోవచ్చు. ఎడమవైపు హ్యాండిల్‌పై ఉన్న జాయ్ స్టిక్‌తో చాలా సులువుగా నియం?త్రణ చేసుకోవచ్చు. దీనితో పాటు ఎడమవైపున హాజార్డ్ లైట్, పార్కింగ్ మోడ్, మోడ్ స్విచ్ కూడా ఏర్పాటు చేశారు. కొత్త టీవీఎస్ ఐక్యూబ్ ఎస్టీ స్కూటర్ 3.4 కేడబ్ల్యూహెచ్, 5.1 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్ ఎంపికలతో అందుబాటులోకి వచ్చింది. సింగిల్ చార్జ్‌తో సుమారు 110 కిలోమీటర్ల నుంచి 150 కిలోమీటర్ల వరకూ ప్రయాణం చేయవచ్చు. కేవలం నాలుగు గంటల సమయంలో బ్యాటరీని సున్నా నుంచి 80 శాతం వరకూ చార్జింగ్ చేసుకునే అవకాశం ఉంది. నగరంలో ప్రయాణానికి అనువుగా ఈ స్కూటర్‌ను తయారు చేశారు. టీవీఎస్ విడుదల చేసిన ఐక్యూబ్ ఎలక్ట్రిక్ స్కూటర్ ఇప్పటికే మార్కెట్‌లో విక్రయాల పరంగా దూసుకువెళుతోంది. దీన్ని పూర్తిగా చార్జింగ్ చేస్తే సుమారు 75 కిలోమీటర్ల రేంజ్ ఇస్తుంది. దాని కొనసాగింపులో భాగంగా ఐక్యూబ్ ఎస్టీని తీసుకువచ్చారు. కొత్త స్కూటర్‌లో 32 లీటర్ల బూట్ స్పేస్ అదనపు ప్రత్యేకత. ముఖ్యంగా మెరుగైన డిజైన్, అధునాతన ఫీచర్లు, మంచి పనితీరుతో టీవీఎస్ కొత్త స్కూటర్ ఆకట్టుకుంటోంది.

# రేమండ్ నుంచి మరో కొత్త కంపెనీ..


## వాటాదారులకు ఎంత లాభమంటే



ప్రముఖ టెక్స్‌టైల్స్ వ్యాపార దిగ్గజం రేమండ్ కంపెనీ గురించి మన దేశంలో ప్రత్యేకంగా చెప్పనవ్వసరం లేదు. ఈ సంస్థ తయారు చేసిన వస్త్రాలకు ఎంతో డిమాండ్ ఉంటుంది. హుందాతనానికి, స్టైల్‌కు ప్రతీకగా రేమండ్ వస్త్రాలు నిలుస్తాయి. ఈ నేపథ్యంలో ఆ కంపెనీ కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టింది. రియల్టీ బిజినెస్ విభాగాన్ని విడదీసి ప్రత్యేక విభాగంగా తయారు చేసింది. అంటే రేమండ్ లిమిటెడ్ (ఆర్ఎల్) నుంచి రేమండ్ రియల్టీ లిమిటెడ్ (ఆర్ఆర్ఎల్) విడిపోతోంది. ఈ నేపథ్యంలో ఆర్ఎల్ షేర్ హోల్డర్లకు కలిగే ప్రయోజనాలను తెలుసుకుందాం. రేమండ్ లిమిటెడ్ కంపెనీ తనలోని రియల్టీ బిజినెస్ విభాగాన్ని రేమండ్ రియల్టీ లిమిటెడ్ అనే పేరుతో ప్రత్యేక కంపెనీగా విడదీసింది. దీనికి కంపెనీ బోర్డు కూడా ఆమోద ముద్ర వేసింది. 2025 మే ఒకటి నుంచి ఈ డీమెర్జర్ అమల్లోకి వచ్చింది. దీంతో రేమండ్ రియల్టీ లిమిటెడ్ షేర్లు బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ), నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంచ్ (ఎన్ఎస్ఈ)లలో జాబితా చేయబడతాయి. నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్‌టీ) కూడా ఈ డీమెర్జర్‌ను ఆమోదించింది. రేమండ్ లిమిటెడ్ తీసుకున్న నిర్ణయంతో వాటాదారులకు మరింత లాభం కలుగుతుందని కంపెనీ చెబుతోంది. దేశ ప్రాపర్టీ మార్కెట్‌లో పురోగతి సాధించే అవకాశం ఉంటుంది. దీనిలో భాగంగా వాటాదారులకు 1:1 ప్రాతిపదికన షేర్లు జారీ చేస్తారు. అంటే రేమండ్ లిమిటెడ్‌లో వాటాదారులకు ఒక్క షేర్‌కు రేమండ్ రియల్టీ షేరును కేటాయిస్తారు. రేమండ్ లిమిటెట్ తీసుకున్న ఈ నిర్ణయం వెనుక అనేక బలమైన కారణాలున్నాయి. వ్యాపారాన్ని పునర్వ్యవస్థీకరించే విధానంలో భాగంగా ఈ డీమెర్జర్ జరిగినట్టు తెలుస్తోంది. ఎందుకంటే రేమండ్ లిమిటెడ్ మొత్తం ఆదాయంలో రియల్టీ వ్యాపారం దాదాపు 24 శాతం వాటా ఉంది. 2023-24లో విడిగా 43 శాతం వృద్ధితో సుమారు రూ.1,593 కోట్ల టర్నోవర్ సంపాదించింది. డీమెర్జర్‌కు సంబంధించి రేమండ్ లిమిటెడ్ వాటాదారులకు రేమండ్ రియల్టీ 6,65,73,731 ఈ?క్విటీ షేర్లను జారీ చేయనుంది. రియల్ వ్యాపారంలో మరింత ప్రగతి సాధించడం, కొత్త పెట్టుబడిదారులను ఆకట్టుకోవడం, వ్యూహాత్మక భాగస్వాములను చేర్చుకోవడానికి రేమండ్ రియల్టీ లిమిడెట్ అ?త్యంత ప్రాధాన్యం ఇవ్వనుంది. రేమండ్ రియల్టీ విభాగానికి థానేలో సుమారు వంద ఎకరాల భూమి ఉంది. మరో 40 ఎకరాలను అభివృద్ధి చేస్తున్నారు. అక్కడ సుమారు రూ.9 వేల కోట్ల విలువైన ప్రాజెక్టులు కొనసాగుతున్నాయి. వాటి నుంచి రూ 16 వేల కోట్లకు పైగా ఆదాయం ఆర్జించే అవకాశం ఉంది. గతంలో కూడా రేమండ్ తన హెూటల్ విభాగాన్ని విడదీసి ప్రత్యేక సంస్థగా తయారు చేసింది. తాజాగా రియల్టీ విభాగాన్ని కూడా వేరు చేసింది.

# 4 గంటల ప్రయాణం కేవలం 25 నిమిషాల్లోనే..

## త్వరలో హైపర్‌లూప్ రైలు



కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ మంగళవారం ఒక వీడియోను షేర్ చేస్తూ, హైపర్‌లూప్ ప్రయాణ మార్గాల్లో ఆధునిక మార్పులను ప్రోత్సహించే దిశగా ఇది ఒక ముఖ్యమైన అడుగుగా నిలుస్తుందని అన్నారు. ఐఐటీ మద్రాస్‌కు రెండుసార్లు ఒక్కొక్కరికి.. భారతదేశంలో మొట్టమొదటి హైపర్‌లూప్ ప్రాజెక్ట్ ముంబై పూణే మధ్య ప్రతిపాదించారు. ప్రస్తుతం ఈ దూరం 3-4 గంటల్లో చేరుకుంటుంది. అయితే హైపర్‌లూప్ ద్వారా ఈ ప్రయాణం కేవలం 25 నిమిషాల్లో పూర్తవుతుంది. నివేదిక ప్రకారం, 24 నుండి 28 మంది ప్రయాణికులు ఒక పాడ్‌లో కూర్చోవచ్చు. హార్ట్ హైపర్‌లూప్ మొదటి విజయవంతమైన పరీక్ష 2019లో జరిగింది. హైపర్‌లూప్ అనేది ఒక హై-స్పీడ్ రైలు. ఇది ఒక ట్యూబ్‌లోని వాక్యూమ్‌లో నడుస్తుంది. దీని గరిష్ట వేగం గంటకు వెయ్యి కిలోమీటర్ల వరకు ఉంటుంది. ఇందులో పాడ్‌లు వాక్యూమ్ ట్యూబ్ లోపల అయస్కాంత సాంకేతికతతో నడుస్తాయి. ఈ వ్యవస్థలో శక్తి వినియోగం చాలా తక్కువగా ఉంటుంది. అలాగే ఇది దాదాపు జీరో పోల్యూషన్‌ను ఉత్పత్తి చేస్తుంది. కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ మంగళవారం ఒక వీడియోను షేర్ చేస్తూ, హైపర్‌లూప్ ప్రయాణ మార్గాల్లో ఆధునిక మార్పులను ప్రోత్సహించే దిశగా ఇది ఒక ముఖ్యమైన అడుగుగా నిలుస్తుందని అన్నారు. ఐఐటీ మద్రాస్‌కు రెండుసార్లు ఒక్కొక్కరికి ఒక మిలియన్ డాలర్ల గ్రాంట్ ఇచ్చామని ఆయన అన్నారు. ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లడానికి మూడవసారి ఒక మిలియన్ డాలర్ల గ్రాంట్ ఇవ్వాల్సిన సమయం ఆసన్నమైంది. ఈ హైపర్‌లూప్ ప్రారంభంతో 300 కిలోమీటర్ల ప్రయాణాన్ని కేవలం 30 నిమిషాల్లోనే పూర్తి చేయవచ్చు అని అన్నారు. స్పానిష్ కంపెనీ గెల్రాస్ హైపర్‌లూప్ వ్యవస్థను అభివృద్ధి చేస్తోంది. యూరోపియన్ నగరాలను గంటకు 1000 కి.మీ వేగంతో అనుసంధానించడం దీని లక్ష్యం బెంగళూరు-చెన్నై మధ్య హైపర్‌లూప్ రైలును నడపడానికి రైల్వేలు ఒక ప్రణాళికపై పని చేస్తున్నాయి. రైల్వే మంత్రిత్వ శాఖ, ఐఐటీ మద్రాస్ ఈ సాంకేతికతపై పరిశోధనలు చేస్తున్నాయి. ఈ దూరాన్ని కేవలం 30 నుండి 40 నిమిషాల్లోనే అధిగమించవచ్చు. చైనా ఏరోస్పేస్ సైన్స్ అండ్ ఇండస్ట్రీ కార్పొరేషన్ హైపర్‌లూప్ ఆధారిత మాగ్లెవ్ రైలును అభివృద్ధి చేస్తోంది. 2025 నాటికి గంటకు 1000 కి.మీ. వేగంతో చేరుకునేలా ప్లాన్ చేస్తున్నారు అధికారులు.

# మరిన్ని వడ్డీరేట్ల కోతలు.. ఆరేండ్ల కనిష్ఠానికి రిటైల్ ద్రవ్యోల్బణం



**ఏప్రిల్‌లో 3.16 శాతానికి తగ్గిన ధరల సూచీ**

**వచ్చే ఆర్బీఐ ద్రవ్యసమీక్షల్లో రెపో కోతలకు అవకాశం**

న్యూఢిల్లీ, మే 13: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) కీలక వడ్డీరేట్లను మరింతగా తగ్గించేందుకున్న అవకాశాలు మెరుగయ్యాయి. గత నెలకుగాను రిటైల్ ద్రవ్యోల్బణం దాదాపు ఆరేండ్ల కనిష్ఠానికి తగ్గింది. ఏప్రిల్‌లో వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ) ఆధారిత ద్రవ్యోల్బణం 3.16 శాతంగా నమోదైనట్టు మంగళవారం విడుదలైన జాతీయ గణాంకాల కార్యాలయం (ఎన్ఎస్‌వో) డాటా చెప్తున్నది. 2019 జూలైలో 3.15 శాతంగా నమోదైంది. మళ్లీ ఆ దరిదాపుల్లోకి ధరల సూచీ ఇప్పుడే శాంతించింది. దీంతో రాబోయే ద్రవ్యసమీక్షల్లో రెపోరేటు ఇంకా దిగొస్తుందన్న అంచనాలు మొదలయ్యాయి. ఈ క్రమంలోనే ఈ ఏడాది ఫిబ్రవరి, ఏప్రిల్‌లో జరిగిన ద్రవ్యసమీక్షల్లో రెపోరేటును పావు శాతం (25 బేసిస్ పాయింట్లు) చొప్పున మొత్తం అర శాతం (50 బేసిస్ పాయింట్లు) తగ్గించింది. ఫలితంగా 6 శాతానికి దిగొచ్చింది.

**ఆర్బీఐ అనుకున్నట్టుగానే..**

ఈ ఆర్థిక సంవత్సరం (2025-26) దేశంలో రిటైల్ ద్రవ్యోల్బణం ఓవరాల్‌గా 4 శాతంగా ఉండొచ్చని ఆర్బీఐ అంచనా వేసింది. తొలి త్రైమాసికం (ఏప్రిల్-జూన్)లో 3.6 శాతంగా, రెండో త్రైమాసికం (జూలై-సెప్టెంబర్)లో 3.9 శాతంగా, మూడో త్రైమాసికం (అక్టోబర్-డిసెంబర్)లో 3.8 శాతంగా, నాల్గో త్రైమాసికం (జనవరి-మార్చి)లో 4.4 శాతంగా నమోదు కావచ్చన్నది. ఈ ద్రవ్యోల్బణం ఆధారంగానే ఆర్బీఐ విధానాన్ని ప్రకటిస్తుందన్నది తెలిసిందే. ఈ నేపథ్యంలో నెలవారీ గణాంకాలు అంచనాలకు తగ్గట్టుగానే వస్తుండటంతో వడ్డీరేట్లు ఇంకా తగ్గుతాయన్న అభిప్రాయాలు క్రమేణా పెరుగుతున్నాయి.ఎన్ఎస్‌వో డాటా ప్రకారం.. ఏప్రిల్‌లో కూరగాయలు, పండ్లు, పప్పుధాన్యాలు, ఇతర ప్రొటీన్ సమృద్ధి ఆహారోత్పత్తుల ధరలు శాంతించాయి. దీంతో ఆహార ద్రవ్యోల్బణం గత నెలలో 1.78 శాతంగానే ఉన్నది. 2021 అక్టోబర్ తర్వాత ఇదే తక్కువ. గతంతో పోల్చితే ఆలుగడ్డ, టమాట, చికెన్, జీరా వంటివాటి ధరలు తగ్గాయని ఎన్ఎస్‌వో చెప్పుకొచ్చింది. ఇక అంతకుముందు నెల మార్చిలో 2.69 శాతంగా, నిరుడు ఏప్రిల్‌లో 8.7 శాతంగా ఆహార ద్రవ్యోల్బణం ఉండటం గమనార్హం. అలాగే రిటైల్ ధరల సూచీ కూడా ఈ మార్చిలో 3.34 శాతంగా, గత ఏడాది ఏప్రిల్‌లో 4.83 శాతంగా ఉన్నట్టు ఎన్ఎస్‌వో ఈ సందర్భంగా తెలియజేసింది.

# పరిశ్రమలకు భూములేవి?



## టీజీఐఐసీలో నిలిచిన భూముల కేటాయింపు

## అధికార పార్టీ సిఫారసు ఉంటేనే దరఖాస్తుల పరిశీలన

హైదరాబాద్, మే 13 (నమస్తే తెలంగాణ): భారీగా పెట్టుబడులు తెస్తున్నట్టు, పారిశ్రామికరంగానికి పెద్దపీట వేస్తున్నట్టు ప్రభుత్వం పదేపదే చేస్తున్న ప్రకటనలు క్షేత్రస్థాయిలో మాత్రం ఆచరణకు నోచుకోవడం లేదు. గత సంవత్సరకాలంగా పరిశ్రమల కోసం భూముల కేటాయింపును టీజీఐఐసీ నిలిపివేయడమే ఇందుకు నిదర్శనమని పరిశీలకులు పేర్కొంటున్నారు. చిన్నచిన్న యూనిట్లు ఏర్పాటు చేసుకోవాలనుకునే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు భూముల కోసం టీజీఐఐసీ కార్యాలయం చుట్టూ చక్కర్లు కొడుతున్నారు. కేవలం ఎమ్మెల్యేలు, మంత్రుల సిఫారసు ఉన్నవారికి మాత్రమే భూములు విక్రయిస్తుండగా, ఎవరి సిఫారసు లేకుండా ఆన్‌లైన్‌లో చేసుకున్న దరఖాస్తులను పరిశీలించే నాథుడే లేకుండాపోయాడు. సొంత వ్యాపారాలపై దృష్టి పెడుతున్న యువత ఎంఎస్ఎంఈల ఏర్పాటుకు ముందుకొస్తున్నారు. పారిశ్రామికరంగంలో 95 శాతం సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలే (ఎంఎస్ఎంఈ) ఉన్నాయి. అత్యధికంగా ఉపాధిని కల్పిస్తున్నది కూడా ఈ పరిశ్రమలే. రూ.50 కోట్లలోపు పెట్టుబడి ఉన్న పరిశ్రమలన్నీ ఈ కోవలోకి వస్తాయి. వీటికి భూమి కూడా పెద్దగా అవసరం ఉండదు. సుమారు 500 గజాల నుంచి రెండు ఎకరాలలోపు భూమి ఉంటే చాలు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ప్రోత్సాహకాలు కూడా లభిస్తుండటంతో చాలామంది తమ అభిరుచులకు అనుగుణంగా ఏదో ఒక చిన్నతరహా పరిశ్రమను ఏర్పాటు చేసుకునేందుకు ముందుకొస్తున్నారు. వీరికి భూమి కొనుగోలు చేయడం అనివార్యం. టీజీఐఐసీ అభివృద్ధి చేసిన లేఔట్లలో భూములు కొనుగోలుచేస్తే న్యాయపరంగా ఎటువంటి చిక్కులు ఉండకపోవడంతోపాటు ప్రభుత్వం నుంచి రావాల్సిన రాయితీలు కూడా సులభంగా లభిస్తాయి. అందుకే ఎక్కువశాతం మంది ప్రైవేటుగా భూములు కొనుగోలు చేసే బదులు టీజీఐఐసీ పారిశ్రామికవాడలవైపే మొగ్గుచూపుతారు.

### సిఫారసు ఉన్నవారికే ప్రాధాన్యం

టీజీఐఐసీ దాదాపు ఏడాదికాలం నుంచి భూముల కేటాయింపు ప్రక్రియను పూర్తిగా నిలిపివేసింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాం లో పారదర్శకంగా భూముల కేటాయింపు జరిగేది. ఆన్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తులను వారంవారం పరిశీలించి అర్హతలకు అనుగుణంగా భూములు కేటాయించేవారు. వచ్చిన దరఖాస్తులను పరిష్కరించి భూముల కేటాయింపుకోసం గతంలో ప్రతివారం బోర్డు సమావేశాన్ని నిర్వహించేవారు. అయితే ఏడాదికాలంగా ఈ సమావేశాలు జరగక.. దరఖాస్తులన్నీ పెండింగులో ఉన్నాయి. అధికారపార్టీ ఎమ్మెల్యేలు, మంత్రుల నుంచి వచ్చిన సిఫారసుల ప్రకారమే భూముల కేటాయింపు జరుగుతున్నది తప్ప సొంతంగా ముందుకొచ్చేవారి దరఖాస్తులను ఆన్‌లైన్‌లో కూడా పరిశీలించడం లేదన్న ఆరోపణలు వస్తున్నాయి.

### మా ప్రయత్నం వృథా ప్రయాస

టీజీఐఐసీ కార్యాలయానికి వెళ్తే ఉన్నతాధికారులు ఎవరూ అందుబాటులో ఉండటంలేదని, కిందిస్థాయి అధికారులు పట్టించుకోవడంలేదని కొందరు పారిశ్రామికవేత్తలు తెలిపారు. ప్రైవేటుగా భూములు కొనుగోలుచేసి యూనిట్ పెట్టుకుందామంటే ప్రభుత్వం నుంచి రావాల్సిన సబ్సిడీలు వస్తాయో.. రావో అనే సందేహం ఉందని, అందుకే టీజీఐఐసీ చుట్టూ తిరుగుతున్నామన్నారు. తమ ప్రయత్నాలు వృథా ప్రయాసగానే మారుతున్నాయని వాపోతున్నారు.

### బీఆర్ఎస్ హయాంలోనే ల్యాండ్ బ్యాంక్%

ఒకవైపు పారిశ్రామికవాడల కోసం ప్రభుత్వం చేస్తున్న భూసేకరణ యత్నాలకు రైతులనుంచి వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. గత బీఆర్ఎస్ సర్కారు ప్రభుత్వ భూములతో కూడిన దాదాపు 1.50 లక్షల ఎకరాల ల్యాండ్‌బ్యాంక్‌ను సిద్ధం చేసింది. దాదాపు 156 వరకూ ఇండస్ట్రియల్ పార్క్‌లను నెలకొల్పి 28 వేల ఎకరాలకుపైగా భూములను పరిశ్రమలకు కేటాయించింది. చాలా పార్క్‌లలో మౌలిక సదుపాయాలు కల్పించి పరిశ్రమలకు కేటాయించాల్సి ఉంది. ప్రస్తుత ప్రభుత్వం ఆ దిశగా దృష్టి పెట్టకుండా కేవలం పెట్టుబడులు తెస్తున్నట్టు ఊదరగొడుతున్నది. స్థానికంగా అనేకమంది ఎంఎస్ఎంఈలు ఏర్పాటు చేసుకునేందుకు ముందుకొస్తున్నా%%
వారికి భూములు కేటాయించకుండా బహుళజాతి కంపెనీలు వస్తున్నాయంటూ ప్రచారం చేస్తున్నది. మల్టీ నేషనల్ కంపెనీలు రావాల్సిన అవసరం ఎంత ఉన్నదో, ఎంఎస్ఎంఈల ఏర్పాటుకు తోడ్పడాల్సిన అవసరం అంతకన్నా ఎక్కువ ఉందని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి.

# సూచీల్లో ప్రాఫిట్ బుకింగ్



**సెన్సెక్స్ 1,282, నిఫ్టీ 346 పాయింట్ల పతనం**

ముంబై, మే 13: దేశీయ స్టాక్ మార్కెట్ల ర్యాలీకి బ్రేక్‌పడింది. ఐటీ, వాహన, ప్రైవేట్ బ్యాంకింగ్ రంగ షేర్లలో ప్రాఫిట్ బుకింగ్ జరగడంతో మంగళవారం సూచీలు భారీగా నష్టపోయాయి. ఇంట్రాడేలో 1,386 పాయింట్లు నష్టపోయిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరికి మార్కెట్ ముగిసే సమయానికి 1,281.68 పాయింట్లు లేదా 1.55 శాతం నష్టపోయి 81,148.22 వద్ద ముగిసింది. 30 షేర్ల ఇండెక్స్ సూచీల్లో 25 సూచీలు నష్టపోగా, కేవలం ఐదు సూచీలు లాభాల్లో ముగిశాయి. మరోసూచీ ఎన్ఎస్ఈ నిఫ్టీ 346.35 పాయింట్లు లేదా 1.39 శాతం కోల్పోయి 24,578.35 వద్ద స్థిరపడింది. ఐటీ రంగ షేర్లు కుదేలయ్యాయి. దేశీయ ఐటీ దిగ్గజాల్లో ఒకటైన ఇన్ఫోసిస్ షేరు 3.54 శాతం నష్టపోయి టాప్ లూజర్‌గా నిలిచింది. ఐటీతోపాటు ఎఫ్ఎంసీజీ, వాహన రంగ షేర్లలో అమ్మకాలు అత్యధికంగా జరగడం సూచీల పతనానికి కారణమని జియోజిట్ ఇన్వెస్ట్‌మెంట్స్ హెడ్ వినోద్ నాయర్ తెలిపారు.

### కదంతొక్కిన రక్షణ రంగ షేర్లు

ఒకవైపు స్టాక్ మార్కెట్లు భారీగా నష్టపోయినప్పటికీ మరోవైపు రక్షణ రంగ షేర్లు కదంతొక్కుతున్నాయి. వరుసగా రెండోరోజు మంగళవారం పది శాతానికి పైగా పెరిగాయి. దీంట్లో భారత్ డైనమిక్స్ షేరు అత్యధికంగా 11 శాతానికి పైగా లాభపడింది. యాక్సిస్కేడ్స్ టెక్నాలజీ 5 శాతం, డాటా ప్యాటర్న్ 4 శాతం, భారత్ ఎలక్ట్రానిక్స్ 4 శాతం, హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ 3.81 శాతం, మిశ్రాధాతు నిగమ్ 3.44 శాతం, పారస్ డిఫెన్స్ అండ్ స్పేస్ టెక్నాలజీస్ 2.84 శాతం, డీసీఎక్స్ సిస్టమ్స్ 2.81 శాతం చొప్పున పెరిగాయి. డ్రోన్ల తయారీ సంస్థ ఐడియాఫోర్జ్ టెక్నాలజీ 9.26 శాతం ఎగబాకింది.

# గూగుల్ లోగోలో మార్పును గమనించారా..? ఇంతకీ ఏం మారిందంటే..?



ప్రముఖ సెర్చ్ ఇంజిన్ దిగ్గజం గూగుల్ లోగోలో స్వల్ప మార్పులు చేసింది. దాదాపు పదేళ్ల తర్వాత గూగుల్ తన ఐకానిక్ లోగోలోను మారుస్తూ నిర్ణయం తీసుకుంది. గతంలో ఉన్న లోగోలో ఎరుపు, పసుపు, ఆకుపచ్చ, నీలం బాక్సులుగా కనిపించేవి. దీనికి బదులుగా ఇకపై ఎరుపు పసుపు రంగులోకి, పసుపు ఆకుపచ్చ రంగులోకి, ఆకుపచ్చ నీలం రంగులోనే కొత్త గ్రేడియంట్ డిజైన్‌ను తీసుకువచ్చింది. అయితే, గూగుల్ త్వరలో మరికొన్ని ఆర్టిఫిషియల్ ఫీచర్స్‌ను పరిచయం చేయబోతున్నది. ఈ క్రమంలోనే కంపెనీ కొత్తగా గ్రేడియంట్ డిజైన్‌లోకి లోగోని మార్చినట్లు తెలుస్తున్నది. ప్రస్తుతం గూగుల్ లోగో ప్రస్తుతం ఐవోఎస్, పిక్సెల్ డివైజ్‌లలో కనిపిస్తున్నది. దాంతో పాటు గూగుల్ 16.18 బీటా వెర్షన్ ఉన్న ఆండ్రాయిడ్ డివైజ్‌లలోనూ ఈ లోగో కనిపిస్తున్నది. ఇదిలా ఉండగా.. గూగుల్ ప్రధానమైన వర్డ్‌మార్క్‌లో మాత్రం ఎలాంటి మార్పులు చేయలేదు. గూగుల్ ప్రస్తుతం తన ఉత్పత్తుల్లో ఏఐకి పెద్దపీట వేస్తున్నందున.. భవిష్యత్‌లో గ్రేడియంట్ డిజైన్‌ని ఇతర సేవలకు విస్తరించే అవకాశాలున్నాయని ఓ నివేదిక తెలిపింది. టెక్ దిగ్గజం 2015 తర్వాత తొలిసారిగా లోగోలో మార్పులు చేయడం విశేషం. గూగుల్ కొత్త లోగోపై సోషల్ మీడియా వేదికగా పలువురు స్పందించారు. కొందరు లోగో బాగుందని చెప్పగా.. తేడా ఏం కనిపించడం లేదని తెలిపారు. గూగుల్ లోగో మార్చారా? నాకు పాత లోగోనే ఇష్టమని.. కొత్తదానికంటే పాతదే బాగా కనిపిస్తుందని ఓ యూజర్ చెప్పాడు. ఏఐ, డిజిటల్ ఎక్స్‌పీరియన్స్ పెరుగుతున్న నేపథ్యంలో లోగోను మరింత డైనమిక్‌గా, స్క్రీన్ ఫ్రెండ్లీగా భావిస్తుందని.. జెమినీ వంటి గూగుల్ ఉత్పత్తుల దృశ్య శైలికి సరిపోతుందని మరో యూజర్ పేర్కొన్నారు.

# ఆ నగరాలకు విమాన రాకపోకలు బంద్.. ఎందుకంటే?




న్యూఢిల్లీ: గత నెల 22న పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్, పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ 7న పాక్‌తోపాటు పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్ర స్థావరాలపై ఆపరేషన్ సిందూర్ పేరుతో భారత్ దాడులకు పాల్పడిన విషయం తెలిసిందే. దీంతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తీవ్రస్థాయికి చేరాయి. పరస్పరం డ్రోన్లు, క్షిపణుల వర్షం కురిపించుకున్నాయి. ఈ నేపథ్యంలో పాక్ సరిహద్దుల్లో ఉన్న ఉత్తర, పశ్చిమ భారతదేశ నగరాల్లోని 32 ఎయిర్‌పోర్టులకు విమానయాన సంస్థలు తమ సర్వీసులను రద్దుచేశాయి . అయితే ఇరుదేశాలు కాల్పుల విరమణ ప్రకటించడంతో పరిస్థితులు క్రమంగా కుదుటపడుతున్నాయి. దీంతో ఎయిర్‌పోర్ట్ అథారిటీ కూడా ఆ 32 విమానాశ్రయాలను తిరిగి తెరవడంతో మళ్లీ విమానాల రాకపోకలు ప్రారంభమయ్యాయి. కాగా, సోమవారం రాత్రి అమృత్‌సర్‌తోపాటు పలు ప్రాంతాల్లో డ్రోన్లు కనిపించడంతో అప్రమత్తమైన ఎయిర్ ఇండియా, ఇండిగో విమానయాన సంస్థలు మరోసారి సర్వీసులను రద్దుచేశాయి. అమృత్‌సర్, జమ్ము, లేహ్, జోధ్‌పూర్, భుజ్, జామ్‌నగర్, చండీగఢ్, రాజ్‌కోట్‌కు మంగళవారం తమ సర్వీసులను నడపడం లేదని ఇండిగో ప్రకటించింది. భద్రతా కారణాల రీత్యా సర్వీసులను రద్దు చేసినట్లు వెల్లడించింది. అదేవిధంగా శ్రీనగర్, జమ్ము, అమృత్‌సర్, లేహ్, చండీగఢ్, రాజ్‌కోట్ నగరాలకు శనివారం (ఏప్రిల్ 17) రాత్రి 11.59 వరకు విమానాలను నడపడం లేదని తెలిపింది. 'ప్రయాణికుల భద్రతే తమకు అత్యంత ప్రాధాన్యం. దీనివల్ల మీ ప్రయాణ ప్రణాళికలకు అ ం త ్ రా య ్ ం ఏర్పడినప్పటికీ రద్దు చేయక తప్పడంలేదు. ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి క్షమాపణ చెబుతున్నాం' అని కంపెనీ ప్రకటించింది.

విజేత
ఆదివారం-23-నవంబర్-2025

## తెలంగాణ ప్రతిబింబం జానపద కళారూపం



తెలంగాణ జన జీవితంతో పెనవేసుకున్న జానపద కళారూపం పిట్టల దొర. సమాజంలో మంచిని చెప్తూ, చెడును వ్యంగ్యంగా ప్రశ్నిస్తూ, సమాజాన్ని మేల్కొలిపే నిజమైన వైతాళికులు ఈ తుపాకీ రాముడు.. ఈ జానపద కళారూపాన్ని బుడిగెజంగాలు ప్రదర్శించేవారు. మొదట్లో కూచిపూడి భాగవతులు ఈ జానపద వృత్తిని ఆశ్రయించి జీవనం కొనసాగించారు. నాటి తెలంగాణ సమాజంలో ప్రగల్భాలు పలికేవారు తరచూ తారసపడే రోజుల్లో ఇలాంటి కోతల రాయుళ్లను ఎండగట్టి, వారి నిజస్వరూపాన్ని బహిర్గతం చేసేవారు. ఇలాంటివాళ్లను చూసి నవ్వుకోవడం సమాజానికి పరిపాటి. కానీ, వారు చెప్పే విషయాలను విని కొందరైనా ఆలోచించే వ్యక్తులు లేకపోలేరు. చాలా జానపద కళారూపాల్లో హాస్యం పోషించబడుతుంది. కొంతైనా బూతు లేకపోతే కవిత్వాన్ని తిరస్కరించేవారు కూడా లేకపోలేదు. అలాంటిది జానపద కళారూపాల్లో హాస్యానికి ప్రత్యేక స్థానం కల్పించారు జానపదులు. తోలుబొమ్మలాటలలో, వీధి భాగవతాల్లో, జంగం కథల్లో, హరికథల్లో హాస్యాన్ని పోషించడానికి ప్రత్యేకమైన పాత్రలుండేవి. ఈ తుపాకీ రాముడి జానపద కళారూపంలో వేషధారణ కూడా ప్రత్యేకంగా ఉంటుంది. చారిత్రక నేపథ్యంగా చూసినా, సమాజ సంస్కృతి, సంప్రదాయబద్ధంగా చూసినా ఈ జానపద కళారూపం వాటిలో ప్రతిబింబిస్తుంది. తుపాకీ రాముని వేషం ధరించేవారు ఖాకీ రంగు ప్యాంటు, అదే రంగు పాత చొక్కా, తల మీద ఇంగ్లీషువాళ్లు ధరించే టోపీ, భుజం మీద కర్ర తుపాకీ, ఎడమ భుజానికి జోలె వేసుకొని, ఒక కాలు ప్యాంటు చివరను పైకి మడుస్తారు. కొంత మంది వేషంలో చిరిగిన మేజోళ్లు, పాత బూట్లు తొడుక్కొని, జేబులో బీడీలు పెట్టిన సిగరెట్ ప్యాకెట్టు పెట్టుకొని విచిత్రమైన వ్యక్తిలా సమాజానికి కనిపిస్తారు. దాదాపు తెలంగాణలోని అన్ని జిల్లాల్లో ఈ తుపాకీ రాములు కనిపిస్తారు. పూర్వ కాలంలో 'వెంకట్రాముడు' అనే బుడిగె జంగం కళాకారుడు ఈ తుపాకీ రాముడి వేషం ధరించి సమాజంలో తనకంటూ గొప్ప స్థానాన్ని ఏర్పర్చుకున్నాడు. ఈ జానపద కళారూపంలో వేషం వేసే ప్రతి ఒక్కరిని 'తుపాకీ వెంకట్రాముడు' అని పిలవడం పరిపాటిగా మారింది. రాజ్యాల విభిన్న పాఠాంతరాల సమన్వయంతో 'వెంకట' అనే పదం జారిపోయి తుపాకీ రాముడిగా వ్యవహరిస్తారు. ఈ తుపాకీ రాముడు జానపద కళారూపం వైయుక్తిక కళారూపం. ఒక్కరే ఈ కళారూపాన్ని ప్రదర్శిస్తారు. తన దగ్గర ఉన్న కర్ర తుపాకీతో కాకులు మొదలైన పక్షులను కాల్చినట్టు 'ఢాం' అని నోటితో శబ్దం చేస్తూ అందరినీ నవ్విస్తుంటాడు. కాబట్టి, క్రమేణా అతన్ని 'పిట్టల దొర' అని పిలవటం మొదలైంది. తెలంగాణ సమాజంలో 'అల్కోర్ సాబ్' అనే పేరుతో కూడా ఈ జానపద కళారూపం ప్రసిద్ధి. ఈ తుపాకీ రాముడు తన ప్రసంగాన్ని యుద్ధ పరాక్రమంతో మొదలుపెట్టి, దేశాన్ని పాలించే రాజు వద్ద ఉన్న మంత్రులను పరిచయ వాక్యం చేస్తాడు. అందరికంటే తానే రాజుకు అత్యంత సన్నిహితుడినని, రాజు తన సలహా తీసుకోకుండా ఏ పని తలపెట్టడని, తను లేకుంటే రాజుకు ఏ పని చేతకాదని చెప్పుకుంటాడు. తాను గల్లా వసూలకు బయల్దేరానని, ప్రజలందరికీ 'బంగ్లాలు' కట్టిస్తున్నానని, తన బంగ్ల (బంగళా) వద్ద ప్రజలకు విందు ఏర్పాటుచేశానని, ఆ విందు ఏర్పాట్లను వివరిస్తాడు. తన వద్ద ఉన్న బంగారాన్ని కుక్క ముడితే బావిలో పారేశానని, మీకు కావాలంటే మేలు రకానికి వడ్లను పంపిస్తానని, తన వద్ద ఉన్న వరి రకాలను చెప్తుంటాడు. తన అత్త పెండ్లి కోసం గల్లా వసూలు చేస్తున్నానని, దేశంలోని గొప్ప గొప్పవాళ్లు తన అత్తపెండ్లికి వస్తున్నారని, పెండ్లి ఏర్పాట్లు గొప్పగా చేస్తున్నానని చెప్తాడు. కాబట్టి ఊళ్లోవాళ్లంతా వెంటనే ఇంటికి మానెడు ధాన్యం కొలవాలని పురమాయిస్తాడు. హాస్యం పండించే విధంగా పైన పేర్కొన్న ఘట్టాలకు సంబంధించిన మాటలు వల్లిస్తూ, వాచికానికి అనుగుణమైన ఆంగికాన్ని అభినయిస్తాడు. ఈ వేషానికి సంబంధించిన ప్రసంగ పాఠానికి మించి, ప్రజల మెప్పు పొందటంలో విజయం సాధిస్తాడు. తుపాకీ రాముడు తన ప్రతాపాన్ని నవ్వు పుట్టించే విధంగా చాటుకుంటాడు. ప్రజలకు తాను కట్టించే బంగ్లాల గొప్పతనాన్ని ఈ విధంగా తెలియజేస్తాడు. 'ఇక్కడ ఊరి బైట ఇప్పుడు సర్కారు బంగ్లాలు గట్టిస్తున్న. పెద్ద పెద్ద బంగ్లలు వద్దున్నయి. వేదంత్రాల బంగ్లాలు. బంగ్లకొక్క లక్ష రూపాయల్ కర్చైపోతున్నయి. జద్దాల జిలేమాల్.. గాలివెడ్తె గల గల. వాన వడ్తె జల జల.. తుంగవి వాసాలు.. వరిగడి దూలాలు. వర్యాకు కప్పు, ఏపవి నిచ్చెన్లు, మీదికెల్లి వాన వడ్తా వుంటె, బంగ్లా కింది కెల్లి వాన నీళ్లు పడిపోతున్నయి. అటువంటి గట్టి బంగ్లాలు గట్టిపిస్తున్న ఇప్పుడు' అంటూ అపూర్వ, విచిత్రమైన బంగళాల నిర్మాణాన్ని వివరించి వినోదం కలిగిస్తాడు. బంగ్లా వద్ద ఇచ్చే విందు విశేషాలను ఇలా తెలుపుతాడు. 'బంగ్లా కాడ దావత్ జెయ్యనీకి బియ్యం గొండవొయిన. చెరువుల నానబోసి తూముకింద మంట బెట్టిన. పొట్టు పలావ్ జేసిన. తెడు చాయ్ జేసిపెట్టిన. చాలామందిని పిలువనంపిన. భోజనాలకు మొకం కడుక్కోని రమ్మంటే, కడుక్కోకనే వొచ్చింద్రు. వాళ్లకు ఏం కూరగాయలు వొండిపెట్న అనుకున్నావు మారాజా. అటువంటి కూరగాయలు మీరు గూడంగ ఎన్నడు రుచిచూసిందరు. అంత మంచి కూరగాయలు జేపిచ్చిన. పొవ్వాకిత్తుల పొగు సేపిచ్చిన, గాంచునూనె తాలింపేసిన. ఒక సంచి ఉప్పు బోసిన. ఒక మిరపకాయేసిన మారాజా. ఒక బస్త యాపకాయ దెచ్చిన. పచ్చిపులుసు పిసికి పెట్టినాను వాళ్లకు. పొట్ట నిండా అన్నం తినాల్నని జమ్మాకేమో ఇస్తార్లేసిన. తుమ్మాకేమో డొల్లలు గుట్టిచ్చిన. ముగ్గురి నడుమ ఒక్క మెతుకు ఇడ్సిపెట్టిన. పొట్ట నిండా తింటావున్నరు. పొట్ట మీద బట్టేసుకొని వచ్చింద్రు. బట్టెందుకంటే దిష్టి తగులకుంట మా రాజా. మిగిలిన అన్నమంతా పెంట మీద పారేస్తా ఉంటే కుక్కలుగూడంగ దింటలేవు' అంటూ కనీవినీ ఎరుగని రీతిలో భోజన పదార్థాలను వడ్డించిన, అద్భుతమైన విందును నవ్వులూరే విధంగా గబ గబా చెప్పుకొని పోతాడు. ఈ విధంగా తుపాకీ రాముని వేషం, పల్లె ప్రజలకు ఆనందాన్ని, హాస్యాన్ని అందిస్తూ, జానపద కళలలో విశిష్ఠమైన స్థానాన్ని సంపాదించుకున్నది.

## తల్లీకూతురి ప్రాణం తీసిన కూలర్.. కామారెడ్డి జిల్లాలో విషాదం



**ఎబిచ్కుంద(జుక్కల్), మే 10:** ఉక్కపోతతో ఉపశమనం పొందడానికి ఏర్పాటు చేసుకున్న కూలర్ తల్లీకూతురి పాలిట మృత్యుపాశమైంది. నిద్రిస్తున్న సమయంలో కూలర్‌కు కాలు తగలడంతో విద్యుత్తుషాక్‌కు గురై మృతిచెందారు. ఈ ఘటన కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలంలోని పెద్ద గుల్లా తండాలో చోటుచేసుకున్నది. జుక్కల్ ఎస్సై భువనేశ్వర్, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దగుల్లా తండాకు చెందిన శంకబాయి (34), ఆమె కూతురు శివాణి (14) శుక్రవారం రాత్రి కూలర్ పెట్టుకొని నిద్రించారు. కూలర్‌లో ఏదో సమస్య వచ్చి దానికి విద్యుత్తు సరఫరా కాగా.. నిద్రలో ఉన్న శివాణి ఎడమ కాలు కూలర్ నీటి తొట్టెలో పడింది. దీంతో విద్యుత్తు షాక్‌తో ఆమె కాలు పూర్తిగా కాలిపోయి అక్కడికక్కడే మృతి చెందింది. శివాణి పక్కనే నిద్రిస్తున్న తల్లి శంకబాయికి శివాణి ద్వారా విద్యుత్తు షాక్ తగిలి ఆమెకూడా మృతి చెందింది. ఇంటి బయట నిద్రించిన శంకబాయి కుమారుడు ప్రతిక్ శనివారం తెల్లవారుజామున ఇంట్లోకి వెళ్లి చూడగా తల్లీచెల్లెలు మృతిచెంది ఉండటంతో స్థానికులకు వెంటనే విషయం చెప్పాడు. తండావాసులు వెంటనే విద్యుత్తు సరఫరా నిలిపివేయించారు. శంకబాయి భర్త డ్రైవర్‌గా పని చేయడంతో ఆయన ఇతర ప్రాంతాలకు వెళ్లినట్టు స్థానికులు తెలిపారు. మరో కూతురు బంధువుల వద్దకు వెళ్లడంతో ప్రాణాపాయం తప్పిందని పేర్కొన్నారు. తల్లీకూతురు మృతితో తండాలో విషాదఛాయలు అలుముకున్నాయి. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

## నేనూ నా తండ్రిలాగా సైనికురాలినవుతా.. పాకిస్థాన్‌పై ప్రతీకారం తీర్చుకుంటా..




పాకిస్థాన్ శనివారం కాల్పుల విరమణకు అంగీకారం తెలుపుతూనే మాటతప్పింది. ఒప్పందం కుదిరిన మూడు గంటలకే దొంగదెబ్బ కొట్టింది. ఆర్ఎస్ పుర సెక్టార్ లో భారత్‌పై డ్రోన్‌లతో దాడులకు పాల్పడింది. ఈ దాడిని భారత సైన్యం సమర్థంగా తిప్పికొట్టింది. నేనూ నా తండ్రిలాగా సైనికురాలినవుతా.. పాకిస్థాన్‌పై ప్రతీకారం తీర్చుకుంటా.. పాకిస్థాన్ శనివారం కాల్పుల విరమణకు అంగీకారం తెలుపుతూనే మాటతప్పింది. ఒప్పందం కుదిరిన మూడు గంటలకే దొంగదెబ్బ కొట్టింది. ఆర్ఎస్ పుర సెక్టార్ భారత్‌పై డ్రోన్‌లతో దాడులకు పాల్పడింది. ఈ దాడిని భారత సైన్యం సమర్థంగా తిప్పికొట్టింది. ఈ పోరాటంలో ఆర్మీకి చెందిన ఇద్దరు జవాన్‌లు, బీఎస్ఎఫ్ కు చెందిన ఒక సబ్ ఇన్‌స్పెక్టర్ తోపాటు ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన సార్జెంట్ సురేంద్ర మోగా వీరమరణం పొందారు.

# టెలికం సంస్థలకు ఇక్కట్లే టారీఫ్‌ల పెంపుతో కొత్త ఏడాదిలో సవాళ్లే !

### శాట్కామ్ సర్వీసెస్‌తో ధరల యుద్ధానికి అవకాశం

దేశీయ ప్రైవేట్ టెలికం సంస్థలకు కొత్త ఏడాదిలో ప్రధానంగా రెండు సవాళ్లు ఎదురుకావచ్చన్న అంచనాలు గట్టిగా వినిపిస్తున్నాయి. ఈ ఏడాది ఆయా టెలికం కంపెనీలు టారీఫ్‌లను పెంచిన విషయం తెలిసిందే. అయితే ఇది రివర్స్ ఫైర్ అయిందన్న సంకేతాలు వస్తున్నాయి. ఈ క్రమంలోనే ప్రధాన టెలికం సంస్థల నుంచి కస్టమర్లు ఇతర సంస్థల్లోకి మారిపోతున్నారు. దీంతో వచ్చే ఏడాదీ ఈ జంపింగ్‌లుంటాయని ఇండస్ట్రీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. నిజానికి ఇప్పటికే రిచార్జ్ ప్లాన్ల ధరలు తారెత్తిస్తున్నాయి. అయినప్పటికీ ఖర్చులు పెరిగాయన్న కారణాలతో టెలికం ఆపరేటర్లు ధరల భారాన్ని కస్టమర్లపై మోపుతూనే ఉన్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఈ ఏడాది మధ్యలో ధరలు మరింత పెరగడంతో సబ్‌స్క్రైబర్ల సంఖ్య పెద్ద ఎత్తునే పడిపోయింది. రిలయన్స్ జియో, భారతీ ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియాల్లో చార్జీలు 10 నుంచి 26 శాతం మేర పెరిగాయి. దీంతో ఆయా సంస్థలు 2.6 కోట్ల కస్టమర్లను కోల్పోయాయని అధికారిక గణాంకాలు చెప్తున్నాయి. మరోవైపు దాదాపు 68 లక్షల కస్టమర్లు ప్రభుత్వ రంగ టెలికం సంస్థ బీఎస్ఎన్ఎల్ కనెక్షన్‌ను తీసుకున్నట్టు తేలింది. ఇప్పటికీ బీఎస్ఎన్ఎల్ 3జీ సర్వీసులనే ఇస్తుండగా, 4జీ సేవల విస్తరణ పనుల్లో ఉండటం గమనార్హం. అయినప్పటికీ కొత్త కస్టమర్లు వస్తున్నారంటే ధరల భారం ఏ స్థాయిలో ప్రైవేట్ కంపెనీలకు ప్రతికూలంగా మారిందో అర్థం చేసుకోవచ్చు.

**శాట్కామ్‌ల ఎంట్రీతో..**



వచ్చే ఏడాది శాటిలైట్ ఆధారిత సేవల సంస్థలతోనూ టెలికం కంపెనీలకు మార్కెట్‌లో భారీగానే పోటీ ఉండొచ్చన్న అంచనాలున్నాయి. ప్రధానంగా ఎలాన్ మస్క్ స్టార్‌లింక్ రాకతో ప్రస్తుతం టెలికం సంస్థలకు పెద్ద ఎత్తున ఆదాయాన్ని తెచ్చిపెడుతున్న డాటా వ్యాపారానికి ఎదురుదెబ్బేనన్న అంచనాలు వ్యక్తమవుతున్నాయి. శాట్కామ్ సర్వీసులతో ధరల యుద్ధానికి వీలుందని, డాటా ధరలు ఇంకా పడిపోవచ్చని చెప్తున్నారు. ఇదే గనుక జరిగితే ప్రైవేట్ రంగ టెలికం సంస్థలకు నష్టాలే. 5జీ సేవలను దేశవ్యాప్తంగా విస్తరిస్తూపోతున్న టెల్కోలు.. అందుకోసం రూ.70వేల కోట్లదాకా పెట్టుబడులు పెట్టాయి.

# మనం మనలా ఉండటమే విజయం



2025, మే 10వ తేదీన'పాకిస్థాన్! యుద్ధం చేయలేదుబీ చేయకుండా ఉండలేదుబీ చేస్తే ఉండేలా లేదు!' ధాము నర్మాల అనే జర్నలిస్ట్ మిత్రుడు రాసిన పై లైన్ ప్రస్తుత యధార్థ స్థితిని చెప్తున్నది. అయితే, పాక్-భారత్‌ల బలాబలాలుబీ అంతర్జాతీయ అంశాలుబీ దౌత్య పరిభాషబీ మతానికీ, ఉగ్రవాదానికీ సారూప్య వైరుధ్యాలు ఇవేవీ పట్టకుండా ఊగిపోతున్న రెండు శిబిరాలు మన దేశమంతా గోచరిస్తున్నయి. సామాజిక మాధ్యమాల్లో వీటి ప్రతినిధిత్వం స్పష్టంగా కనిపిస్తున్నది. 'భారతదేశం ఇంటాబయటా విధ్వంసానికి పాల్పడుతున్నది. యుద్ధం ఎవరికీ మంచిది కాదు%ో%' లాంటి సువచనాలు అలవోకగా దొరలిస్తున్నది ఒక శిబిరం. 'ఇదే అదను, పాక్‌ను నేలమట్టం చేయాలి' అంటూ ఊగిపోతున్నది మరొక శిబిరం. బీ.ఆర్. చోప్రా 'మహాభారత్' సీరియల్ కాలం లాగా మనం నిర్మోహంగా చూడగలిగితే చాలా విషయాలు స్పష్టమవుతయి. పాకిస్థాన్ కంటే మెరుగైన సమాజపు పౌరులుగా భారతీయులకు ఈ దృష్టి అవసరం. ఈ వ్యాసం ఆ ప్రయత్నంలో భాగమే. పహల్గాం ఊచకోత ఉగ్రవాదానికి, మతానికి హద్దు చెరిపివేసింది. మతం అడిగి, ఖురాన్ కల్మా చదవగలరో, లేదో అడిగి మరీ చంపడం ముమ్మాటికీ దారుణ హత్యలే. పాకిస్థాన్ మసీదుల్లో సైతం బాంబులు పేల్చి, సాటి ముస్లింలను బలిగొన్న సంఘటనల సందర్భంలో 'ఉగ్రవాదానికి మతం లేదు' అనగలిగే మా బోంట్లను పహల్గాం అశక్తులను చేసింది. గతంలో కూడా హిందూ-ముస్లిం మత ఘర్షణలు, కర్ఫ్యూలను మనం చూసినం. కట్టుబొట్టు చూసి పరస్పరం చంపుకొన్న విషాదం మనకు ఎరుకే. అయితే ఈ ధోరణి క్రాస్-బోర్డర్ టెర్రరిజానికి వ్యాపించడం కొత్త పరిణామం. భారత ప్రభుత్వం, సైన్యం ఈ అంశాన్ని చాలా లోతుగా చూడటం వల్లనే సంయమనంతో కూడిన ప్రతిచర్యకు దిగింది. పాక్ పౌరులే కాదు, పాక్ మిలటరీ స్థావరాలు సైతం తమ లక్ష్యం కాదంటూ ఉగ్రవాద శిబిరాలపై మాత్రమే దాడి జరిపింది. నెహ్రూ కాలం నాటి దౌత్య పరిణతి ఇప్పుడూ కొనసాగుతుండటం ముదావహం. అటు ఐక్యరాజ్య సమితిలో పాక్ ఒంటరి అయ్యింది, తన మిత్ర దేశం చైనా కూడా మౌనం వహించవలసి రావడం ఎవరు దోషో తేటతెల్లం చేసింది. కాబట్టే సౌదీ, దుబాయ్, అఫ్ఘాన్ లాంటి ముస్లిం దేశాలు పాక్‌ను తప్పుబట్టినయి. ఉగ్రదాడులను ప్రోత్సహించడం పాక్ మానుకోవడం ఒక్కటే సమస్యకు పరిష్కారం. పేదరికం, నిరక్షరాస్యతలో తమ పౌరులను నిరంతరం ఉంచుతూ, వారి దుస్థితికి కారణం దాయాది భారత్ అని రెచ్చగొడుతూ పబ్బం గడుపుకొంటరు పాక్ పాలకులు, ముఖ్యంగా సైనికాధికారులు, నియంతలు! వారు మాత్రం లండన్‌లో విలాస జీవితం గడుపుతూ ఉంటరు. తమ పిల్లలకు పంజాబీ, ఉర్దూ భాషలు రానంత 'బ్రిటిషర్ల'గా వారిని పెంచుతరు. సమాచార. సాంకేతిక విస్ఫోటనం తర్వాత, సామాజిక మాధ్యమాలు అందరికీ వేదికలైన సందర్భంలో మామూలు పాక్ పౌరులు కూడా ఆలోచనలో పడుతున్నరు. ఇండో-పాక్ హెరిటేజ్ క్లబ్ లాంటి ఫోరంలలో చాలా ఉపయోగకరమైన, లోతైన మేధోమథనం జరుగుతున్నది. ఇది మంచి పరిణామం. దశాబ్దంన్నర క్రితం ట్యునీషియాలో నియంతను 28 రోజుల్లో దించేసింది సామాజిక మాధ్యమ ప్రేరేపిత 'జాస్మిన్ విప్లవం'. బంగ్లాదేశ్, శ్రీలంకలో సైతం ప్రజాగ్రహానికి రాజసౌధాలు బూడిదైనయి. పాక్‌లో ఇలాంటి ప్రజా తిరుగుబాటు రావాల్సిందే. కొందరు భారత రాజకీయవాదులు కోరుకుంటున్నట్టు అది మన వల్ల సాధ్యం కాదు. కోడిగుడ్డు లోపలి నుంచి ఒత్తిడి వస్తే ప్రాణం పోసుకుంటుంది, బయటి ఒత్తిడికి చితికిపోతుంది. సమాచార. సాంకేతిక విస్ఫోటనం తర్వాత, సామాజిక మాధ్యమాలు అందరికీ వేదికలైన సందర్భంలో మామూలు పాక్ పౌరులు కూడా ఆలోచనలో పడుతున్నరు. ఇండో-పాక్ హెరిటేజ్ క్లబ్ లాంటి ఫోరంలలో చాలా ఉపయోగకరమైన, లోతైన మేధోమథనం జరుగుతున్నది. ఇది మంచి పరిణామం. 'గజ్వా-ఏ-హింద్' (భారతదేశ ఇస్లామీకరణ) అజెండాను తమ మదర్సాలలో పెంచి పోషిస్తున్నది పాక్. ఆ విషవాయువులను ఒక్క సామాన్య ప్రజలే కాదు అక్కడి మేధావులు, చదువుకున్నవాళ్లు కూడా నిరంతరం పీల్చుతూనే ఉంటరు. పహల్గాం, యూరి, చార్ధామ్ సహా కశ్మీర్ ఇతర ప్రాంతాల్లో దాడుల వెనుక ఉన్న మనస్తత్వం ఇదే. 'ఆపరేషన్ సిందూర్'కు సంబంధించి కేంద్ర రక్షణ శాఖ వెల్లడించిన విషయాలను మనం ఎలాంటి ప్రశ్నలు లేకుండా స్వీకరించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. భావోద్వేగాలకు లోనై సైన్యానికి ముప్పు కలిగే స్థాయిలో బాహాటంగా, బాధ్యతారహితంగా సోషల్ మీడియాలో రాయవద్దని కూడా రక్షణ శాఖ ఆదేశాలు ఇచ్చింది. పూనకాలతో ఊగిపోయే మన వాట్సాప్ యూనివర్సిటీ బ్యాచ్‌లు ఇది గమనించాలి. సశక్తమైన భారత్ ఈసారి త్రివిధ దళాలను మోహరించి ఉగ్రవాదాన్ని అష్టదిగ్బంధనం చేసింది. అత్యంత క్రూరుడైన మసూద్ అజహర్ కుటుంబం మొత్తం ప్రాణాలు కోల్పోయింది. కశ్మీర్ లోయలో ఎంతోమంది అమాయక ప్రజల ప్రాణాలు తీసిన కరుడుగట్టిన ఉగ్రవాది అజహర్. యునైటెడ్ నేషన్ 'కౌంటర్ రిటాలియేషన్'ను హక్కుగా అన్ని దేశాలకు వర్తింపజేసింది. ఈ హక్కును మనం ఉగ్రవాద శిబిరాలను పేల్చివేయడానికి వాడుతున్నం. ఒకటీ అరా మినహాయిస్తే ప్రపంచ దేశాలన్నీ సంఘీభావంగా ఉన్నయంటేనే మనం ఎంత బాధ్యతగా ఉన్నమన్నది తెలుస్తున్నది. కాబట్టే, చైనా కూడా మిన్నకుండిపోయింది. కేంద్రప్రభుత్వం చెప్పినట్టు మన శత్రువు టెర్రరిజం మాత్రమే. తీవ్రవాదులు చదువు, విద్య, ఉపాధి, జీవితం పట్ల ఆశయాలు, ఏ లక్ష్యాలు లేని క్రూరమృగాలు. అందరి జీవితం మరణంతో ముగిస్తే జిహాదీల జీవితం మరణం తర్వాత స్వర్గంలో మొదలవుతుందనే భావజాలంలో కూరుకుపోయిన ఉగ్ర మనస్తత్వాలు చేస్తున్న విధ్వంస చర్యల మీద, వాళ్ల ధ్వంసరచన మీద మనం సమర్థంగా విజయం సాధిస్తున్నం. తీవ్రవాద సంస్థలు స్త్రీలు, పిల్లలను షీల్డ్‌లుగా వాడుకుంటూ, జనావాసాల్లో ఉగ్ర... మీద విధ్వంసకర దాడులకు పాల్పడుతున్నరు. అయినా మనం సంయమనం కోల్పోలేదు. సామాన్య ప్రజలు, ప్రార్థనా మందిరాల జోలికి పోకుండా టెర్రరిస్టు క్యాంపుల మీదనే దాడులు జరిపినం. ఈ యుద్ధ నేపథ్యంలో అంతర్జాతీయ విషయాలూ చర్చించుకోవాలి. అగ్రరాజ్యమనే పేరు శాశ్వత పరచుకునే లక్ష్యంతో అమెరికా నిరంతరం యుద్ధాలు ఎగదోస్తూనే ఉంటుంది. వాళ్లు ఎవరికీ మిత్రులు కాదు. రష్యాను అడ్డుకోవడానికి పాకిస్థాన్‌ను ఆర్మీ బేస్‌గా చేసుకొని, వాళ్ల అవసరాల కోసం పాకిస్థాన్‌కు అబు సాంకేతిక, ఎఫ్-16 యుద్ధ విమానాలు ఇచ్చింది. ఈ విమానాల్లో సగం పనిచేయవు. వాటి సాంకేతిక లోపాల మెయింటెనెన్స్ కోసం అప్పుడప్పుడు అమెరికా డబ్బులు ఇస్తుంది. ఈ మధ్య కూడా 400 మిలియన్ డాలర్లు ఇచ్చింది. ఇంత డ బ్బు ఇవ్వడానికి ప్రధాన కారణం పాకిస్థాన్‌ను పావుగా వాడుకొని ఇరాన్ మీద దాడులు చేయడానికి. ఇది మొన్నటి హమాస్-ఇజ్రాయెల్ యుద్ధం వెనక ఉన్న చీకటి కోణం. పాకిస్థాన్‌కు సొంత తెగలను తెగనరకడం కొత్తేమీ కాదు. గతంలో జుల్ఫికర్ అలీ భుట్టోను ఉరితీసిన జనరల్ హక్ తన ఆర్మీని సిరియా, పాలస్తీనా ప్రజలను ఊచకోత కోయడం కోసం, అగ్రరాజ్యం తరఫున పంపించాడు. ఇంతటి రక్తచరిత్ర కలిగిన ఆర్మీ, ఇంతటి నమ్మకద్రోహం చేసే సైనిక అధికారులు ఈ భూమండలం మీద ఎక్కడా లేరు. ఇదంతా ఎందుకు చెప్పవలసి వస్తున్నదంటే పాకిస్థాన్ మిలటరీ అధికారులకు స్వపర తేడాలేమీ లేవు. వారు తమ సొంత ప్రజలను కూడా శత్రువులుగా చూస్తారు. దేశ విభజన పంపకాల్లో 76 శాతం సారవంతమైన భూములు తీసుకున్న పాకిస్థాన్.. ఈ రోజు పాపిస్థాన్‌గా మారిపోయింది. మిగిలిన 24 శాతం భూమి తీసుకున్న భారత్ నేడు అన్ని రంగాల్లో మేటి శక్తిగా ఎదిగింది. వాళ్లు పంచనదుల్లో రక్తం ప్రవహింపజేస్తమని బెదిరిస్తరు. ఆ భూమిలో బంగారం పండించడానికి మనం హలం పడుతం. శాస్త్రీయ విద్యకు దూరమవుతున్న ఆటవిక మూకలు ఒక భారతదేశానికే కాదు, ప్రపంచానికీ ప్రమాదకరమే. విద్యే మన శక్తి, విద్యే మన ఆయుధం. ఏ వనరులు సంపూర్ణంగా లేని మన దేశం ఈ రోజు పరిపూర్ణంగా అవతరించడానికి కారణం విద్య మాత్రమే వ్యక్తులే కాదు, దేశాలూ గుర్తింపు రాహిత్యంతో బాధపడుతూ ఉంటయి. సోషల్ మీడియాలో కొంతమంది ప్రభుత్వ ఉద్యోగులు డొల్ల వాదనలతో నగుబాటు అవుతున్న చందాన కొన్ని దేశాలు కూడా తమ పూర్వపు అస్తిత్వాన్ని కోల్పోయి, కొత్త సాంస్కృతిక ఒరవడిలో తమ ఐడెంటిటీ క్రైసిస్‌ను బయటపెట్టుకుంటూ ఉంటయి. ఇందుకు పాకిస్థాన్ కన్నా గొప్ప ఉదాహరణ ఇంకొకటి లేదు. భారతదేశం నుంచి మతపరమైన వాదనతో విడిపోయిన పాకిస్థాన్ తన గుర్తింపును మొదట్లో అరబ్ దేశాలతో పోల్చుకుంది. వాళ్లు తన్ని తరిమేశారు. తరువాత కాలంలో మాది ఉజ్బెక్ అజర్‌బైజాన్, తుర్క్‌మెనిస్థాన్ లీగ్ అన్నది. పాకిస్థాన్ పంజాబీ నాయకులు తమ మూలాలు టర్కీలో ఉన్నాయని ఇంకో వాదన తెచ్చారు. ప్రస్తుతం టర్కీతో ఫిక్స్ అయిపోయారు. పాకిస్థాన్ పంజాబీ బ్యాచ్ పూర్తిగా పాకిస్థాన్ రాజకీయాలు, ఆర్మీని శాసిస్తాయి. పాకిస్థాన్ అనే నైసర్గిక స్వరూపంలో బలూచ్, ఫష్తూన్, సింధీలు మైనారిటీలు అయిపోయారు. ఈ ఆటలో పాకిస్థాన్ క్రూర క్రీడలకు మిగ తా ప్రాంతాలు బలైపోతూనే ఉన్నయి. కాబట్టే ఈ తెగలు ఇప్పుడు పాకిస్థాన్ ఆర్మీకి చుక్కలు చూపిస్తున్నయి. స్వతంత్ర దేశాలుగా ప్రకటించుకుంటున్నయి. ఇందులో మనం ప్రధానంగా చర్చించుకోవాల్సింది టర్కీ, సౌదీ అరేబియా, పాకిస్థాన్, ఇరాన్ మధ్యలో జరుగుతున్న ఖలీఫా ఆధిప త్య పోరాటం. ఇస్లాం పుట్టింది సౌదీలో. మొదట్లో సౌదీ తన ఆధిపత్యం ప్రదర్శించుకున్నది. తర్వాత కాలంలో మతతత్వా న్ని పక్కనపెట్టి ఆధునికత వై పు నడిచారు. ఒకానొక సమయంలో పాకిస్థాన్ అరబ్ రిప్రజెంటేషన్ కోసం పాకులాడింది. ఇదే సమయంలో ఇస్లామిస్ట్ ఫండమెంటల్ రాడికలిస్ట్ అయిన ఎర్డోగన్ టర్కీలో అధికారం చేపట్టాడు. ఆర్థికంగా బలమైన టర్కీ పాకిస్థాన్‌కు కశ్మీరి విషయంలో మద్దతిస్తూ, తన ఆధిపత్యం చెలాయిస్తూ వచ్చింది. తన దాయాది అయిన సిరియాలోని షియా అల్ బషర్ ప్రభుత్వాన్ని కూల్చడంలో టర్కీ పాత్ర పోషించింది. ఇప్పటి పాకిస్థాన్ ఆర్థిక దుర్భర పరిస్థితికి ఇస్లామిస్ట్ ఖలీఫా అయ్యే కోరిక కూడా ఒకటి. భారీ భూ కంపంలో భారత సహాయం పొందిన టర్కీ లాంటి దేశానికి కృతజ్ఞత లేదు. ఎర్డోగన్ ప్రభుత్వానికి ఇస్లామిజం తప్ప స్నేహం ఇంకో ఆలోచన లేదు. అదే బాటలో పాకిస్థాన్ ఉన్నది. ఒక ఫెయిల్డ్ నేషన్‌గా గుర్తింపు పొందిన పాక్ ఏనాటికైనా నాలుగు ముక్కలవడం ఖాయం! ఇప్పటికైనా పాక్ కాస్త తెలివి తెచ్చుకొని ఉగ్రవాదాన్ని తరిమేయడంలో భారత్‌తో కలిసి నడిచేయాలి. లేదంటే ఎన్నటికైనా పాకిస్థాన్ భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు. సంయమనంతో, బాధ్యతతో మెలగవలసిందిగా సాటి భారతీయులకు మా సవినయ విజ్ఞప్తి. సామాజిక మాధ్యమాల మూసోద్వేగాలతో కొట్టుకుపోవద్దు. సౌత్ ఏషియాలో మనమే అందరికీ ఆదర్శం. కుత్సిత కుల, మత రాజకీయాలకు దేశాన్ని బలి కానివ్వొద్దు. ఏయే కారణాలతో పాకిస్థాన్‌ను విమర్శిస్తున్నామో, మనమూ వాటివైపు మారొద్దు. చైతన్యవంతమైన, సాంస్కృతిక విలువల పరిపుష్టితో విలసిల్లుదాం.

# కదులుతున్న కారులో బాలికపై అత్యాచారం



స్నేహితురాలిని తోసేయడంతో మృతి కదులుతున్న కారులో బాలికపై సామూహిక అత్యాచారం జరిగింది. ఆమె స్నేహితురాలిని కారు నుంచి తోసివేయడంతో మరణించింది. బాధితురాలి ఫిర్యాదుతో స్పందించిన పోలీసులు ఆ కారును అడ్డుకున్నారు. కాల్పులు జరిపి నిందితులను అరెస్ట్ చేశారు. కదులుతున్న కారులో బాలికపై అత్యాచారం.. స్నేహితురాలిని తోసేయడంతో మృతి లక్నో: కదులుతున్న కారులో బాలికపై సామూహిక అత్యాచారం జరిగింది. ఆమె స్నేహితురాలిని కారు నుంచి తోసివేయడంతో మరణించింది. బాధితురాలి ఫిర్యాదుతో స్పందించిన పోలీసులు ఆ కారును అడ్డుకున్నారు. కాల్పులు జరిపి నిందితులను అరెస్ట్ చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని బులంద్‌షహర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. మే 6న సాయంత్రం వేళ నోయిడాకు చెందిన ఇద్దరు యువతులను ముగ్గురు వ్యక్తులు కారులో ఎక్కించుకున్నారు. ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మించి లక్నోకు కారులో బయలుదేరారు. కాగా, ఆ వ్యక్తులు మార్గమధ్యలో మద్యం కొనుగోలు చేసి కారులో సేవించారు. కదులుతున్న కారులో యువతుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించారు. ఒక యువతి ప్రతిఘటించడంతో కదులుతున్న కారు నుంచి బయటకు తోసేశారు. దీంతో మీరట్ జిల్లాలోని ప్రాంతంలో రోడ్డుపై పడి తీవ్రంగా గాయపడిన ఆమె చికిత్స పొందుతూ మరణించింది. మరోవైపు కదులుతున్న కారులో మరో యువతిపై ముగ్గురు వ్యక్తులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డాడు. ఖుర్జా ప్రాంతంలో ఆమె తప్పించుకుని పోలీసులకు సమాచారం ఇచ్చింది. పోలీసులు వెంటనే స్పందించారు. అలీగఢ్-బులంద్‌షహర్ హైవేపై కారును అడ్డుకున్నారు. అందులో ఉన్న వ్యక్తులు కాల్పులకు ప్రయత్నించగా పోలీసులు ప్రతికాల్పులు జరిపారు. కాగా, ఎన్‌కౌంటర్‌లో కాళ్లకు గాయమైన నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. నోయిడాకు చెందిన సందీప్, అమిత్, ఘజియాబాద్‌కు చెందిన గౌరవ్‌గా వారిని గుర్తించారు. రెండు పిస్టళ్లు, లైవ్, ఖాళీ కార్ట్రిడ్జ్‌లతో పాటు కారును స్వాధీనం చేసుకున్నట్లు పోలీస్ అధికారి తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# మేలు మరిచి విషం చిమ్మింది భారతీయుల దెబ్బకు టర్కీ, అజర్‌బైజాన్ విలవిల




చెరపకురా చెడేవు..” అంటారు మన పెద్దలు. ఇప్పుడు ఇదే సామెతను టర్కీస్‌లో గుర్తు చేసుకుంటోంది ఆ దేశం. భారతదేశంపై దాడికి పాకిస్తాన్‌కు ఆయుధాలు అందించిన టర్కీని.. కోలుకోలేని దెబ్బతీస్తున్నారు భారతీయులు. బాయ్‌కాట్ టర్కీ అంటూ టూరిజంతోపాటు వస్తువులను కూడా బహిష్కరిస్తున్నారు. ఇప్పటికే ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న టర్కీకి భారతీయుల బాయ్‌కాట్ నిర్ణయం పిడుగులా మారింది. అపకారికి సైతం ఉపకారం చేయడం భారత్ నైజం. కానీ ఆపదలో ఆదుకున్న ఉపకారికి కూడా అపకారం తలపెట్టి తన బుద్ధిని చాటుకుంది టర్కీ. పాకిస్తాన్‌లోని ఉగ్రవాదులు, వారి స్థావరాలను అంతం చేయడమే లక్ష్యంగా ఆపరేషన్ సింధూర్‌ను చేపట్టింది భారత్. దీంతో పాక్‌కు అనుకూలంగా వ్యవహరించిన టర్కీ.. మనదేశంపై దాడి చేసేందుకు క్షిపణులు, డ్రోన్లను సరఫరా చేసింది. ఆ డ్రోన్లతోనే భారత భూభాగంపై దాడి చేసింది పాకిస్తాన్. 2023లో టర్కీని భారీ భూకంపం వణికించినప్పుడు అన్ని దేశాల కంటే ముందు ఆపరేషన్ దోస్త్ పేరుతో ఆదుకుంది భారత ప్రభుత్వం. ఆ మేలును మరిచిపోయిన టర్కీ.. భారత్‌పైనే విషం చిమ్మింది. దీంతో ఎర్డోగాన్ ప్రభుత్వం తీరుపై తీవ్రంగా మండిపడుతున్నారు..భారతీయులు. టర్కీ చేసిన ద్రోహంతో రగిలిపోతున్న భారతీయులు బాయ్‌కాట్‌టర్కీ పేరుతో సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం చేస్తున్నారు. అంటూ ఆ దేశం నుంచి దిగుమతి అయ్యే వస్తువులను నిరాకరిస్తున్నారు. టర్కీ పర్యాటకంతో పాటు టర్కీ ఎయిర్ లైన్స్ కోసం మనం ఖర్చు చేసే ప్రతి రూపాయి మన జాతి ప్రయోజనాలకు వ్యతిరేకంగా నిలబడే వారికి మద్దతు ఇస్తుందని.. అందుకే ఈ బాయ్ కాట్ టర్కీ ఉద్యమం అని సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. టర్కీతో పాటు పాకిస్తాన్‌కు మద్దతుగా నిలిచిన అజర్‌బైజాన్‌కు కూడా భారతీయులు షాక్ ఇస్తున్నారు. ఆ రెండు దేశాలకు ట్రావెల్ బుకింగ్ సేవలు అందించే పలు ప్రముఖ ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లు కొత్త బుకింగ్‌లను నిలిపివేస్తున్నట్లు ప్రకటించాయి. అంతే కాకుండా అత్యవసరం అయితే తప్ప ఆ దేశాలకు ప్రయాణాలు పెట్టుకోవద్దని సూచిస్తున్నాయి. ప్రముఖ టూరిస్ట్ సర్వీసెస్ సంస్థ 'కాక్స్ అండ్ కింగ్స్'.. టర్కీ, అజర్‌బైజాన్‌లకు కొత్త బుకింగ్‌లను నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. మరో ఆన్‌లైన్ ట్రావెల్ ఏజెన్సీ ఈజ్ మై ట్రిప్ కూడా అత్యవసర పరిస్థితులుంటే తప్ప టర్కీ, అజర్‌బైజాన్‌లను సందర్శించవద్దని కోరింది. ట్రావోమింట్ అనే మరో ట్రావెల్ ప్లాట్‌ఫామ్ కూడా టర్కీ, అజర్‌బైజాన్‌లకు సంబంధించిన అన్ని రకాల ప్రయాణ ప్యాకేజీలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. ఇప్పటికే చేసుకున్న బుకింగ్‌లు రద్దు చేసుకుంటే ఎలాంటి క్యాన్సలేషన్ ఫీజులు వసూలు చేయబోమని స్పష్టం చేసింది. గోవాలో టర్కిష్ పౌరులకు ఎలాంటి వసతి సేవలను అందించకూడదని తాము నిర్ణయించుకున్నట్లు గోవా విల్లాస్ సంస్థ వెల్లడించింది. టర్కిష్ ఎయిర్ లైన్స్‌తో తన భాగస్వామ్యాన్ని ముగించినట్లు గో హెూమ్ స్టేస్ సంస్థ ప్రకటించింది. పర్యాటకంపై ఆధారపడ్డ ఆ దేశాలపై ఈ నిర్ణయం భారీగా ప్రభావం చూపుతోంది. పుణేలోని వ్యాపారులు సైతం టర్కీ యాపిల్స్‌ను బహిష్కరిస్తున్నట్లు నిర్ణయం తీసుకున్నారు. దీంతో స్థానిక మార్కెట్‌లో టర్కీ యాపిల్స్ కనిపించకుండా పోయాయి. పుణే మార్కెట్‌లో టర్కీ యాపిల్స్ సీజన్ టర్నోవర్ రూ.1200 కోట్ల వరకు ఉంటుందని అంచనా. వ్యాపారుల తాజా నిర్ణయం పండ్ల మార్కెట్‌పై తీవ్ర ప్రభావాన్ని చూపనుంది. అయినప్పటికీ వర్తకులు దీన్ని కేవలం ఆర్థిక నిర్ణయంగా కాకుండా, ప్రభుత్వానికి, సాయుధ బలగాలకు సంఘీభావంగా చూస్తున్నామని చెబుతున్నారు. ఇక ఈ మధ్యకాలంలో టర్కీ మార్బుల్, కార్పెట్స్, డిజైనర్ వేర్స్, ఫర్నిచర్, లైట్స్‌కు కూడా భారత్‌లో డిమాండ్ పెరిగింది. తాజా పరిణామాల నేపథ్యంలో వాటి వ్యాపారంపై కూడా ప్రభావం కనిపిస్తోంది. దీంతో ఇప్పటికే ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న టర్కీకి..భారతీయుల నిర్ణయం పిడుగులా మారింది.

# స్వల్పంగా పెరిగిన పసిడి ధర, స్థిరంగా కొనసాగుతున్న వెండి ఈ రోజు ప్రధాన నగరాల్లో గోల్డ్, సిల్వర్ ధరలు ఎలా ఉన్నాయంటే



గత కొన్ని రోజుల క్రితం ఆల్ టైం హైకి చేరుకున్న పసిడి ధర క్రమంగా దిగివస్తుంది. రెండు రోజులుగా తగ్గుదల చూసిన పసిడి ధరతో దేశీయంగా కూడా పసిడి ధర పరుగుకి కళ్ళెం పడింది అని భావిస్తున్న నేపథ్యంలో నేడు స్వల్పంగా పెరిగింది. అయితే బంగారంతో పాటు వెండి ధరల్లో కూడా హెచ్చుతగ్గులు ఉంటున్నాయి. కానీ గత కొన్ని నెలలుగా కిలో వెండి లక్ష రూపాయలు మార్క్ ని దిగడం లేదు. ఈ నేపధ్యంలో మే 14 వ తేదీన పసిడి, వెండి ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం.. బంగారం ధరలపై అంతర్జాతీయ మార్కెట్ ప్రభావం దేశీయంగా పడుతుంది. డాలర్ మారకం ఆధారంగా పసిడి ధరలు ఉంటాయి. ఈ నేపధ్యంలో దేశీయంగా బంగారం ధరల్లో హెచ్చుతగ్గులు ఏర్పడుతున్నాయి. గత రెండు రోజులుగా దిగి వచ్చిన పసిడి ధర ఈ రోజు కొంత మేర పెరిగింది. అయితే ఇప్పుడిప్పుడే యుద్ధ భయాలు తగ్గడంతో అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధర తగ్గుతుందని భావిస్తున్న పసిడి ప్రియులకు షాక్ ఇచ్చి స్వల్పంగా పెరుగుదలను నమోదు చేసింది. అయితే బంగారం బాటలో పయనిస్తున్న వెండి ధరలు ఈ రోజు మాత్రం స్థిరంగా కొనసాగుతున్నాయి. నేపధ్యంలో మే 14 తేదీ బుధవారం ఆంధ్రప్రదేశ్, తెలంగాణాలోని ప్రధాన నగరాల్లో సహా దేశంలోని ప్రధాన నగరాల్లో ఈ రోజు బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం..

**తెలుగు రాష్ట్రాల్లో నేటి ధరలు**

ఈ రోజు అంటే మే 14 వ తేదీ బుధవారం తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరల గురించి తెలుసుకుందాం.. హైదరాబాద్ లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. 88,560 ఉంది. మంగళవారంతో పోల్చితే రూ.10 పెరిగింది. మరోవైపు ప్యూర్ గోల్డ్అంటే 24 క్యారెట్ల 10 గ్రాముల ధర కూడా పది రూపాయలు పెరిగి రూ.96,610 లు గా కొనసాగుతోంది. ఇవే ధరలు తెలుగు రాష్ట్రాల్లో ప్రధాన నగరాలైన రాజమండ్రి, విజయవాడ, విశాఖపట్టణం, పొద్దుటూరు, వరంగల్ నగరాల్లో కూడా కొనసాగుతున్నాయి.

**దేశంలో ప్రధాన నగరాల్లో నేటి పసిడి ధరలు**

ఈ రోజు దేశ రాజధాని ఢిల్లీలో బంగారం ధర 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ. 88710 ఉంది. 24 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ. 96760ఉంది. చెన్నై లో ఈ రోజు 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ 88,560ఉంది. 24 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ.96,610లుగా కొనసాగుతోంది. దేశ రాజధాని ముంబైలో ఈ రోజు బంగారం ధర 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ.88,560 లు ఉండగా 24 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ. 96,610 లుగా కొనసాగుతోంది కోల్‌కతాలో ఈ రోజు బంగారం ధర 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ.88,560 ఉంది, ప్యూర్ గోల్డ్ (24 క్యారెట్ల బంగారం) 10 గ్రాములకు రూ. 96,610ఉంది. బెంగళూరులో ఈ రోజు బంగారం ధర 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ.88,560 ఉంది, ప్యూర్ గోల్డ్ (24 క్యారెట్ల బంగారం) 10 గ్రాములకు రూ. 96,610గా కొనసాగుతోంది కేరళలో ఈ రోజు బంగారం ధర 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ.88,560 ఉంది, ప్యూర్ గోల్డ్ (24 క్యారెట్ల బంగారం) 10 గ్రాములకు రూ. 96,610ఉంది.

**వెండి ధర ఎలా ఉన్నందంటే..**

బంగారం తర్వాత అత్యధికంగా కొనుగోలు చేసే లోహం వెండి. పండగలు, శుభకార్యాలు ఏ సందర్భంలోనైనా సరే వెండి వస్తువుల కొనుగోలుకు ఆసక్తిని ఎక్కువ చూపిస్తున్నారు. గత కొన్ని ఏళ్లుగా వెండిపై పెట్టుబడులు పెట్టడం లాభసాటిగా భావిస్తున్నారు. ఈ నేపధ్యంలో దేశంలో వెండి ధరలు గత కొన్ని రోజులుగా కిలో లక్షకు పైగా ఉంటుంది. అయితే ఈ రోజు వెండి ధరలో ఎటువంటి మార్పులు చోటు చేసుకోలేదు. స్థిరంగా కొనగాతోంది. దీంతో ఈ రోజు కిలోవెండి రూ. 1,08,900లుగా కొనసాగుతోంది.

# రియల్ ఎస్టేట్ లో పెట్టుబడి పెడుతున్నారా జాగ్రత్తలు తీసుకోకపోతే ఇక అంతే



భారతీయ సంప్రదాయంలో పండగలకు ఎంతో ప్రాధాన్యం ఉంది. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులతో కలిసి అందరూ ఎంతో ఉత్సాహంగా జరుపుకొంటారు. దసరా, దీపావళి, హెూలీ.. ఇలా ఏ పండగ వచ్చినా అందరూ సొంత గ్రామానికి చేరుకుని సంబరాలు చేసుకుంటారు. అలాగే పండగల రోజు కొత్త పని చేయడం శుభప్రదంగా భావిస్తారు. ఆ రోజు బంగారు ఆభరణాలు, వాహనాలు కొనుగోలు చేయడం, రియల్ ఎస్టేట్ లో పెట్టుబడులు పెట్టడానికి ప్రాధాన్యమిస్తారు. నేడు భూమి విలువ రోజురోజుకూ పెరుగుతోంది. ప్రతి ఒక్కరూ వాటిని కొనడానికి ప్రాధాన్యమిస్తున్నారు. దీంతో రియల్ ఎస్టేట్ రంగం ప్రగతి పథంలో దూసుకుపోతోంది. అయితే ఈ రంగంలో పెట్టుబడి పెట్టే ముందు కొన్ని అంశాలను గమనించాలని నిపుణులు సూచిస్తున్నారు. అవి ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

**ప్రాథమిక అంశాలు**

రియల్ ఎస్టేట్ సంస్థలు తమ భూములను కొనుగోలు చేసేవారికి అనేక ఆకర్షణీయమైన డిస్కౌంట్లు ప్రకటిస్తాయి. వాటినే కాకుండా కొన్ని ప్రాథమిక అంశాలపై కొనుగోలుదారులు అవగాహన పెంచుకోవాలి. భూమి ఉన్న ప్రదేశం, డెవలపర్ ట్రాక్ రికార్డు, ఆమోదాలు, మౌలిక సదుపాయాలు, ఇతర ప్రాంతాలతో కనెక్టివిటీ వంటి వాటిని చూసుకోవాలి. ప్రస్తుతం టైర్ 2 నగరాల్లో రియల్ ఎస్టేట్ జోరుగా సాగుతోంది. తక్కువ ఈఎంఐలు, నో కాస్ట్ డౌన్ పేమెంట్, ప్రత్యేక పండగ పథకాలను అందజేస్తున్నారు.

**పన్ను ప్రయోజనాలు**

రియల్ ఎస్టేట్ లోని పెట్టుబడులకు ఆదాయపు పన్ను చట్టం ప్రకారం కొన్ని మినహాయింపులు లభిస్తాయి. హౌసింగ్ రుణాలు, వాటి చెల్లింపులను కొనుగోలుదారులు క్లెయిమ్ చేసుకోవచ్చు. ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో పెట్టుబడి పెడితే రాబోయే ఏడ్దాదిలో పన్ను ప్రయోజనం పొందవచ్చు.

**విద్యార్థులు మళ్లీ బడిబాట.. తెరుచుకోనున్న విద్యాసంస్థలు!**

**జీతాల పెరుగుదల**

వివిధ కంపెనీల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో జీతాలు పెరుగుతాయి. ఆ పెరిగిన మొత్తాన్ని రియల్ ఎస్టేట్ లో పెట్టుబడిగా పెడితే బాగుంటుంది. మీకు ఇష్టమైన పండగ రోజు ఈ నిర్ణయం తీసుకుంటే.. మీకు దీర్ఘకాలంలో ఎంతో ప్రయోజనం కలుగుతుంది. ఈ ఆర్థిక క్రమశిక్షణతో మీరు కొంత కాలానికి సొంతింటి వారవుతారు.

**అవగాహన**

రియల్ ఎస్టేట్ లో పెట్టుబడులు, ఇళ్ల కొనుగోలు తదితర విషయాలపై వెంటనే నిర్ణయం తీసుకోకూడదు. ముందుగా మార్కెట్ పరిస్థితులు, భూమి విలువ తదితర వాటిపై అవగాహన పెంచుకోవాలి. చాలా రియల్ ఎస్టేట్ కంపెనీలు తమ కస్టమర్లకు బంగారు నాణేలు తదితర వివిధ బహుమతులు అందిస్తాయి. అయితే భూమి విలువ, అనుకూలమైన ఫైనాన్సింగ్ నిబంధనలు, పారదర్శక లావాదేవీలు తదితర వాటిని కొనుగోలుదారులు ఆలోచించాలి. తాము పెట్టిన పెట్టుబడికి దీర్ఘకాలంలో మంచి రాబడి వచ్చేలా ఉండాలి. కాబట్టి భూమి విలువ, మార్కెట్ పరిస్థితులపై అవగాహన పెంచుకుని రియల్ ఎస్టేట్ లో పెట్టుబడి పెట్టాలి.

# డాక్యుమెంట్లు దాచుకోవడానికీ ఓ లాకర్..ఆశ్చర్యకర ఉపయోగాలివి




ఆస్తికి సంబంధించిన లావాదేవీల కోసం మాధవరావు తమ సొంత గ్రామానికి బయలుదేరాడు. తన ఆధార్ కార్డు, పాన్ కార్డు, ఇతర అవసరమైన పత్రాలను తీసుకువెళ్లాడు. బస్సు ఎక్కి, దిగే తొందరలో వాటిని ఎక్కడో మర్చిపోయాడు. దీంతో వెళ్లిన పని పూర్తి కాలేదు సరికదా, పోయిన పత్రాల కోసం ఆందోళన మొదలైంది. మాధవరావు మాత్రమే కాదు నేటి కాలంలో చాలామంది ఇలాంటి సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. దీని పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం డిజిటల్ లాకర్ సర్వీస్ (డిజిలాకర్)ను ప్రవేశపెట్టింది. దీని వల్ల కలిగే ప్రయోజనాలు, ఇతర వివరాలను తెలుసుకుందాం. నేటి కాలంలో ప్రతి పనికీ ఆధార్, పాన్ కార్డులు, బ్యాంకు ఖాతాలు, ఇతర పత్రాలు అవసరమవుతూ ఉంటాయి. ఇవి లేకపోతే పనులు ముందుకు జరగవు. అలాగని వీటిని ఎప్పుడూ మనతో ఉంచుకోలేం. ఈ నేపథ్యంలో ప్రజల సౌకర్యార్థం డిజిలాకర్ వచ్చింది. డిజిటల్ ఇండియా ప్రచారంలో భాగంగా దీన్ని తీసుకువచ్చారు. మన విలువైన పత్రాలను దీనిలో దాచుకోవచ్చు. అవసరమైనప్పుడు చక్కగా వినియోగించుకోవచ్చు. డాక్యుమెంట్లను భౌతికంగా మనతో ఉంచుకోవాల్సిన అవసరం ఉండదు. డిజిలాకర్ ను ఒక రకంగా డిజిటల్ డాక్యుమెంట్ వాలెట్ అని చెప్పవచ్చు. ప్రభుత్వం, ఇతర సంస్థలు జారీ చేసిన అన్ని రకాల పత్రాలను డిజిటల్ రూపంలో దీనిలో నిల్వ చేసుకోవచ్చు. వినియోగదారులు తమ ఆధార్ నంబర్ తో దీనిలోకి లాగిన్ అవ్వాలి. అప్పుడు వారికి ప్రత్యేక క్లౌడ్ నిల్వ స్థలం లభిస్తుంది. దీనిలో నిల్వ చేసిన పత్రాలను అసలు భౌతిక పత్రాలతో సమానంగా పరిగణిస్తారు. డిజిలాకర్ లో భాగంగా ప్రతి పౌరుడు ఒక జీబీ వరకూ స్టోరేజీని పొందుతాడు. ప్రభుత్వ విభాగాలు డిజిటల్ గా జారీ చేసే పత్రాలను దీనిలో దాచుకోవచ్చు. లేకపోతే పత్రాలను స్కానింగ్ చేసి, లేదా పీడీఎఫ్ విధానంలో నిల్వ చేసుకోవచ్చు. వెబ్ సైట్ లేదా మొబైల్ యాప్ ద్వారా డిజిలాకర్ ను వినియోగించుకునే అవకాశం ఉంది. ఎక్కడైనా పత్రాలను సమర్పించాల్సి వచ్చినప్పుడు వాటికి సంబంధించిన యూఆర్ఎల్ లింక్ ను అందజేయవచ్చు. ఆధార్ కార్డు ఉన్నవారితో పాటు లేనివారు క్పూడా ఈ సేవలను వినియోగించుకునే అవకాశం ఉంది. డిజిలాకర్ లో మనకు వచ్చిన స్టోరేజీలో ఆధార్ కార్డు, పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్సు, వాహన రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, మార్కుల జాబితాలు, ఆదాయ, కుల సర్టిఫికెట్లు, బీమా పాలసీలు, ఓటరు ఐడీ, పాస్ పోర్టు, యుటిలిటీ బిల్లులను దాచుకోవచ్చు. వీటిలో కొన్ని డిజిటల్ రూపంలో జారీ చేస్తారు. అలా జారీ చేయని వాటిని స్కాన్ చేసి, లేదా పీడీఎఫ్ రూపంలో దాచుకోవచ్చు.

**విద్యార్థులు మళ్లీ బడిబాట.. తెరుచుకోనున్న విద్యాసంస్థలు!**

ఈ సేవను పొందాలనుకునేవారు ముందుగా డిజిలాకర్ యాప్ ను డౌన్ లోడ్ చేసుకోవాలి. లేదా ప్రభుత్వ అధికారిక డిజిలాకర్ లింక్ అయిన డిజిలాకర్.జీవోవీ.ఇన్ ను సందర్శించాలి. అనంతరం కుడివైపు ఎగువన ఉన్న సైన్ అప్ బటన్ ను క్లిక్ చేయాలి. మీ మొబైల్ నంబర్ ను ఎంటర్ చేసి, కొనసాగించు అనే ఆప్షన్ ను క్లిక్ చేయాలి. మీ ఫోన్ కు వచ్చిన ఓటీపీని దానిలో నమోదు చేసి, కొనసాగించాలి. తర్వాత తదుపరి పేజీకి వెళతారు.

మీ యూజర్ నేమ్, పాస్వర్డ్ ను ఎంటర్ చేసి, సైన్ అప్ పై క్లిక్ చేయాలి.

మీ ఆధార్ నంబర్ ను ఎంటర్ చేయడం ద్వారా ఓటీపీని పొందవచ్చు.

డిజిలాకర్ కు సంబంధించి ఏమైనా ఫిర్యాదులు ఉంటే సపోర్టు ఎట్ డిజిటల్ లాకర్.జీవోవీ.ఇన్ కు ఇ-మెయిల్ చేయవచ్చు.

# ఒక్కసారి చెల్లిస్తే చాలు జీవితాంతం లక్ష రూపాయల పెన్షన్




ఒక యాన్యుటీ ప్లాన్. దానిని కొనుగోలు చేసిన తర్వాత మీరు దానిలో మీ పెన్షన్ పరిమితిని నిర్ణయించవచ్చు. దీనిలో నిర్ణయించబడిన పెన్షన్ మీకు పదవీ విరమణ తర్వాత జీవితాంతం అందుతుంది. మీరు 55 సంవత్సరాల వయస్సులో ఈ ప్లాన్‌ను.. ప్రతి ఒక్కరూ తమ సంపాదన నుండి కొంత మొత్తాన్ని ఆదా చేసి అలాంటి ప్రదేశంలో పెట్టుబడి పెట్టాలని ప్లాన్ చేసుకుంటారు. డబ్బు సురక్షితంగా ఉండే చోట, తన పెట్టుబడిపై గొప్ప రాబడిని పొందే చోట పెట్టుబడికి ప్లాన్ చేసుకుంటారు. నేటి కాలంలో అనేక పెట్టుబడి ఎంపికలు అందుబాటులో ఉన్నాయి. కానీ ఈ రోజు మనం దేశంలోనే అతిపెద్ద బీమా సంస్థ ఎల్ఐసీ పథకం గురించి తెలుసుకుందాం. ఇది మీ వృద్ధాప్యాన్ని మెరుగుపరుస్తుంది. ఎల్ఐసీ పదవీ విరమణ పథకం బాగా ప్రాచుర్యం పొందింది. ఇది పదవీ విరమణ తర్వాత మీకు ఆర్థిక భద్రతను అందిస్తుంది. ఈ పథకం పేరు %ూ×జ% న్యూ జీవన్ శాంతి ప్లాన్.

**ఈ ప్లాన్‌లో మీకు రెండు ఆప్షన్లు లభిస్తాయి:**

ఎల్ఐసీ న్యూ జీవన్ శాంతి ప్లాన్ పెట్టుబడి ద్వారా పదవీ విరమణ తర్వాత మీకు క్రమం తప్పకుండా పెన్షన్ హామీ ఇస్తుంది. అంటే అందులో ఒక్కసారి పెట్టుబడి పెట్టిన తర్వాత పదవీ విరమణ తర్వాత కూడా మీకు జీవితాంతం పెన్షన్ అందుతూనే ఉంటుంది. ఈ పాలసీ తీసుకోవడానికి వయోపరిమితి 34 నుండి 79 సంవత్సరాలు. ఈ పథకంలో రిస్క్ కవర్ లేదు. కానీ ఇది అందించే ప్రయోజనాలు బాగా ప్రాచుర్యం పొందాయి. ఈ ప్లాన్‌లో మీకు కంపెనీ నుండి రెండు ఎంపికలు లభిస్తాయి. వీటిలో మొదటిది సింగిల్ లైఫ్ కోసం డిఫర్డ్ యాన్యుటీ, రెండవది జాయింట్ లైఫ్ కోసం హెప్టీ యాన్యుటీ. మీరు కోరుకుంటే మీరు రెండింటిలో దేనిలోనైనా పెట్టుబడి పెట్టవచ్చు.

**న్యూ జీవన్ శాంతి ప్లాన్:**

ఎల్ఐసి న్యూ జీవన్ శాంతి ప్లాన్ అనేది ఒక యాన్యుటీ ప్లాన్. దానిని కొనుగోలు చేసిన తర్వాత మీరు దానిలో మీ పెన్షన్ పరిమితిని నిర్ణయించవచ్చు. దీనిలో నిర్ణయించబడిన పెన్షన్ మీకు పదవీ విరమణ తర్వాత జీవితాంతం అందుతుంది. మీరు 55 సంవత్సరాల వయస్సులో ఈ ప్లాన్‌ను కొనుగోలు చేస్తే ఆ సమయంలో మీరు రూ. 11 లక్షలు డిపాజిట్ చేసి ఐదేళ్లపాటు డిఫర్డ్ పీరియడ్ ఎంచుకోవాలి. ఆ తర్వాత మీరు మీ ఏకమొత్తంపై సంవత్సరానికి రూ.1,01,880 కంటే ఎక్కువ పెన్షన్ పొందవచ్చు. ఆరు నెలల ప్రాతిపదికన పొందే పెన్షన్ మొత్తం రూ. 49,911, నెలవారీ ప్రాతిపదికన పెన్షన్ రూ.8,149 అవుతుంది.

**కనీస పెట్టుబడి రూ. 1.5 లక్షల వరకు..**

ఇటీవలి కాలంలో న్యూ జీవన్ శాంతి ప్లాన్ కోసం యాన్యుటీ రేట్లు కూడా పెంచారు. ఈ పథకంలో ఎవరైనా పెట్టుబడి పెట్టవచ్చు. దీనిలో అత్యంత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే మీరు ఈ పథకాన్ని ఎప్పుడైనా సరెండర్ చేయవచ్చు. అలాగే దీనిలో కనీసం రూ. 1.5 లక్షల వరకు పెట్టుబడి పెట్టవచ్చు. దీనికి గరిష్ట పరిమితి లేదు. ఈ కాలంలో పాలసీదారుడు మరణిస్తే, అతని ఖాతాలో జమ చేసిన మొత్తం మొత్తం నామినీకి అందిస్తారు.

# ఈ చిట్కాలు పాటిస్తే మీరు ధనవంతులే.. మీ ఆదాయం పదింతలు



జీవితంలో ఉన్నత స్థితికి చేరుకోవడానికి ప్రతి ఒక్కరూ అనేక విధాలుగా కష్టబడతారు. ఉద్యోగం, వ్యాపారం, పెట్టుబడులు తదితర వాటి ద్వారా డబ్బులు సంపాదించడానికి ప్రయత్నిస్తారు. వచ్చిన ఆదాయాన్ని పొదుపుగా ఖర్చుచేసి, మిగిలిన దాన్ని దాచుకుంటారు. సాధారణంగా ఎక్కువ గంటలు పనిచేసి, ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఆలోచనతో ఉంటారు. కానీ ఈ విధానం నేటి కాలానికి సరిపోదు. ఎక్కువ గంటలు కాదు, ఎక్కువ నైపుణ్యంతో అధిక ఆదాయం సంపాదించాలని నిపుణులు చెబుతున్నారు. ఆదాయాన్ని పది రెట్లు పెంచుకోవడానికి వారు చెప్పిన చిట్కాలను ఇప్పుడు తెలుసుకుందాం.

**నైపుణ్యం**

అధిక డిమాండ్ ఉన్న పనులకు సంబంధించిన నైపుణ్యాన్నిపెంచుకోవాలి. కాపీ రైటింగ్, కోడింగ్, యూఐయూఎక్స్ డిజైన్, విక్రయాలు, చెల్లింపుల ప్రకటనలను నేర్చుకోవాలి. వీటి ద్వారా తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చు.

**డిజిటల్ ఉత్పత్తులు**

డిజిటల్ ఉత్పత్తులను రూపొందించించి, విక్రయించడం ద్వారా ఎక్కువ ఆదాయం పొందవచ్చు. ఆన్ లైన్ కోర్సులు, ఈ-బుక్ లు, టెంప్లేట్లు, టూల్ కిట్లు తదితర ఆన్ లైన్ ఉత్పత్తులను రూపొందించండి. వీటిని ఒక్కసారి తయారు చేస్తే కనీస నిర్వహణతో ఏళ్ల తరబడి ఆదాయం పొందవచ్చు.

**విద్యార్థులు మళ్లీ బడిబాట.. తెరుచుకోనున్న విద్యాసంస్థలు!**

**ఏఐ సాధనాలు**

ఆర్టిఫీషియల్ ఇంటిలిటజెన్స్ (ఏఐ)తో అనేక పనులను చాలా సులువుగా చేయవచ్చు. ఇ-మెయిల్స్ పంపడం, పోస్టులను షెడ్యూల్ చేయడం, విజువల్స్ డిజైన్ .. ఇలా వివిధ పనులు చేసుకోవచ్చు. వీటి ద్వారా ఆదాయం సంపాదించుకునే అవకాశం ఉంటుంది. చాట్ జీపీటీ, జేపియర్, నోషన్ ఏఐ, కన్వెర్ట్ కిట్ తదితర ఏఐ సాధనాలపై అవగాహన పెంచుకోవాలి.

**ఆదాయ మార్గాలు**

ఆదాయం సంపాదించడానికి వివిధ మార్గాలను అన్వేషించాలి. మార్కెటింగ్, స్టాక్ ఫొటో గ్రఫీ, కంటెంట్ మానిటైజ్ (యూట్యూబ్, మీడియా) తదితర అనేక మార్గాలు ఉంటాయి.

**వ్యక్తిగత ఆదాయం**

వివిధ అంశాలపై మీకున్న అవగాహనను ఇతరులకు తెలియజేస్తూ కూడా ఆదాయం సంపాదించవచ్చు. ఉదాహరణకు ఒక ఉపాధ్యాయుడు తన ఇన్ స్టాగ్రామ్ లో పాఠాలను చెప్పవచ్చు. పరీక్షలకు సంబంధించిన చిట్కాలు తెలపవచ్చు. రోజు పాఠాలనూ బోధించవచ్చు. వీటి ద్వారా ప్రతినెలా కొంత అదనపు ఆదాయం అందుతుంది.

**పెట్టుబడులుజి**

మీరు సంపాదించిన డబ్బులు వివిధ మార్గాల్లో పెట్టుబడి పెట్టడం చాలా అవసరం. స్టాక్ లు, ఇండెక్స్ ఫండ్స్, మ్యూచువల్ ఫండ్స్ లో డబ్బులు పెడుతూ ఉండాయి. వీటి నుంచి దీర్ఘకాలంలో అధిక సంపద పొందవచ్చు.

**సహకారం**

ఇతరులకు సహకారం అందించడం ద్వారా పెట్టుబడి పెట్టకుండా ఆదాయం పొందే అవకాశం ఉంది. ఇ-బుక్ కు సహ రచయితగా ఉండడం, పాడ్ కాస్ట్ లో బాధ్యతలను నిర్వహించడం వంటివి చేయవచ్చు. తర్వాత ఇతరులకు పనిభారం తగ్గడంతో పాటు మీకు ఆదాయం వస్తుంది.

**విశ్రాంతి**

అధికంగా పనిచేయడం వల్ల శరీరం అలసటకు గురవుతుంది. దానికి తగినంత విశ్రాంతి అవసరం. నిద్రాహారాలు మాని పనిచేస్తే రోగాల బారిన పడతారు. కాబట్టి ఎక్కువ పనిగంటలకు బదులుగా తెలివిగా డబ్బులను సంపాదించాలి.

# ఆ ప్లాన్ కంటే 1 రూపాయి ఖర్చు చేస్తే అమెజాన్ ప్రైమ్ ఉచితం 84 రోజుల పాటు 5జీ డేటా ప్లాన్




రిలయన్స్ జియో ఈ ప్లాన్ తో రీఛార్జ్ చేసుకుంటే, సబ్‌స్క్రైబర్లు 84 రోజుల చెల్లుబాటుతో రోజుకు 2%డేటాను పొందుతారు. దీనితో పాటు వారు అన్ని నెట్‌వర్క్‌లలో అపరిమిత కాల్స్ చేసుకోవచ్చు. అలాగే రోజుకు 100 పంపే అవకాశం.. టెలికాం కంపెనీలు వివిధ ధరల రీఛార్జ్ ప్లాన్‌లను అందిస్తున్నాయి. కొన్నిసార్లు వినియోగదారులు సరైన ప్లాన్‌ను ఎంచుకోవడం అంత సులభం కాదు. మీరు ప్రాథమిక ప్రయోజనాలతో పాటు అదనపు సబ్‌స్క్రిప్షన్ ప్రయోజనాలను కోరుకుంటే మీరు రిలయన్స్ జియో ఎంపిక చేసిన ప్లాన్‌లతో రీఛార్జ్ చేసుకోవచ్చు. రూ. 1,028 ప్లాన్‌తో రీఛార్జ్ చేయడంపై కంపెనీ రూ.50 క్యాష్‌బ్యాక్ ఇస్తోంది. కానీ మీరు దీని కంటే 1 రూపాయి ఎక్కువ ఖర్చు చేస్తే మీరు సబ్‌స్క్రిప్షన్ పొందవచ్చు.

**జియో రూ.1028 ప్లాన్:**

రిలయన్స్ జియో ఈ ప్లాన్ తో రీఛార్జ్ చేసుకుంటే, సబ్‌స్క్రైబర్లు 84 రోజుల చెల్లుబాటుతో రోజుకు 2% డేటాను పొందుతారు. దీనితో పాటు వారు అన్ని నెట్‌వర్క్‌లలో అపరిమిత కాల్స్ చేసుకోవచ్చు. అలాగే రోజుకు 100 పంపే అవకాశం కూడా అందిస్తుంది. ఈ ప్లాన్‌తో రూ.50 క్యాష్‌బ్యాక్ ప్రయోజనం పొందవచ్చు. అదనపు ప్రయోజనాలలో భాగంగా స్విగ్గీ వన్ లైట్ సబ్‌స్క్రిప్షన్ మూడు నెలల పాటు అందిస్తుంది. ఇది రూ.600 విలువైన ప్రయోజనాలను అందిస్తుంది. దీనితో పాటు జియో హాట్‌స్టార్ మొబైల్/టీవీ సబ్‌స్క్రిప్షన్ కూడా 90 రోజుల పాటు అందిస్తుంది.

**జియో రూ.1029 ప్లాన్:**

మీరు మరో రూ.1 ఖర్చు చేసి రూ.1,029 విలువైన ప్లాన్ ఎంచుకుంటే మీకు 84 రోజుల చెల్లుబాటు లభిస్తుంది. దీనితో పాటు, వినియోగదారులకు అమెజాన్ ప్రైమ్ లైట్ సబ్‌స్క్రిప్షన్ 84 రోజులు అందిస్తుంది. ఇది జియో హాట్‌స్టార్ మొబైల్/టీవీ సబ్‌స్క్రిప్షన్‌ను 90 రోజుల పాటు అందిస్తోంది. దీనితో పాటు రోజువారీ డేటాతో పాటు ప్రతిరోజూ 100 పంపే అవకాశం కూడా ఉంది. వినియోగదారులు అపరిమిత కాల్స్ కూడా చేయవచ్చు. రెండు ప్లాన్‌లు అర్హత కలిగిన సబ్‌స్క్రైబర్‌లకు అపరిమిత 5%+% డేటాను అందిస్తున్నాయి. దీని కోసం వారు స్మార్ట్‌ఫోన్ కలిగి ఉండాలి. అలాగే కంపెనీ 5%+% సేవలు వారి ప్రాంతంలో అందుబాటులో ఉండాలి.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com